12-1Pg1exHMNWJQE.qxd:12-1Pg1exHMNWJQE.qxd 1/1/02 6:25 AM Page 1



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam


12-1-2025 ఆదివారం సంపుటి: 30 సంచిక: 345 పేజీలు: 14 వెల: 8.00

ఎన్నికల వేళ.. ఆప్‌కు 'కాగ్' షాక్

కార్చిచ్చులో బుగ్గిపాలైన వెయ్యికోట్ల భవనం

5లో

# 10 లక్షల కోట్ల 'గ్రీన్ ఎనర్జీ'



## • భారీగా రానున్న పెట్టుబడులు • అనకాపల్లి జిల్లా పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి • సౌర విద్యుదుత్పత్తికి కొత్త ప్రణాళికలు: సిఎం చంద్రబాబు

**విజయవాడ జనవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రీన్ ఎనర్జీ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని సిఎం చంద్రబాబు తెలిపారు. మీడియాతో నిర్వహించిన ఇష్టాగోష్టిలో ఆయన మాట్లాడారు. అనకాపల్లి జిల్లా పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కానుందని తెలిపారు. ఈ హైడ్రోజన్‌తో ఎరువులు, రసాయనాలు తయారవుతాయని పేర్కొన్నారు. హరిత ఇంధనం ద్వారా తయారయ్యే వీటికి విదేశాల్లో మంచి డిమాండ్ ఉందని చెప్పారు. అల్యూమినియం ఉక్కు ఉత్పత్తికి హైడ్రోజన్ వాడితే వేడి బాగా తగ్గుతుందని వివరించారు. గ్రీన్‌కో కంపెనీ కాకినాడలో నాగార్జున ఫెర్టిలైజర్స్‌ను టేకోవర్ చేయనుంది. ఇక్కడ గ్రీన్ అమోనియా తయారు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తారు. ఈ ప్లాంట్‌పై రూ.25 వేలకోట్ల పెట్టుబడులు పెడుతున్నారు. రిలయన్స్ కంపెనీ బయో కంప్రెస్ట్ గ్యాస్ తయారీకి 500 కేంద్రాలు పెడుతోంది. ఒక్కో కేంద్రానికి రూ.130 కోట్లు పెట్టుబడి పెడుతున్నారు. బయోగ్యాస్‌కు ఉపయోగపడే గడ్డి ద్వారా ఇది తయారవుతుంది. గడ్డి పెంచడానికి ఎకరాకు రూ.30 వేలు కౌలు రైతులకు రిలయన్స్ చెల్లించనుంది. బెంగుళూరు సంస్థ స్వాపింగ్ బ్యాటరీల మోడల్‌ను కుప్పానికి తెచ్చింది. సూర్యఘర్ అమలులో ఉన్న ఇళ్ల యజమానులకు స్వాపింగ్ బ్యాటరీల ఛార్జింగ్‌కు డబ్బు చెల్లిస్తారు. దీంతో వారికి అదనపు ఆదాయం చేకూరనుంది. సౌర విద్యుత్ ఉత్పత్తిపై కొత్త ఆలోచనలు చేస్తున్నాం. ఎస్సీ, ఎస్టీలకు ప్రస్తుతం సౌర ఫలకాలు ఉచితంగా ఏర్పాటు చేస్తున్నాం అని చంద్రబాబు తెలిపారు.

**ప్రయాణికులకు సంక్రాంతి తగ్గించే దిశలో అవసరమైతే ఆర్టీసీ ప్రైవేటు స్కూల్ బస్సులను వినియోగించాలి**

ప్రయాణికులకు సంక్రాంతికి రవాణా సౌకర్యాలకు ఇబ్బంది ఉండకూడదని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రయాణికులకు సంక్రాంతి తగ్గించే దిశలో అవసరమైతే ఆర్టీసీ ప్రైవేటు స్కూల్ బస్సులను వినియోగించు తీసుకోవాలని ఆదేశించారు. సంక్రాంతికి పెద్దసంఖ్యలో పొరుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రజలు ఎపికి తరలివస్తు >>2



శనివారం కర్నూలు జిల్లా పిన్నాపురం ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ ప్రాజెక్ట్‌ను పరిశీలిస్తున్న డి.సిఎం పవన్

# గ్రీన్‌కో భూవివాదం పరిష్కరిస్తాం

## ఇంటెగ్రేటెడ్ రెన్యువబుల్ ప్రాజెక్ట్‌ను పరిశీలించిన డిప్యూటీ సిఎం

## వ్యవసాయానికి పనికిరాని భూముల్లోనే పవర్ ప్రాజక్టు: డి.సిఎం పవన్

**కర్నూలు, జనవరి 11, ప్రభాతవార్త :** కర్నూలు ఉమ్మడి జిల్లాలో ఉన్న గ్రీన్ ప్రాజెక్టుకు సంబంధించిన భూ వివాదం చిన్న సమస్యే అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఇంత పెద్ద ప్రాజెక్టులో చిన్నచిన్న సమస్యలు సహజమన్నారు. వాటిని పరిష్కరించుకోవాలన్నారు. ప్రస్తుతం రెవెన్యూ, అటవీ భూములంటూ వచ్చిన వివాదంపై కేబినెట్‌కు నివేదిక ఇస్తానని పవన్ కల్యాణ్ ప్రకటించారు. కర్నూలు జిల్లా పిన్నా పురం వద్ద ఏర్పాటైన ప్రపంచంలోనే అతి పెద్దదైన పిన్నాపురం గ్రీన్‌కో సోలార్ పవర్ ప్రాజెక్టు పవర్ హౌస్‌ను డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. ఇక్కడ ఒకే ప్రాంతంలో విండ్ పవర్, సౌర విద్యుత్, హైడల్ పవర్ యూనిట్స్ ఉన్నాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ ప్రాజెక్టు విజిట్ చేశామని చెప్పారు. సోలార్, హైడల్, జల విద్యుత్.. పొల్యూషన్‌లేని విద్యుత్ ఇక్కడ తయారవుతుందని అన్నారు. అనిల్ చలంశెట్టి, మహేష్ గ్రీన్‌కో ప్రారంభించారని తెలిపారు. దేశంలో లక్షన్నర కోట్లు పెటుబడి పెట్టారు.

ఎపిలో రూ.30 వేల కోట్లు పెట్టుబడి పెట్టారు.. మరో రూ.20 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నారని పవన్ కల్యాణ్ తెలిపారు. పిన్నపురంలో రూ.10 వేల కోట్లు పెట్టుబడి పెట్టారు, ఇంకా 14 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు డిప్యూటీ సిఎం చెప్పారు. అటవీ నిబంధనలు ఉల్లగించారంటే చూడ్డానికి వచ్చానని పవన్ కల్యాణ్ తెలిపారు. 2800ఎకరాల్లో1700ఎకరాలు కొన్నారు..

రాళ్లు రప్పలు ఉండి వ్యవసాయానికి పనికి >>2



# కోళ్ల చుట్టూ కోట్లు!

## అధికారులు వద్దంటున్నా, నేతల అండదండలు

## వివిధ రాష్ట్రాల నుండి భారీ నగదుతో పందెంరాయుళ్లు

## డెల్టాలో బరుల జోరు, మద్యం, గుండాట, పేకాటదే పైచేయి

## భీమవరం కేంద్రంగా భారీ బరులు

**నరసాపురం,జనవరి 11,ప్రభాతవార్త:** సంక్రాంతి అనేసరికి చట్టం గోదావరి జిల్లాల్లో అటకెక్కుతుంది. కోడి పందాలు, గుండాట, పేకాట, కోతాట, మద్యం విచ్చలవిడితనమంతా ఈ నాలుగు రోజులు కనబడుతుంది. బరులు వేసిన ప్రాంతాల్లో మహిళలు బయటకి రావటానికి భయపడతారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా, కోనసీమ, కృష్ణజిల్లా తీరప్రాంతాలలో సంక్రాంతి నాలుగు రోజులు కోళ్ల చుట్టు పందెం కోళ్ళ ఎగిరినట్లే కోట్లాది రూపాయలు ఎగిరిపోతాయి. భీమవరం, ఉండి, జిత్తుగ, పాలకోడేరు, వీరవాసరం, నరసాపురం, యలమంచిలి, కలగంపూడి, వెంప, ముత్యాలపల్లి, చినగోల్ల పాలెం, పేరుపాలెం, కాజ ప్రాంతాలలో అత్యధికంగా బరులు వేస్తారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాలలో అనధికారికంగా >>2

## తొక్కిసలాట ఘటన

# క్షతగాత్రులకు చెక్కులు అందించిన టిటిడి చైర్మన్

**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ ద్వార దర్శనాల ఉచిత సర్వదర్శనమ్ టైమ్‌స్లాట్ టోకెన్లు జారీలో జరిగిన తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి, తిరుపతి స్విమ్స్‌లో చికిత్స పొందుతున్న బాధితులకు శనివారం రాత్రి పరిహారం చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, బోర్డు తీర్మానించిన విషయం విదితమే. శనివారం రాత్రి స్విమ్స్‌లో చికిత్స పొందుతున్న తీవ్రక్షతగాత్రులైన బాధితులు అన్నమయ్యజిల్లా రామసముద్రం మండలం నరసాపురంకు చెందిన ఎస్,తిమ్మక్కకు 5లక్షలు రూపాయలు, విశాఖ జిల్లా గోపాలపట్నంకు చెందిన పి.ఈశ్వరమ్మకు 5లక్షల రూపా >>2

## గిరిజనుల కోసం ప్రత్యేక

# ఆరోగ్య రథాలు

## ప్రారంభించిన మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,జనవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజన ప్రాంత ప్రజలకు వైద్యసేవల కోసం ప్రత్యేక ఆరోగ్యరథాలు ఏర్పాటు చేసామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, మైనింగ్,ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ప్రమాదాలు అధికంగా జరిగే అరకు, పాడేరు ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలందించడం చాలా సంతోషంగా ఉందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆ సంస్థ కార్యాలయం విజయవాడ తాడిగడపలో ఆరోగ్య రథం వాహనాలను మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంధ్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ స్కీమ్ కింద పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఈ బస్సులు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.

2017లో ఎపిఎండిసి ఆధ్వర్యంలో రూ.17 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మైనింగ్ జరిగే ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సౌకర్యాలు అందించేందుకు ముఖ్యమంత్రి >>2

# సంక్రాంతి రద్దీపై అధికారులదే బాధ్యత

## - డిజిపి ఆదేశం

**విజయవాడ,జనవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్రాంతికి ప్రయాణికుల అవసరాలరీత్యా నిరంతరం బస్సులు నడిపి ప్రయాణికులను సకాలంలో సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ద్వారకా తిరుమల రావు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల నేపథ్యంలో ఆర్టీసీ, రవాణా, పోలీసు శాఖ అధికారులతో సంస్థ ఎండీ ద్వారకా తిరుమల రావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బస్టాండ్లలో ప్రయాణికుల రద్దీపై సమీక్ష నిర్వహించారు. రద్దీ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. బస్టాండ్లలో ప్రయాణికులు నిరీక్షించకుండా వెంటనే అవసరమైన బస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ఇందుకోసం అవసరమైన చోట్ల ప్రైవేట్ విద్యా సంస్థల బస్సులను తీసుకోవాలని అధికారులను ద్వారకా తిరుమల రావు ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతులు కల్పించాలని పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల బస్సులు ఈ క్రమంలో ఫిట్‌నెస్, >>2

## సంక్రాంతి కానుకగా

## రూ. 6,700 కోట్ల బకాయిల

# విడుదలకు సిఎం ఓకే

## ఉద్యోగుల జిపిఎఫ్, సరెండర్ లీవ్, సిపిఎస్ బకాయిల విడుదలకు ఆదేశం

**విజయవాడ, జనవరి 11,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్రాంతి కానుకగా వివిధ వర్గాలకు చెందిన బిల్లుల బకాయిలు రూ.6,700 కోట్ల విడుదలకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. శనివారం ఉండవల్లిలో ఆర్థిక శాఖపై సిఎం చంద్రబాబు నాయుడు సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు మరియు పెండింగ్ బిల్లుల విడుదలపై సిఎం చంద్రబాబు దాదాపు 3 గంటల పాటు సమీక్ష నిర్వహించి పలు నిర్ణయాలు తీసుకున్నారు విద్యార్థులు, ఉద్యోగులు, పోలీసులు, చిన్న చిన్న కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు, అమరావతి రైతులకు కౌలు బకాయిలు మొత్తము రూ.6,700 కోట్ల విడుదల చెల్లింపునకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు అన్నారు. ఇందులో ఉద్యోగుల జిపిఎఫ్, సరెండర్ లీవ్, సిపిఎస్ బకాయిలు మొత్తము రూ .1300 కోట్లు విడుదల చేస్తున్నట్టు ఆయన తెలిపారు. జిపిఎఫ్ బకాయిలు రూ.519 కోట్లు, పోలీస్ సరెండర్ లీవ్ బకాయిలు రూ.214 కోట్లు, సిపిఎస్ బకాయిలు రూ.300 కోట్లు, టిడిఎస్ బకాయిలు రూ.265 కోట్లు విడుదల చేస్తున్నామన్నారు. 6.50 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చే విధంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు ఎస్సీ ఎస్టీ స్కాలర్షిప్ బకాయిలు రూ.788 కోట్లు, విద్యుత్ శాఖ రాయితీ బకాయలు రూ.500 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ బకాయిలు రూ .400 కోట్లు, డ్రగ్స్ మరియు మెడిసిన్స్ బకాయిలు రూ .100 కోట్లు విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

651 ఎమ్మెస్ఎంఇ లకు మరియు మరో 6000 మంది మైక్రోఎంటర్ప్రెన్యూర్లకు లబ్దిచేకూర్చేవిధంగా రూ. 90 కోట్ల పెండింగ్ బకాయిలను విడుదల చేస్తున్నామన్నారు. అదేవిధంగా అమరావతి రాజధానికి, గన్నవరం ఎయిర్పోర్ట్‌కు భూములు ఇచ్చిన రైతుల కౌలు బకాయిలు రూ .241 కోట్ల చెల్లింపుకు విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒకవైపు రూ.10 లక్షల కోట్ల బకాయిలు మరియు వాటిపై ప్రతిరోజూ వడ్డీ చెల్లించడంతో పాటు మరోరూ1.30 వేల కోట్ల బకాయిల >>2



12-1pg2exHMNWJQE.qxd:12-1pg2exHMNWJQE.qxd 1/1/02 6:27 AM Page 1





శనివారం పెండింగ్ బకాయిల విడుదలపై ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అధికారులతో సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు

# బకాయిల విడుదలకు సిఎం ఓకే

>> ఒత్తిడి ప్రభుత్వంపై ఉందన్నారు. వీటికి తోడు గత ప్రభుత్వం 60: 40 వాటాతో అమలు చేయాల్సిన 94 కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించి కేంద్ర వాటాను పొంది రాష్ట్ర వాటాను చెల్లించకపోవడం వల్ల ఆ పథకాలన్నీ నిలిచిపోవడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి రూ .6000 కోట్లను కేంద్రానికి జమ చేసి 73 కేంద్ర ప్రాయోజిత పథకాలను పునరుద్ధరించడం జరిగిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పునరుద్ధరించేందుకు కూటమి ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నిస్తున్నట్లు మంచి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశం అనంతరం ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. భారీ మొత్తాల్లో బకాయిలు చెల్లింపు ఆయన అంగీకరించడం సంతోషదాయకమన్నారు.

**బకాయిలు విడుదలపై ఎన్జీవో సంఘం హర్షం**

ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన జిపిఎఫ్ మరియు పోలీసుల సరెండర్ లీవ్ బకాయిల చెల్లింపులకు, దిశిళీ బకాయిలు చెల్లింపులకు ప్రభుత్వం కేటాయింపులు చేయటం, సంక్రాంతి పండుగ ముందు ప్రకటించడం హర్షనియమని ఏపీ ఎన్జీజివో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కేవీ శివారెడ్డి ప్రధాన కార్యదర్శి ఏ విద్యాసాగర్ తెలిపారు. విబిబివీ సంఘం ముఖ్యమంత్రిని కలిసి ఈ విషయాలన్నిటినీ పూర్తిగా వివరించిందని, ప్రభుత్వం దీనిపై దృష్టి సారించడం సంతోషదాయకమని, ఇంకా బకాయిలు పెద్ద ఎత్తున ఉన్నందున ప్రభుత్వం వాటిపై కూడా దృష్టి సారించాలని, పిఆర్సి కమిటీ నియామకం, దీతి ల విడుదల తదితర అంశాలపై కూడా ప్రభుత్వం నుంచి త్వరలోనే సానుకూల స్పందన వస్తుందని ఆశిస్తున్నామని విబిబివీ నాయకులు తెలిపారు. తిశిబిలి। బకాయిలను కూడా విడుదల చేయాలని కోరారు.

# కేబినెట్ ర్యాంక్ ఉన్నవారి జీతభత్యాలు పెంపునకు ప్రభుత్వ నిర్ణయం

## వచ్చే నెల నుంచి వారికి రూ. 2 లక్షల జీతం

**అలవెన్స్ ఇతర సౌకర్యాల కోసం మరో రూ. 2.50 లక్షలు చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయం**

**విజయవాడ,జనవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కేబినెట్ హోదా కలిగిన వారికి తీపి కబురు చెప్పింది. కేబినెట్ ర్యాంక్ ఉన్నవారి జీతభత్యాలను పెంచాలని నిర్ణయించింది. వచ్చే నెల నుంచి వారికి ప్రభుత్వం నుంచి రూ. 2 లక్షల జీతం అందనుంది. వేతనంతో పాటు ఆఫీస్ ఫర్నీచర్ ఏర్పాటుకు వన్ టైమ్ గ్రాంట్‌ను కూడా విడుదల చేయనుంది. అలాగే వ్యక్తిగత సహాయ సిబ్బందిని నియమించుకునేందుకు అలవెన్స్ ఇతర సౌకర్యాల కోసం మరో రూ. 2.50 లక్షలు చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో కేబినెట్ హోదాలో ఉన్నవారికి నెలకు మొత్తం రూ. 4.50లక్షలు అందనున్నాయి. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల కేబినెట్ ర్యాంక్ ఉన్నవారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# 10 లక్షల కోట్ల 'గ్రీన్' ఎనర్జీ

>> న్నారు. సొంత గ్రామాలకు వస్తున్న లక్షలమంది ప్రయాణికులకు సరిపడా బస్సులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ప్రయాణికుల రద్దీతో విశాఖ, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కర్నూలు, అనంతపురం సహా పలు నగరాల్లోని బస్టాండ్లు కిటకిటలాడుతున్నాయి. ఈ క్రమంలోనే పండగకు వచ్చే ప్రజల ఇబ్బందులను తీర్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా ప్రైవేట్, స్కూళ్లు, కాలేజీల బస్సులను తీసుకోవాలని చంద్రబాబు పేర్కొన్నారు. తద్వారా ప్రయాణికులను ప్రధాన పట్టణాల నుంచి పల్లెలకు పంపే ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. టీడీపీ కార్యాలయంలో చంద్రబాబు మీడియాతో చిట్‌చాట్ నిర్వహించిన ఆయన అందులో వచ్చిన సూచనపై సమీక్షించి వెంటనే ఆదేశాలిచ్చారు. ఈ మేరకు ముఖ్యమంత్రి ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, రవాణా శాఖ అధికారులను ఆదేశించారు.

ఫిట్‌నెస్ ఉన్న బస్సులను ఆర్టీసీ ద్వారా నడిపి ప్రజలకు ప్రయాణ కష్టాలు లేకుండా చూడాలని చంద్రబాబు సూచించారు. తీవ్ర రద్దీగా ఉన్న రూట్లతో ఈ తరహా బస్సులతో కొంత మేర ప్రజలకు సౌకర్యం కల్పించాలని సీఎం అభిప్రాయపడ్డారు. తద్వారా ప్రజలను సురక్షితంగా వారి వారి గమ్యస్థానాలకు పంపే ఏర్పాట్లు చేయాలని చంద్రబాబు సూచనలు చేశారు.

## తిరుపతి తొక్కిసలాట మృతుల కుటుంబాలకు

# నేటి నుండి పరిహారం

**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠద్వార దర్శనం కోసం వచ్చి తిరుపతిలో నాలుగురోజుల క్రిందట జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతుల కుటుంబాలకు సిఎం చంద్రబాబునాయుడు ప్రకటించిన పరిహారాన్ని అందించేందుకు టిటిడి చర్యలు చేపట్టింది. దీనిపై శుక్రవారం సాయంత్రం టిటిడి బోర్డు ఛైర్మన్ బిఆర్‌నాయుడు అత్యవసర సమావేశం జరిపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మృతులు విశాఖపట్నం తాటిచెట్లపాలెంకు చెందిన లావణ్యస్వాతి(37), కంచర్లపాలెంకు చెందిన శాంతి(35), మద్దెలపాలెంకుచెందిన రజని(47), నరసరావుపేట రామచంద్రా పురంకు చెందిన బాబునాయుడు(51), తమిళనాడు సేలంజిల్లా మేదారి గ్రామంకు చెందిన మల్లిగ(50), పొల్లాచ్చికి చెందిన నిర్మల(45) కుటుంబసభ్యులకుఈ పరిహారం ఆదివారం అందజేయనున్నారు. ఇందుకు ఛైర్మన్ నాయుడు బోర్డు సభ్యులు విశాఖ,నర్సీపట్నంకెళ్లే బృందంలో జ్యోతులనెహ్రూ, జంగా కృష్ణమూర్తి, పనబాక లక్ష్మి, జానకీదేవి, మహేందర్‌రెడ్డి, ఎంఎస్‌రాజు,భానుప్రకాశ్‌రెడ్డి ఉన్నారు. తమిళనాడు.కేరళకు వెళ్ళి మృతుల కుటుంబాలకు పరిహారం అందించే కమిటీలో సభ్యులు శ్రీరామ మూర్తి, కృష్ణమూర్తి వైద్యనాదన్, నరేశ్‌కుమార్, శాంతారాం,సుచిత్ర ఎల్లా ఉన్నారు. వీరు ఆయా ప్రాంతాల్లోని మృతుల కుటుంబాలను సందర్శించి, స్థానిక ఎంఎల్ఎలతో కలసి ఒక్కొక్కరికి 25లక్షల రూపాయలు చెక్కులను అందిస్తారు. ఈ కమిటీలు టిటిడి విద్యాసంస్థల్లో ఉచిత విద్యను,ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం కల్పించేందుకు కూడా నివేదికలు తయారుచేస్తారు.

# గిరిజనుల కోసం ప్రత్యేక ఆరోగ్య రథాలు

>> నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా ఆరోగ్య రథాలను తీసుకువచ్చామన్నారు. ఇప్పటికే ఏపిఎండీసీ ద్వారా ఆరోగ్య సేవలు, విద్యాలయాలు, ఇతర వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఇప్పుడు కోటి రూపాయల వ్యయంతో పూర్తి సాంకేతికత కలిగిన రెండు వాహనాలను ప్రజల ముందుకు తీసుకొచ్చామన్నారు. వీటి ద్వారా ఆరోగ్య సేవలతో పాటు హెల్త్ చెకప్, కార్డియో, రక్త పరీక్షలు, ఈసీజీ తది తర సేవలు అందించటం జరుగుతుందన్నారు. 201924 మధ్యకాలంలో రాష్ట్రంలో కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ స్కీమ్ ను నాశనం చేసారన్నారు. రాష్ట్రంలోని ఖనిజ వనరులను దోచుకోవడంపై పెట్టిన శ్రద్ధ కనీసం ప్రజల ఆరోగ్యంపై పెట్టిన దాఖలాలు లేకుండా పోయాయన్నారు. భవిష్యత్తులో ఎక్కడ అవసరం ఉన్నా ఈ సేవలను కొనసాగిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. తొలుత ఏపీఎండీసీ ఎండీ ప్రవీణ్ కుమార్ తో కలిసి రెండు ఆరోగ్య రథం వాహనాలను జెండా ఊపి మంత్రి ప్రారంభించారు. అనంతరం బస్సులో కల్పించిన సదుపాయాలను పరిశీలించారు. అందుబాటులో ఉన్న వైద్య సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సేవ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని మరోసారి నిరూపించుకుంది.



శనివారం స్విమ్స్‌లో చికిత్స పొందుతున్న బాధితులకు చెక్కులు అందజేస్తున్న ఛైర్మన్ బిఆర్ నాయుడు

# చెక్కులు అందించిన టిటిడి ఛైర్మన్

>> యలు పరిహారం అందించారు. అలాగే గాయాలకు గురై స్విమ్స్‌లో ఉన్న అన్నమయ్యజిల్లా రామసముద్రం మండలంకు చెందిన కె.నరసమ్మ, పి.రఘు, కె.గణేష్, పి.వెంకటేష్, చిన్నఅప్పయ్య ఉన్నారు. వీరికి 2లక్షల రూపాయలు పరిహారం చెక్కుల రూపంలో అందజేశారు. మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లించేందుకు నియమితులైన కమిటీ సభ్యుల రవాణా ఇతర ఖర్చులను స్వయంగా టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు సొంత నిధులు నుండి చెల్లించనున్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు షాజహాన్(మదనపల్లి), పులివర్తినాని(చంద్రగిరి), బొజ్జలసుధీర్‌రెడ్డి(శ్రీకాళహస్తి),గాలిభానుప్రకాశ్(నగరి),జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వి కుమార్ ,బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భూవివాదం పరిష్కరిస్తాం

>> రాని భూముల్లో ప్రాజెక్టు నిర్మిస్తున్నారన్నారు. చంద్రబాబు ఐటీ తరువాత గ్రీన్ ఎనర్జీపై దృష్టి పెట్టారు.. అందులో భాగంగా పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. దేశానికి ప్రతిష్టాత్మకమైనది రెన్యూవల్ ఎనర్జీ ప్రాజెక్టు అని అభిప్రాయపడ్డారు. దేశానికి రెండున్నర లక్షల పెట్టుబడులు తీసుకురాగలిగారు.. 365 ఎకరాలు కేంద్రం నుంచి అటవీ భూమి కొన్నారు, అందుకు కంపెనీ 365 ఎకరాల భూమి నెల్లూరు జిల్లాలో ఇచ్చారని వెల్లడించారు. 40 ఎకరాల భూమి ఫారెస్టు, రెవెన్యూ మధ్య వివాదం ఉంది.. దీన్ని పరిశీలించడానికి వచ్చానని చెప్పారు. ఆఫీసులో కూర్చొని సమీక్షించడానికి, ఫీల్డ్‌కి వెళ్లి సమీక్షించడానికి తేడా ఉందని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఇది భారీ ప్రాజెక్టు.. ఇందులో చిన్న చిన్న వయోలేషన్స్ ఉంటే కరెక్షన్ చేయాలని అధికారులకు సూచించారు. చిన్న చిన్న సమస్యలు ఉంటే క్యాబినెట్ దృష్టికి తీసుకువెళ్తానన్నారు. పర్యాటక ప్రాంతంగా, ఎడ్యుకేషన్ టూర్ ప్లేస్‌గా అభివృద్ధికి అవకాశం ఉందన్నారు. కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ కింద యువతకు ఉపాధి కల్పించే పనులు, రైతులకు ప్రయోజనాలు కల్పించే పనులు యాజమాన్యం చేయాలని తెలిపారు. 43 లక్షల ఇళ్లకు నెలకు 200 యూనిట్లు ఇవ్వగలిగేంత విద్యుత్ ఇక్కడ ఉత్పత్తి చేయవచ్చని పేర్కొన్నారు. కడప, చిత్తూరు జిల్లాలో ప్రభుత్వ భూములు ఎక్కువగా ఆక్రమణకు గురవుతున్నాయని.. అటవీశాఖ భూముల ఆక్రమణలపై రెవెన్యూ, అటవీ భూముల వివాదాలపై సమీక్ష చేస్తానని చెప్పారు. కర్నూలు అద్భుతమైన నగరం కావాలని తెలిపారు. అలాగే.. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పర్యటిస్తానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కర్నూలు ఉమ్మడి జిల్లా నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# వైకుంఠద్వార దర్శనంలో సినీనటి నందినిరాయ్

**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** సినీనటి,మోడలిస్ట్ నందినిరాయ్ శనివారం ఉదయం వైకుంఠద్వార దర్శనంలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆమెకు ఆలయం వద్ద టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. కాగా ఆమె గురువారంరోజే మోకాళ్లపై నడకమార్గంలో తిరుమలకు చేరుకున్నారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్‌లో దేవదేవుడి ఆశీస్సులందుకున్నారు.

# సాగుతున్న తొక్కిసలాట రగడ!

## ఆరుగురు మృతిపై వీడని అనుమానాలెన్నో?

## రెండు కేసులు నమోదుతో తదుపరి యాక్షన్ ఏమిటో!?

**తిరుపతి, జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలకు రమ్మని లక్షలాదిమంది భక్తులను పిలిచి తొక్కిసలాట ఘటనకు కారణాలపై విశ్లేషణ మొదలైంది. భారీ సంఖ్యలో 1.20లక్షల వరకు టోకెన్లు ఒకేరోజు 8కేంద్రాల్లో 90కౌంటర్ల ద్వారా జారీచేస్తామని ముందుగానే టిటిడి పెద్ద ఎత్తున ప్రచార ఆర్భాటం చేయడం, 16గంటలు ముందుగానే తిరుపతికి చేరుకున్న తెలుగురాష్ట్రాలు, తమిళనాడు,కర్నాటక, కేరళ, మహారాష్ట్ర, ఒరిస్సా ప్రాంతాల భక్తులకు అవసరమైన మేరకు కొన్ని కేంద్రాల్లో సరైన ఏర్పాట్లుపై, సౌకర్యాల కల్పనలో టిటిడి,పోలీసు,జిల్లాయంత్రాంగం ఘోరవైఫల్యం చెంది ఆరుగురు ప్రాణాలు బలిక బాధ్యులని తరలివచ్చిన భక్తులు నోటిమాటతో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణం బాధ్యులైన అధికారులను బదిలీ చేయడం సస్పెన్షన్‌కు గురిచేయడం జరిగింది. అయినా ఈ ఘటనపై ప్రజాసంఘాలు,కొందరు నేతలు, వైసిపి నాయకులు పెద్ద రగడ కొనసాగిస్తున్నారు. ఇప్పటికే తొక్కిసలాట ఘటనపై నారాయణవనం, బాలాయపల్లి తాశీల్ధార్లు ఫిర్యాదు మేరకు పోలీసు కేసులు నమోదైన విషయం విదితమే. ఈ కేసులపై సమగ్ర విచారణచేస్తే అందే నివేదికల ఆధారంగా ఎవరిని అరెస్టు చేస్తారనే విమర్శలు వైసిపి,ప్రజాసంఘాల నుండి పెద్ద ఎత్తున వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా తిరుపతిలో తొక్కిసలాట ఘటనపై ఢిల్లీకి ఫిర్యాదులు వెళ్లాయి. టిటిడి నిర్లక్ష్యం కారణంగానే తిరుపతిలో ఈ ఘటన జరిగిందని టిటిడి ఛైర్మన్, ఇఒపై జాతీయ మానవ హక్కుల సంఘానికి .కేంద్ర హోంశాఖకు ఫిర్యాదులు వెళ్లాయి. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలతో రాష్ట్రపతికి లేఖరాసినట్లు వంగవీటి నరేంద్ర అనే వ్యక్తి వెల్లడించడం ఇప్పుడు టిటిడి వర్గాల్లో కుదిపేస్తోంది. సిఎం కూడా బాధ్యుడని ఆరోపించడం ఎంతవరకు సమంజనం కానీ ఈ ఘటనపై జాతీయ మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు వెళ్లడం, హైకోర్టులో పిల్ వేయడం కూడా ఎక్కడకు దారితీస్తుందనేది కాలం నిర్ణయించనుంది. ఈ ఘటనపై ఐదురోజుల్లో న్యాయవిచారణ జరిపించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని, 20మందిని ప్రతివాదులుగా చేర్చారు. ఇప్పటికే ఈ ఘటనలో జిల్లా ఎస్పీ, టిటిడి జెఇఒ, సివిఎస్‌ఒలను బదిలీ చేయడం, ఓ డిఎస్పీని, గోశాల డైరెక్టర్‌ను సస్పెన్షన్ చేయడం జరిగింది.

**వీడని అనుమానాలేన్నో!:**

వైకుంఠద్వార దర్శనాలకు తిరుపతిలోని 8ప్రాంతాల్లో సర్వదర్శన టోకెన్లు జారీచేస్తారని టిటిడి పెద్ద ఎత్తున లక్షలాదిరూపాయలు వ్యయంతో ప్రకటనలు చేయడం, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేయడం జరిగింది. ఇందులో తిరుపతిలో శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవికాంప్లెక్స్,ఇందిరా మైదానం, సత్యనారాయణపురం, ఎంఆర్‌పల్లి, బైరాగిపట్టెడ,రామచంద్రపుష్కరిణిలో 90కేంద్రాలు వరకు ఏర్పాటుచేసింది. జనవరి 9వతేదీ ఉదయం 5గంటలకు టోకెన్లుజారీ ప్రారంభిస్తామని ప్రకటనల్లో టిటిడి స్పష్టంగా పేర్కొంది. అలాంటపుడు ముందుగానే టోకెన్లు జారీచేయాలని టిటిడి అధికారులు ఇచ్చిన ఆదేశాల వెనుక ఏదేని కుట్రకోణం ఉందా అనే అనుమానాలు ఇప్పుడు తిరుపతి వాసుల్లోనే వ్యక్తమవుతున్నాయి. పైగా 2వేలమంది భక్తులకు సరిపడే బైరాగిపట్టెడలోని రామానాయుడు పాఠశాల సమీపంలో 2,500మందిని నిరీక్షింపజేయడం, గేట్లు ఉన్నఫళంగా తెరవడం తొక్కిసలాటకు కారణాలుగా గుర్తించారు.ఇక శ్రీనివాసంలో తొక్కిసలాటకు సరైన క్యూలైన్ల నియంత్రణ లేకపోవడం కూడా భద్రతవైఫల్యాలు స్పష్టంచేశాయి. పైగా కర్నాటక, తమిళనాడు, కేరళ, తెలుగు రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు తిరుపతి ప్రధాన ఆర్టీసి బస్టాండు సమీపంలోని శ్రీనివాసం, రైల్వేస్టేషన్‌కు కూతవేటు దూరంలోనే ఉండే విష్ణునివాసం, అలిపిరి కేంద్రానికి దగ్గరలో భూదేవికాంప్లెక్స్‌లు ఉన్నాయి. మిగిలిన ఐదు కేంద్రాలు కూడా స్థానికులకు (తిరుపతి,తిరుపతి రూరల్, చంద్రగిరి ప్రాంతాల) అందుబాటులో ఉంటాయి. మరీ ఇతర రాష్ట్రాలనుండి అంతపెద్దసంఖ్యలో భక్తులు అక్కడే గుమికూడటం వెనుక ఏదేని కుట్రకోణం ఉందా అనే కోణంలో ఇప్పుడు తిరుపతివాసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పైగా తిరుపతివంటి యాత్రాస్థలం, పుణ్యక్షేత్రం,నిత్యం విఐపిల తాకిడితో రద్దీగాఉండే చోట పోలీసులకు ఎంతో అనుభవం, అవగాహన ఉండాలి. మరీ టిటిడి చరిత్రలోనే ఇలా ఎన్నడూ జరగని విషాద ఘటన ఈఏడాది అదీ బైరాగిపట్టెడ, శ్రీనివాసంప్రాంతాల్లోని కౌంటర్ల వద్ద చోటుచేసుకోవడం మాత్రం అనుమానాలెన్నో లేకపోలేదనేది తిరుపతివాసుల వాదన.

# కోళ్ల చుట్టూ కోట్లు!

>> కోడిపందాలు నడుస్తున్నాయి.జనవరి 10 నుండి జనవరి 18వ తేది వరకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రాజోలు,అమలాపురం,రాజమండ్రి వరకు ఎక్కడ వసతి గృహాలు ఖాళీలేవంటే పరిస్థితి ఊహించవచ్చు.మద్యం వ్యాపారం ఎంత జోరుగా సాగుతుందో కోడి పందాలలో నగదు కూడా అంత జోరుగా చేతులు మారుతుంది.పారిశ్రామిక వేత్తలు,ఐటి నిపుణులు, రియల్‌టర్లు, బడా రాజకీయ ప్రముఖులు బెంగళూరు, హైదరాబాద్, ముంబాయి, పూణె, చెన్నై తదితర ప్రధాన నగరాల నుండి ఇప్పటికే ఈ ప్రాంతానికి చేరుకున్నారు. ఎక్కడ పెద్దపెద్ద బరులు వేస్తున్నారు దాని వెనుకనున్న నాయకులు ఎవరు, ఏ బరిలో ఏ జాతి కోడి ఎక్కువగా పందెం కొడుతుంది వంటి సమాచారాన్ని వేగుల ద్వారా సేకరిస్తున్నారు. బరుల వరకు నిర్వాహకులు పెద్దాయనను పట్టుకుని శెటిల్‌మెంట్లు చేసుకుని మీకిది మాకిది అనే పద్ధతిలో వ్యవహారాన్ని నడుపుతున్నారు. డిపార్టుమెంట్, మీడియా, పెద్దలు అనే పీఠికల క్రింద ఖర్చులను కూడా లక్షల్లో చూపిస్తున్నారు.మరోవైపు కలెక్టర్లు,ఎస్పీలు పందాలు ఇచ్చేంత వరకు కోడి పందాలు ఎక్కడ ఎవరు నిర్వహించిన కటకటాలేనని ప్రచారాన్ని ఊదరగొడుతున్నారు. మరోవైపు పందాలకు సిద్ధమవుతున్నావారు తమ వద్దనున్న కోడి జాతులను యూట్యూబ్ ద్వారా, వాట్సాప్‌ల ద్వారా భారీ ప్రచారానికి దిగుతున్నారు.డెల్టాలలో పుంజులను బాగామేపి పందానికి సిద్ధపర్చే వ్యాపారులు దాదాపు రెండువందలు పైగా ఉన్నారు.నెమలి,డేగా,పచ్చ వంటి రకాలను వివరిస్తూ ఫోటోలు పెడుతున్నారు. కొంతమంది కొబ్బరి తోటల్లో మోడల్ బరులు తయారుచేసి పందెం కోళ్లను సిద్ధపర్చి ట్రైలర్ వీడియోలనుకూడా విడుదల చేస్తున్నారు. ప్రభుత్వపరంగా నిశబ్ధ చట్ట భోగి నుండి కనుమ వరకు కనీసం ఐదు రోజులు మంజూరుచేసేలా చూడాలని పందాలను నిర్వహించేవారితో పాటు ముఖ్య నేతలు కూడా ప్రభుత్వ పెద్దల వద్ద అర్జీపెట్టుకున్నట్లు సమాచారం.గతంలో కోడిపందాలను ఎట్టి పరిస్థితిలోను నిర్వహించనీయకుండా కఠిన చర్యలు తీసుకునేలా రంగం సిద్ధంచేసిన తీరా పండుగ రోజు వచ్చేసరికి కోడే గెలిచింది పందెగాళ్లదే పైచేయి అనే టాక్ కూడా రాకోపోలేదు.అందుకే కోడి పందాలు ఎట్టి పరిస్థితులోను గోదావరి జిల్లాల్లో గన్‌షాట్‌గా జరుగుతాయనే నమ్మకం నిర్వాహకులలో బలంగా నాటుకుపోయింది. అందుకే ముఖ్యమైన బరులు కోటి అరకోటి పైనే పలుకుతున్నాయి.బరి చుట్టూ ముగ్గువేసే ముందే బరిబయట ఎవరెవరిని ముగ్గులోకి తేవాలి.ఎవరిని డబ్బు మబ్బులో పెట్టాలి అనే విషయాలను గ్రూపు మీటింగ్‌లలో చర్చిస్తున్నారు.కూటమి సర్కారు కూడా కోడి కూతకు సై అనక తప్పదని ఇందుకు ఇచ్చుకోవల్సింది పుచ్చుకోవల్సింది తప్ప అడ్డుకోవల్సింది ఏమి లేదనేది జగమెరిగిన సత్యం. డెల్టాలో కోడి పందాలు ఆడేందుకు ఇప్పటికే కోళ్లను బాదం,జీడిపప్పు తదితర డ్రై ఫ్రూట్స్‌తో ఏపుగా మేపి ఉంచారు.అదృష్టం ఉన్నది గూటికి పందెం కొట్టలేనిది పకోడికి వెళ్లక తప్పదు. ఒక్కో పుంజు జాతి రకాన్ని బట్టి లక్ష నుండి రెండు లక్షల వరకు పలుకుతున్నాయి.

అయితే పందెం కొట్టే పుంజులను కొంతమంది ఆయా బరులను బట్టి పందానికి ఇంత అనే పద్ధతిలో గంటల మీద అద్దెకు కూడా ఇస్తున్నారు. ఇటీవల గోదావరి జిల్లాలలో పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో పందెం కోళ్ల బరులపై రైడ్ చేయడంతో వందలాది కోళ్లు కూడా దొరికిపోవడం అవి కోర్టుకు హాజరపరచడం జరిగింది.అలాగే ముత్యాలపల్లి ప్రాంతంలో వందల సంఖ్యలో కోళ్ళు ఉన్న స్థావరంపై అగ్నికీలాలు వ్యాపించి మాడిపోయాయి.ఇలా పందెం కోళ్ళకు కూడా తీవ్ర డిమాండ్ పెరిగింది. దీంతో వ్యాపారులు భారీగా సొమ్ము చేసుకుంటున్నారు.సంక్రాంతి పేరుతో సాంప్రదాయం ముసుగులో జరిగే ఈ కోడిపందాలు వందల కుటుంబాల్లో కన్నీళ్ళు కొన్ని కుటుంబాల్లో కాసులు కురిపిస్తాయి.ఈ క్రీడలో రక్తం చిందించి కన్ను మూసేది,కాలం తీరేది బరిలో వీరోచితంగా పోరాడే కోడి పుంజే!

# రాంబిల్లిలో సోలార్ ప్యానల్స్ తయారీ ప్రాజెక్టు



**విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త:** అనకాపల్లి జిల్లాలో భారీ ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రముఖ కంపెనీలు క్యు కడుతున్నాయి. ఇప్పటికే నక్కపల్లి, పూడిమడక తదితర ప్రాంతాలలో లక్ష 85 వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టులకు ఇటీవల ప్రధాని శంకుస్థాపన చేసిన సంగతి కూడా తెలిసిందే. ఈ క్రమంలోనే మరో భారీ పరిశ్రమ ఎలమంచిలి నియోజకవర్గంలోని రాంబిల్లి ప్రాంతంలో ఏర్పాటు చేయడానికి రంగం సిద్ధమవుతోంది. రాంబిల్లిలో సోలార్ పవర్ ప్యానల్స్, బ్యాటరీల తయారీ ప్రాజెక్టు ఏర్పాటు చేయడానికి రిలయన్స్ కంపెనీ ఆసక్తి చూపింది. సుమారు 1500 ఎకరాల్లో ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తోంది. వినేపద్యంలో రిలయన్స్ అధినేత అనిల్ అంబానీ శనివారం రాంబిల్లి ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అని లంబానికి ఘనంగా స్వాగతం పలికి పరిశ్రమ ఏర్పాటుకు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. చానల్స్ తయారీ తర్వాత వాటిని వివిధ ప్రాంతాలకు తరలించడానికి అవసరమైన రవాణా సౌకర్యాలు, నీటి లభ్యత తదితర అంశాల గురించి అనిల్ అంబానీ సుదర్శన్ విజయ్ కుమార్ ని అడిగి తెలుసుకున్నారు.



శనివారం తిరుపతిలో సప్తగిరుల ప్రదక్షిణ చేపట్టిన జస్టిస్ కృష్ణమోహన్, డా.గజల్ శ్రీనివాస్, నేపాల్ స్వామీజి రామకృష్ణ స్వామి తదితరులు

# సప్తగిరుల ప్రదక్షిణ గొప్పస్ఫూర్తిదాయకం

## ఒక చరిత్రాత్మక ఆధ్యాత్మిక కార్యక్రమం: జస్టిస్ కృష్ణమోహన్

**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలసప్తగిరుల ప్రదక్షిణ గొప్ప భక్తిస్ఫూర్తిదాయక కార్యక్రమమని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ అభిప్రాయపడ్డారు. గోవింద భక్తుల ఆధ్వర్యంలో తిరుపతి చరిత్రలోనే మొట్టమొదటిసారిగా తలపెట్టిన 216 కిలోమీటర్ల వ్యాప్తి కలిగినదివ్యమైన 'తిరుమల సప్తగిరిప్రదక్షిణ' వాహనయాత్రను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృష్ణ మోహన్ శనివారం తిరుపతిలో ప్రారంభించారు. తిరుమల వైభవం, సనాతన ధర్మవికాసం కోసం జనవరి11న శనివారం ఉదయం 6.30గంటలకు అలిపిరి సమీపంలోని భారతీయ విద్యాభవన్ ప్రాంగణం ఈ ప్రదక్షిణ యాత్ర ప్రారంభమైంది. ఈ యాత్ర శ్రీనివాసమంగాపురం, భాకరాపేట, నెమలిగుండ్ల, దేవరకొండ, నందునితండా, కొల్లాపూర్, తాళ్ళపాక, ఊటుకూరు, కపిలేశ్వరస్వామి ఆలయం అలిపిరి మీదుగా భారతీయ విద్యాభవన్ ప్రాంగణానికి సాయంత్రం 6గంటలకు చేరుకుంది. సప్తగిరుల హారతితో ముగిసింది. 'సేవ్‌టెంపుల్స్' భారత్ అధ్యక్షుడు డాక్టర్ గజల్‌శ్రీనివాస్ మాట్లాడుతూ దివ్యక్షేత్రాలకు నీరాజనం, శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవ నిర్వహణ ఉంటాయన్నారు. యాత్రలో భక్తులకు భోజన సదుపాయం, మంచినీటి సదుపాయాలు ఏర్పాటుచేసినట్లు సింహయాజస్వామి తెలిపారు. ఈ సప్తగిరుల ప్రదక్షణ ద్వారా ఆధ్యాత్మికశక్తి పెరుగుతుందని నేపాల్‌నుండి వచ్చిన జగద్గురువు రామకృష్ణస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, జర్ఖండ్, రాజస్థాన్, ఢిల్లీల నుండి వచ్చిన వందలాదిమంది ఆధ్యాత్మిక వేత్తలు,భక్తులు పాల్గొన్నారు.

# బాధ్యత

>> మంచి కండిషన్ ఉన్న బస్సులనే ఇందుకు వినియోగించాలని ద్వారకా తిరుమల రావు ఆదేశించారు. ఆర్టీసీలో ఉన్న అన్ని బస్సులను రోడ్డెక్కించి సిబ్బంది సహకారంతో నిరంతరం బస్సులు నడపాలన్నారు. మరోవైపు రోడ్లు, కూడళ్ల వద్ద ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ఎస్పీలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. టోల్ గేట్ల వద్ద ట్రాఫిక్ జాం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీలకు ద్వారకా తిరుమల రావు సూచించారు.

## వారం - వర్జ్యం

తేది : 12-01-2025, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
త్రయోదశి ఉ.6.34, చతుర్దశి తె.5.03
మృగశిర ఉ.11.24
వర్జ్యం : రా.7.31-9.04
దు.ఉ.సా.4.25-5.10
శుభసమయం: ఉ.7.00-8.00,
సా.6.00-6.40
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** మానవతా దృక్పథంతో శక్తికి మించి ఒకరికి సహాయం చేస్తారు. కుటుంబసభ్యుల సహాయం అందుతుంది.

**వృషభం :** జీవితం మూసపోసినా విధంగా సాగుతోందని భావిస్తారు. ఋణవత్తిడుల నుండి బయటపడతారు.

**మిథునం:** భూవివాదంలో కుటుంబ సమస్యలు పరిష్కారం కాగలవు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది.

**కర్కాటకం :** సన్నిహితులు, సోదరులతో ఏర్పడిన విభేదాలు పరిష్కార మవుతాయి. విలువైన వస్తువులు సేకరణ.

**సింహం:** దూరపు బంధువుల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు. వాహనాల విషయంలో మెలకువ అవసరం.

**కన్య :** కుటుంబ, ఆరోగ్య సమస్యలు కొంత ఉపశమిస్తాయి. ఆలోచనలు కార్యరూపం ఇస్తారు.

**తుల :** ముఖ్యమైన పనులు సన్నిహితుల సహకారంతో పూర్తి చేస్తారు. నూతన కార్యక్రమాలు చేపడతారు.

**వృశ్చికం:** గృహం, వాహనాల కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి. సోదరుల నుండి ధనలాభం.

**ధనుస్సు:** నూతన ఒప్పందాలు చేసుకోగలుగుతారు. సంతృప్తికరమైన ఫలితాలను సాధించలేకపోతారు.

**మకరం:** ఎదుటివారు మీరు చెప్పేది ఆసాంతం వినకుండా మీ మీద నిందలు వేయడం అసహనానికి గురిచేస్తుంది.

**కుంభం:** ఊహించని సమస్యలు తప్పకపోవచ్చు. కీలక నిర్ణయాలలో ముఖ్యులు సలహాలు పాటిస్తారు.

**మీనం :** వివాదాలకు దూరంగా ఉండటం మంచిది. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

11-1Pg3exHMNWJQE.qxd:11-1Pg3exHMNWJQE.qxd 1/1/02 5:49 AM Page 1




శనివారం వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళలర్పిస్తున్న సిఎం చంద్రబాబు

## రాష్ట్ర మంతటా వడ్డె ఓబన్న జయంతి: సిఎం చంద్రబాబు

**విజయవాడ, జనవరి11,ప్రభాతవార్త ప్రతినిధి:** సచివాలయంలో శనివారం వడ్డె ఓబన్న జయంతి ఘనంగా నిర్వహించారు. ఓబన్న చిత్రపటానికి చంద్రబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి వడ్డె ఓబన్న సన్నిహి తుడుగా ఉన్నారు. వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో ఓ పోస్టు చేశారు. వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రేనాటి వీరుడు ఓబన్న చరిత్ర నేటితరాలకు తెలపాలని అన్నారు. బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం వీరో చితంగా వడ్డే ఓబన్న పోరాడారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. నల్లమల కేంద్రంగా గెరిల్లా పద్ధతుల్లో బ్రిటీష్ వారిపై ఆయన పోరాటం చేశారు. కర్నూలు శివారులోని జగన్నాథ కొండపై పట్టుబడి 39 యేళ్లకే వడ్డె ఓబన్న అమరత్వం పొందారు.

# రేనాటి యుద్ధవీరుడు ఓబన్న

### ఘనంగా నివాళులర్పించిన పలువురు ప్రముఖులు

### ఆర్టీసీ హౌస్‌లో ఓబన్న జయంతి

**సచివాలయం, జనవరి 11 ప్రభాతవార్త:** ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలోని ఆర్టీసీ హౌస్‌లో రేనాటి యుద్ధ వీరుడు వడ్డే ఓబన్న 218వ జయంతిని సంస్థ విజయవాడ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.విజయరత్నం ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా విజయవాడ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.విజయరత్నం మాట్లాడుతూ రేనాటి యుద్ధ వీరుడు శ్రీ ఓబన్న గొప్పతనం అందరూ తెలుసుకో వాలన్నారు. ప్రాణాలను సైతం లెక్క చేయకుండా బ్రిటీషు వారి పాలనకు ఎదురు తిరిగి శ్రీ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ముఖ్య అనుచరుడుగా చరిత్రలో నిలిచారన్నారు. యుద్ధ వీరుని చరిత్ర ఈ సందర్బంగా గుర్తు చేసుకొని నివాళులు అర్పించడం మన స్వాతంత్ర్య వీరులకు మనమిచ్చే గౌరవంగా భావించాలన్నారు. డిప్యూటి సిపిఎం (హెచ్ఆర్‌డి) కుమారి సాంబ్రాజ్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ ఆఫీసర్ మధు, అసిసెంట్ మెకానికల్ ఇంజనీర్ మధు, పిఓ (హెచ్ఆర్‌డి) మాణిక్యం, ఆర్టీసీఉన్నతాధికారులు, హెచ్ఓడిలు, సూపర్ వైజర్లు, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు, సిబ్బంది తదితరలు పాల్గొని ఓబన్న చిత్ర పటానికిపూలమాలలువేసి నివాళులు అర్పించారు.

### పై స్థాయిల్లో ఉన్నవారు మంచిని పాటిస్తే

# మిగిలిన వారికి అది ప్రేరణ

### నేడు పీ4 కాన్సెప్ట్ పేపర్ విడుదల: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** సమాజంలో పై స్థాయిలో ఉన్నవారు మంచిని పాటిస్తే, మిగిలిన వారికి అది ప్రేరణగా ఉంటుందని సీఎం చంద్రబాబు అన్నారు. సంక్రాంతి ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు, ఆనందం నింపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం మీడియాతో ఇష్టా గోష్టి నిర్వహించారు. తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సమయంలో ప్రతి ఒక్కరూ తమ ఊరు వెళ్లి నలుగురితో కలవటం అలవాటు చేసుకోవాలని అన్నారు. తాను అందుకే మా ఊరికి ప్రతీ సంక్రాంతికి వెళ్తున్నా అని చెప్పారు. తాను మా ఊరు వెళ్లే సంప్రదాయానికి తన భార్య భువనేశ్వరినే కారణమని గుర్తుచేశారు. పాతికేళ్ల క్రితం ఆమె పట్టుబట్టి మొదలు పెట్టిన ఈ సంప్రదాయాన్ని క్రమ ం తప్పకుండా పాటిస్తున్నామని చెప్పారు. మానవ సంబంధాలు తగ్గిపోతున్న ఈ రోజుల్లో ఒకచోట అంతా కలవటం, మాట్లాడు కోవడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ విధానం ప్రోత్సహించటానికే పీ4 కాన్సెప్ట్ పేపర్‌ను ఆదివారం విడుదల చేస్తామని అన్నారు. దీనిపై అన్నిస్థాయిల్లో చర్చ జరిగాక అమల్లోకి తెస్తామన్నారు. పీ4 విధానం బాగా చేసిన వారికి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో అవార్డులు ఇచ్చి ప్రోత్సహిస్తామని తెలిపారు. ఎప్పుడూ లేని విధంగా ఈసారి సంక్రాంతి రద్దీ ఎక్కువగా ఉందన్నారు.ప్రభుత్వ పరంగానూ హ్యాపీ సండే లాంటి కార్యక్రమాలు ఈ సారి గ్రామ స్థాయిల్లోనూ ప్రోత్సహిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ప్రజలను ఇబ్బంది పెట్టేలా మోడీ పాలన

### పిసిసి అధ్యక్షురాలు షర్మిల

**విజయవాడ,జనవరి11.ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ప్రజలు, దళితులు, రాజ్యాంగాన్ని అవమానం, నాశనం చేసేలా రకరకాలుగా ప్రయత్నాలు చేస్తోందని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. ఆమె ప్రధాని మోదీ పాలనపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ ప్రజలను ఇబ్బంది పెట్టేలా పాలన సాగిస్తుందన్నారు. ఏపీలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా బీజేపీకే సపోర్టు చేస్తుందన్నారు షర్మిల.



బీజేపీ పార్టీ చంద్రబాబు, జగన్ పవన్ చేతుల్లో ఉంద న్నారు. బీజేపీ ఇంత రాక్షస పాలన చేస్తున్నా ఈ మూడు పార్టీలు వారికే మద్దతు ఇవ్వడాన్ని మండి పడ్డారు. విజయవాడలో ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. దీనికి టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీ తప్పితేమిగతా పార్టీల నేతలంతా హాజర య్యారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి షర్మిల మాట్లాడారు. జై బాపూజీ, జై భీమ్.. జై సంవిధాన్ పేరిట కాంగ్రెస్ పార్టీ కొత్త క్యాంపెయిన్ మొదలుపెట్టిందన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ అందరి మద్దతు కూడగట్టి ప్రెసిడెంట్‌కు తీర్మానం పంపాలని నిర్ణయించిందన్నారు. బీజేపీ కచ్చితంగా క్షమాపణలు చెప్పే విధంగా ఒక రిజెల్యూషన్ తీసుకురావాలని నిర్ణయించిందన్నారు.

# పల్లెల్లో కానరాని సంక్రాంతి సంబరాలు

### కనుమరుగవుతున్న సంస్కృతి, సంప్రదాయాలు

### వ్యసాయపనుల్లో రైతులు

**శ్రీకాళహస్తి, జనవరి 11 ప్రభాతవార్త:** తెలుగువారి పెద్దపండుగ సంక్రాంతి శోభ కనుమరుగవుతోంది. ఈ యేడాది సమృద్ధిగా వర్షాలు కురిసినా రెండు నెలలు ముసురుతో రైతులకు వ్యధలే మిగిల్చాయి. వ్యవసాయానికి పెట్టుబడుల సమయంలో ఆదు కునే బ్యాంకులు పాత బకాయిలు చెల్లించలేదని కొత్త అప్పుకు నో అంటున్నారు. పట్టణాల్లో వడ్డీ వ్యాపారస్తుల వద్ద ఏదైనా తాకట్టు పెడదామన్నా ఏమి లేకపోవటంతో పెట్టుబడుల కోసం తల్లడిల్లుతున్నారు. దాంతో సంక్రాంతి సంబరాలు మొక్కుబడిగా మారాయి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న సబ్సిడీలు ఎప్పటి కప్పుడు ప్రజల అవసరాల్ని తీర్చటంలో సత్ఫలితాలనిస్తున్నాయి.

**సంప్రదాయాలు కాపాడటానికి ప్రభుత్వం కృషి:** సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలన్న తలంపుతో ఎప్పటి కప్పుడు పాలకులు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. పండుగ నాటికి ఇంటినిండా ధాన్యం, కొత్త అల్లుళ్ల సందళ్లు, భోగిపళ్ల చిన్నారుల హడావిడ ఇది ఒక నాటి సందడి. కానీ నేడు పెట్టుబడుల కోసం వెంపర్లాట, ఆర్థిక సంక్షోభం, అప్పులు మది నిండా వెతలతో పండగ సందళ్లు కనుమరుగవు తున్నాయి. ఒకప్పుడు ధాన్యాన్ని ఇంటికి తీసుకువచ్చే ఆనవాయితీ ఉండగా, నేడు దిగుబడులు తగ్గి ఉన్న ధాన్యాన్ని రైతులు కల్లాలో అయినకాడికి అమ్ముకుంటున్నారు. ఒకనాడు రైతుల గాదెల నిండా ధాన్యం, కళ్లలో ఆనందం ఉండేది. కానీ నేడు ఇవేమీ లేవు. తాము వేసిన పంటలు చేతికి ఎప్పుడు వస్తాయో అని ఎదురుచూస్తున్నారు. ఇక సంప్రదాయాల సంగతంటారా ఊరంతా సంక్రాంతి..కాబట్టి తాము కూడా చేస్తున్నామని మాత్రమే చెబుతున్నారు. పిండి వంటల తయారీకి సైతం అధికశాతం మహిళలు మొగ్గు చూపడం లేదు.



**కానరాని డూ డూ బసవన్నలు:** డూడూ బసవన్నల గంగిరెద్దుల గజ్జెలసవ్వడులు, హరిదాసులు హరి నామస్మరణ, ఆశీర్వచనాలు కనుమరుగయ్యాయి. గంగిరెద్దు మేళం నేటి యువతకు అపు రూప దృశ్యంగా మారింది. సంక్రాంతి పట్టిన నేల నుంచి ఇళ్ల ముంగిట ఉండే ముగ్గుల హడావిడి నేడు ముగ్గులపోటీలకు పరి మితమైపోయింది. దీనికి తోడు చాలామంది ఇళ్లముందు కనీసం కొద్దిపాటి ఖాళీస్థలాలు కూడా లేకుండా నిర్మాణాలు చేపట్టడంతో ముగ్గులు వేసే పరిస్థితి కూడా కనిపించడం లేదు. ఒకప్పుడు గ్రామాల్లో యువకుల సందడి అంతా ఇంతా కాదు. పోటీ ప్రపం చంలో గ్రామీణ యువకులు సైతం అధిక సంఖ్యలో ఉద్యోగాల పేరిట ఇతర ప్రాంతాల్లో ఉండడంతో వారు పండక్కి ఇంటికి రావ డమే ఓపెద్ద పండుగగా భావించే పరిస్థితులొచ్చాయి. సంక్రాంతి సంబరాలంటూ స్వచ్ఛంద సంస్థలు పోటీలు పెట్టడం తప్ప గ్రామాల్లో ఎవరికి వారే యమునాతీరే అన్నచందంగా మారిపో యారు. అయితే ఏడాది ప్రారంభం కాబట్టి తొలి పండుగ రోజుల్లో పట్టణాల్లో ఉద్యోగాలు చేసేవారు పండుగ రోజు తమ స్వంత గ్రామాలకు వచ్చి సంబరాలు చేసుకునే వారు. ఇది మాత్రం ఇప్పటికీ కొనసాగడం సంతోషించదగ్గ విషయం అని చెప్పవచ్చును.

**కోడి పందేల సందడి ఒకప్పటి మాట:** ఒకప్పుడు కోడి పందేలు కేవలం పండుగ మూడు రోజులు మాత్రమే రెండు, మూడు గ్రామాలకు కలిపి ఒకచోట సంప్రదాయబద్ధంగా ఉండేవి. క్రమంగా కోడిపందేలతో పాటు పేకాట కూడా తోడవడంతో ఇవి వ్యసనంగా మారి ఆర్థికంగా నష్టపోయే పరిస్థితులేర్పడ్డాయి. ప్రస్తుతం వ్యసన పరులు కోడిపందేల నిర్వహణ బరిలో పనిలేకుండా ఎక్కడ అవకాశముంటే అక్కడ నిర్వహిస్తూ తమ పని తాము తాఫీగా చేసుకుంటున్నారు. ఈనేపథ్యంలో సంక్రాంతి పండుగ గత వైభవాన్ని క్రమేపీ కోల్పోతున్నట్లు పలువురు పేర్కొంటున్నారు.

# 13నుంచి మరో విశాఖ వందేభారత్‌కు 16బోగీలు

### సిట్టింగ్ సామర్థ్యం 1,128కి పెంపు

**గుంతకల్లురైల్వే, జనవరి 11,ప్రభాతవార్త:** భారతీయ రైల్వే ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ప్రయాణికుల నుంచి లభిస్తున్న ఆదరణ,డిమాండ్‌లను దృష్టిలో ఉంచుకుని విశాఖపట్నం- సికింద్రాబాద్- విశాఖపట్నంల మధ్య తిరిగే మరో నెంబర్ 20707/08వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు ఈ నెల 12నుంచి అదనంగా మరో ఏడు చైర్ కార్ బోగీలతో పాటు మరొక ఎగ్జిక్యూటివ్ క్లాస్ బోగీలతో కలిపి మొత్తం 16బోగీలతో నడుపనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ రైలు సర్వీసులను ప్రధానమంత్రి నరేంద్రమోడీ 2024మార్చి 12న విశాఖపట్నం- సికింద్రాబాద్- విశాఖపట్నం మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించారు. ప్రస్తుతం ఈరైలు 7చైర్ కార్ బోగీలతో పాటు మరొక ఎగ్జిక్యూటివ్ క్లాస్ బోగీలను కలిపి మొత్తం 8బోగీలలో 530మంది ప్రయాణికుల సామర్థ్యంతో నడుస్తున్న ఈ రైలు కెపాసిటీని మరో ఎనిమిది బోగీలతో పెంచి 1,128మంది ప్రయాణికులకు అందుబాటులో రానున్నాయి. ఈ రైళ్లకు ఈ నెల 13నుంచి 16బోగీలతో మొత్తం 1,128మంది ప్రయాణికులు రెట్టింపు సామర్థ్యంతో సేవలు అందుబాటులో రానున్నాయి.

# ప్రయాణికులతో కిటకిటలాడుతున్న రైళ్లు, స్టేషన్లు..

**గుంతకల్లు రైల్వే,జనవరి 11,ప్రభాతవార్త:** ప్రస్తుత సంక్రాంతి పండుగ సీజన్‌లో రైల్వేస్టేషన్లు,రైళ్లు ప్రయాణీకుల రద్దీతో కిటకిటలాడుతున్నాయి. అదనపు రద్దీని నియంత్రించడానికి దక్షిణ మధ్య రైల్వే అనేక చర్యలు చేపట్టింది. జనవరి నెలలో 366సంక్రాంతి ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఈ రైళ్లలో ఎక్కువ భారం ఫీక్ హాలిడే సీజన్‌లో నడపబడు తున్నాయి. ఈ రైళ్లు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మాత్రమే కాకుండ ఇతర ప్రసిద్ధ గమ్యస్థానాలకు కూడా నడపబడతాయి. ఈ రైలు సర్వీసులలో ఇందులో రిజర్వ్‌డ్ బోగీలు, అన్‌రిజర్వ్‌డ్ వివిధ కోచ్‌ల మిశ్రమ కూర్పుతో అన్ని విభాగాల ప్రయాణికుల సేవలు అందిస్తాయి. నర్సాపూర్, కాకినాడ, విశాఖపట్నం, శ్రీకా కుళం, మచిలీపట్నం,తిరుపతి, బెర్హంపూర్, జైపూర్, గోరఖ్‌పూర్, కటక్,మదురై,అ రిసికెర మొదలైన ప్రసిద్ధ గమ్యస్థానాలకు ఈ ప్రత్యేక రైళ్లు నడపబడుతున్నాయి. అదనంగా మరికొన్ని ప్రత్యేక రైళ్లు నెల్లూరు, విజయవాడ, రాజమండ్రి, వరంగల్‌కు నడుప బడుతున్నాయి. ఇతర జోన్‌ల ప్రదేశాలైన షాలిమార్,సంబల్ పూర్, బరౌని, విశాఖపట్నం మీదుగా ప్రయాణిస్తున్నాయి. ఇటీవల హైదరాబాద్ నగరంలోని చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారం భోత్సవాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ స్టేషన్ నుండి నర్సాపూర్, కాకినాడ, శ్రీకాకుళం స్టేషన్ల వైపు 59ప్రత్యేక రైళ్లు నడపబడుతున్నాయి. ఇందులో 16 జనసాధారణ రైళ్లు చర్లపల్లి నుండి విశాఖపట్నం తిరిగి చర్లపల్లి వరకు సాధారణ కోచ్‌లతో ప్రత్యేకంగా నడపబడుతున్నాయి.



పండుగ సీజన్‌లో చేపట్టిన ప్రత్యేక చర్యలు టిక్కెట్ల పంపిణీని బలోపేతం చేయడానికి,05 ప్రధాన స్టేషన్లలో అదనపు కౌంటరుల ఏర్పాటు చేయబడ్డాయి. అదనంగా ట్రాఫిక్ ఎక్కువగా ఉండే అన్ని ప్రధాన స్టేషన్లలో ఎటివిఎం ఫెసిలిటేటర్లను అందుబాటులోకి తీసుకురా వడమైనది. స్టేషన్లలో రద్దీని నిరంతరం పర్యవేక్షించడం కోసం డివిజనల్ కమర్షియల్ కంట్రోల్లో మానిటరింగ్ సెల్లు 24గంటలు పని చేస్తున్నాయి. ముఖ్యంగా రద్దీగా ఉండే రైళ్లు బయలుదేరే సమయాల్లో/రైళ్లు నడిచే సమయాల్లో రద్దీని సమర్థవంతంగా నిర్వహించడానికి ప్రధాన స్థేషన్లలో అధికారులను నియమించడం జరిగింది. జనరల్ కోచ్‌లలోకి ప్రయాణికులు సజావుగా ప్రవేశం చడాన్ని నియంత్రించడానికి మరియు రిజర్వ్ చేయబడిన కోచ్‌లలోకి అనధికార ప్రయాణికుల ప్రవేశాన్ని నియంత్రించడానికి అధిక రద్దీ ఉండే రైళ్ల దగ్గర సెక్షన్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్/టిక్కెట్ చెకింగ్ సిబ్బంది,ఆర్‌పిఎఫ్ సిబ్బందితో అందుబాటులో ఉంటారు. స్టేషన్లలో ఇతర డిస్‌ప్లే బోర్డులతో పాటు పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు తరచుగా ప్రకటనలు చేయబడుతున్నాయి. నడపబడుతున్న ప్రత్యేక రైళ్ల గురించి ప్రయాణికులకు మార్గనిర్దేశం చేసేందుకు సంబంధిత గమ్యస్థా నాలకు అందుబాటులో ఉన్న రైళ్లకు సంబంధించి ప్రయాణికులకు మార్గనిర్దేశం చేసేందుకు ప్రధాన స్టేషన్లలో ఎంక్వైరీ కమ్ ఫెసిలిటేషన్ కౌంటర్లు నిర్వహించబడుతున్నాయి. రైళ్ల ప్లాట్ ఫారం కేటాయిం పునకు(నామినేషన్‌కు) సంబంధించి ఆపరేటింగ్ విభాగంతో జన సమూహ నిర్వహణ కోసం భద్రతా విభాగంతో సన్నిహిత సమన్వయం నిర్వహించబడుతోంది.

## మనిషిని మేల్కొల్పేదే అసలైన కవిత్వం: సినీగేయ రచయిత రసరాజు

**విజయవాడ,జనవరి11,ప్రభాతవార్తప్రతినిధి:**మనిషిని మేల్కొల్పేదే అసలైన కవినిని సినీ గేయ రచయిత రసరాజు అన్నారు. శనివారం సాయంత్రం విజయవాడ పుస్తకం మహోత్సవం చెరుకూరు రామోజీరావు సాహిత్య వేదికపై నవ మల్లె తీగ మాసపత్రిక నిర్వహణలో సరికొండ నంసింహారాజు రచించిన తల్లడిల్లే తల్లి వేరు పుస్తకావిష్కరణ సభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రసరాజు పుస్తకాన్ని ఆవిష్కరించిన తర్వాత మాట్లాడుతూ కవి ఒక వాక్యానికి జన్మనిచ్చేందుచేందుకు పునర్జన్మనెత్తుతాడన్నారు. పుస్తకాన్ని సమీక్షిస్తూ డాక్టర్ గుమ్మా సాంబశివరావు నరసింహారాజు తన కవిత్వంలో తెలుగు భాషలో కొన్ని కొత్త పద బంధాలను కని పెట్టాడన్నారు. సభాధ్యక్షులు ఘంటా విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఆధునిక కవిత్వంలో సరికొండ ఒక కొత్త వాక్యం అన్నారు. విరసం బాధ్యులు అరసవల్లి కృష్ణ మాట్లా డుతూ నరసింహారాజు తన కవిత్వంతో సమాజంలో ఒక అరుణ పతాకం ఎగరేసారన్నారు. కార్యక్రమంలో పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షులు గోళ్ళ నారాయణరావు,రిటైర్డ్ తహసిల్దార్ కూరపాటి కోటంరాజు, మల్లెతీగ కలిమిశ్రీ పాల్గొన్నారు. సరికొండ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# తిరుమల సమాచారం



## వైకుంఠద్వాదశిన శాస్త్రోక్తంగా చక్రస్నానం

### పుణ్యస్నానాలాచరించిన భక్తులు

**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో అత్యంత పవిత్రమైన వైకుంఠద్వాదశి పర్వదినాన శనివారం ఉదయం తిరుమలలో పుష్కరిణిలో చక్రధారుడి చక్రస్నాన మహోత్సవం నిర్వహించారు. శనివారం తెల్లవారు జామున విశేష సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారి పుష్కరిణిలో పుణ్యస్నానాలాచరించారు. శ్రీభూవరాహస్వామి ఆలయం ముఖమండపంలో శ్రీసుదర్శన చక్రత్తాళ్వారుకు స్నపనతిరుమంజనం చేశారు. అనంతరం వివిధ పాశురాలను చిన్న జియ్యర్‌స్వామి పఠించారు.

చక్రస్నాన సమయంలో అర్చకులు కర్పూరహారతులిచ్చారు. శేషాచలంలోని 66కోట్ల తీర్థాలలో స్వామివారి పుష్కరిణి అత్యంత పవిత్రమైనది.ఈ కార్యక్రమంలో చిన్నజీయర్ స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు, బోర్డు సభ్యురాలు పనబాకలక్ష్మి, ఆల య డిప్యూటీ ఇఒ లోకనాథం,ఆలయ పేష్కార్ రామకృష్ణ ,అర్చకులు పాల్గొన్నారు.

### రెండవరోజూ వైకుంఠద్వాదశిన

## పరిమితంగానే విఐపిలకు వైకుంఠద్వార దర్శనం

**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాల్లో రెండవరోజు ద్వాదశిన శనివారం ఉదయం పరిమితంగానే ప్రముఖులకు బ్రేక్ దర్శనాలు కల్పించారు. ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులు స్వయంగా రావడంతో వారితోబాటు మరో ఐదుమందికి వైకుంఠద్వార దర్శనాలు చేయించారు. శనివారం ఉదయం ఏపి హైకోర్టు జడ్జి జస్టీస్ వి.గోపాలకృష్ణారావు, తెలంగాణా హైకోర్టు జడ్జి జస్టీస్ నంద, బిజెపి మాజీ ఎంపి లక్ష్మణ్, ఎంఎల్ఏ కన్నబాబు, విశాఖ డిఐజి గోపీనాథ్‌జెట్టీ, తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహకిశోర్, విశాఖ జిల్లా ఎస్పీ మురళీకృష్ణ తదితరులు వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. కాగా వైకుంఠ ఏకాదశిన తొలిరోజు అర్ధరాత్రివరకు 60,094మంది భక్తులకు దర్శనం చేయించారు. హుండీ ఆదాయం 2.45కోట్లు చేకూరింది. ఇదిలా ఉండగా వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి ప్రణాళికాబద్ధంగా ఆన్‌లైన్‌లో దర్శన టోకెన్లు, ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ టిక్కెట్లు జారీచేయడంతో రోజుకు 70వేలమంది భక్తులు దర్శనం చేసుకునే వెసలుబాటు కలిగింది.



ఇక ఆయా రోజుల్లో దర్శన టిక్కెట్లు, టోకన్లు కలిగిన భక్తులు సమయానికి తిరుమలకు చేరుకుని దర్శనం చేసుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.



## ఆకట్టుకున్న శోభారాజ్ అన్నమయ్య సంకీర్తనలు

**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండపై శనివారం వైకుంఠ ద్వాదశి పర్వదినాన నాదనీరాజనం వేదికపై శ్రీవేం కటేశ్వర స్వామికి ప్రముఖ గాయని డాక్టర్ శోభారాజ్ అన్నమయ్యకీర్తనలు ఆలపించారు. వేలాది మంది భక్తులు ఎంతో భక్తిభావంతో, ఆధ్యా త్మికతతో ఈ కీర్తనలు ఆలకించారు. డాక్టర్ శోభారాజ్ తన శిష్యులతో కలసి ద్వాదశిన రెండు అన్నమయ్య కీర్తనలు స్వామివారి సహస్రదీపాలంకార సేవలో ఆలపించారు.

## ఎస్వీ వేదపరిరక్షణ ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం

**తిరుమల, జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానమ్ నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లలో ఎస్వీవేదపరిరక్షణ ట్రస్ట్‌కు దాత 10లక్షలు రూపాయుల విరాళాల చెక్ అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన సాయి రాఘవేంద్ర నిర్మాణసంస్థ ఛైర్మన్ ఎం.జనార్ధన్ ఈ 10లక్షల రూపాయల చెక్కును టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు అందజేశారు.



### తిరుపతి జూపార్కు రోడ్డులో

# టిటిడి ఉద్యోగిపై చిరుత దాడి

### బాధితుడికి స్విమ్స్‌లో చికిత్స

**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి-తిరుమలలో విస్తరించిన శేషాచలం అటవీ ప్రాంతంలో చిరుతల సంచారం జోరుగా సాగుతుండటం, తరచూ జనంపై దాడిచేసి తీవ్రంగా గాయపరచడం ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. శనివారం మధ్యాహ్నం టిటిడి ఉద్యోగి మునికుమార్ ద్విచక్రవాహనంపై మధ్యాహ్నం ప్రాంతంలో జూపార్కురోడ్డులో వస్తుండగా ఉన్నట్లుండి చిరుతపులి దాడిచేసింది. అతనికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు ఆస్పత్రికి తరలించారు. కాగా బాదితుడు టిటిడి తిరుమలలోని అశ్వనీ ఆస్పత్రిలో సిబ్బంది కావడంతో మెరుగైన వైద్యం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. చిరుత దాడి ఘటనపై అటవీశాఖ అధికారులు అప్రమత్తమై ఆ పరిసరాల్లో జనానికి హెచ్చరికలు చేశారు. గత కొంతకాలంగా చిరుతపులి తిరుపతి ఎస్వీయూని వర్సిటీ, వేదిక్ వర్సిటీ ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు విద్యార్థులు తెలిపారు.



ప్రభుత్వం మిల్లర్లలు చెట్టాపట్టాలేసుకొని తిరుగుతుండటంతో ఉభయ తెలుగు రాష్ట్రాలలోని సివిలసప్లయ్ కార్పొరేషన్‌లకు అప్పులు గుదిబండలాగా మారాయి. తెలంగాణ పౌరసరఫరాలశాఖకు రూ.45లక్షల కోట్లు ప్రస్తుతం ఉంది. ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయ్ కార్పొరేషన్‌కు రూ.36వేల కోట్లు అప్పుఉంది. భారత ఫుడ్‌కార్పొరేషన్ సంస్థ సిఎంఆర్ గడువు జనవరి మూడోవారం వరకు మళ్ళీ పెంచారు. కేంద్రప్రభుత్వం ఇప్పటికే పలు మార్లు సిఎంఆర్ బియ్యం తిరిగి ఇవ్వడానికి పలుమార్లు అవకాశంఇచ్చింది. ఈ దఫా తిరిగి బియ్యం ఇవ్వకపోతే సుమారు ఆరువేల కోట్ల భారం తెలంగాణపై పడుతుంది. అంటే మన సివిల్‌సప్లయ్ అప్పుభారం రూ.51వేల కోట్లకు చేరబోతుంది. 2023-24 వానాకాలం సం



బంధించి 17లక్ష మెట్రిక్ టన్నుల బియ్యం ఇంకా మిల్లర్లవద్ద బకాయి ఉంది. 2023-24 లో 48లక్షల మె.ట ధాన్యం మిల్లర్లకు మర ఆడించాలని ఇచ్చారు. వాస్తవానికిధాన్యం కేటాయించిన 15రోజుల్లోనే మిల్లర్లు మర ఆడించి ఇవ్వాలికానీ జి.వోలో మూడు నెలలు అదనపు అవకాశం ఇవ్వడంతో దానిని అలుసుగా తీసుకొని ఏళ్లకుఏళ్లు సిఎంఆర్ బియ్యం ఇవ్వకుండా తప్పించుకొని దర్జాగా తిరుగుతున్నారు. ప్రభుత్వం కూడా సిఎంఆర్ బియ్యంపై శ్రద్ధ చూపకుండా టెండర్ ఏజెన్సీలకుధాన్యం అప్పగించేందుకు ఒత్తిడి చేస్తున్నది. ప్రభుత్వ ధాన్యం వేలంలో కొన్న ఏజన్సీలకు ధాన్యం అప్పగించని రైసుమిల్లర్లపై ఆర్ఆర్‌యాక్టు, క్రిమినల్‌కేసులు నమోదు చేస్తున్నారు.

# మిల్లర్ల చేతిలో నలుగుతున్న 'బియ్యం'!

**భాగ్యనగర్ భాస్కర్‌కుమార్**

'జాలరి వలలో చేపవునీవే గానుగమరలో చెరుకువు నీవే" శ్రీశ్రీ అన్నట్లు రైసుమిల్లర్ల మరలో ఉభయతెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు, మిల్లర్ల ద్వారా వినియోగదారులు నలిగిపోతున్నారు. రైసుమిల్లర్లు "తోకే కుక్కను ఆడించినట్లు" మన పాలకులను ఆడిస్తున్నారు. అన్నపూర్ణ వంటి తెలుగుగడ్డపై ఆకాశాన్ని అంటేలా బియ్యం ధరలు పెరుగుతున్నాయి. ఉభయ తెలుగురాష్ట్రాలలో ధాన్యం దిగుబడి ఏటామూడుకోట్ల మెట్రిక్ టన్నులకుపైగా పెరిగిన బియ్యం ధరలు మార్కెట్‌లో కిలోకు రూ.60కిపైగానే చేరుకొని సామాన్యుడు నోట్లోకి ఐదు వేళ్ళు వెళ్లని దుస్థితి నెలకొంది. మిల్లర్లు, నల్లబజారు వ్యాపారులు చేతులు కలిపి ఓవైపు బ్లాక్‌దందాతో బియ్యం కొరత సృష్టిస్తున్నారు. స్థానిక ప్రజల అవసరాలు తీర్చకుండా ప్రభుత్వాలు కూడా బియ్యం ఎగుమతికి అనుమతులు ఇవ్వడంతో అక్రమంగా సక్రమంగా సరిహద్దులు దాటుంటే స్థానిక మార్కెట్‌లో బియ్యంధరలు పెరుగుతున్నాయి. బియ్యం అక్రమరవాణా అడ్డుకొంటున్నామని అడపదడపా బిల్డప్ ఇవ్వడానికి "అరహో సాంబా..! సీజ్ ద షిప్"అంటూ ప్రజలకు వినిపించేలా గట్టిగా అరుస్తారు. ఆ వెనువెంటనే మనోళ్లదే వదిలేండని అంటూ బుల్లిపెట్టెతో అధికారుల చెవుల్లోకి చేరవేస్తారు. బ్యాంకు గ్యారెంటీ, బాండు పేపర్లు అంటూ ధాన్యం కేటాయింపుకు ఏవేవో నిబంధనలు పెడుతూ ప్రచార హంగామాచేసి పారదర్శకత ప్రమాణాలు పాటిస్తున్నామనే విన్యాసాలు చేస్తారు. మిల్లర్ల భరతం పడుతున్నారని ఉభయరాష్ట్రాల పాలకులు మభ్యపెడుతారు. మిల్లర్లనుంచి బకాయి ఉన్న ఒక్క గింజా వసూలు చేయకుండానే తోక ముడుస్తారు. కాకినాడ పోర్టులో బియ్యం కేసులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మాజీ మంత్రి, ఆయన సతీమణిపై కేసులు నమోదు చేశారు. బియ్యం అక్రమరవాణాపై ఉక్కుపాదం మోపుతారనే సంతోషం ఎక్కువ కాలం నిలువకుండా స్టెల్లా ఎల్-1 పనమానౌకలో గుర్తించిన పిడిఎస్‌బియ్యం అధికారపార్టీ నేతలదే అని తేలడంతో మౌనంగా విశాఖ పోర్టునుంచి వెనక్కి మళ్లారు. ఆంధ్రప్రదేశ్ కాకినాడ పోర్టునుంచి విదేశాలకు అక్రమబియ్యం రవాణా అడ్డుకోవడంలో ప్రభుత్వాలు ఎన్నిమారినా అడ్డుపడటంలేదు. మిల్లర్లను గాడిపెడుదామని భావించిన పాలకులు చివరకు మిల్లర్లదారిలోకి మళ్లుతున్నారు. తెలంగాణలో మిల్లర్ల అక్రమాలను కట్టడి చేయడానికి పదిశాతం బ్యాంకు గ్యారెంటీ బాండుపేపర్లు అంటూ ఏదోఏదో నిబంధనలు పెట్టారు చివరకు రాజకీయాలు ఇతరత్రా కారణాలతో కేవలం బాండు పేపర్‌తీసుకొనిమిల్లులకు ధాన్యం కేటా యించారు. తెలంగాణ వ్యాప్తంగా రైసుమిల్లు యజమానులు ధాన్యంతో నిర్లజ్జగా సర్కారుధాన్యంతో దందా చేస్తున్నారు. తెలంగాణ పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్




కుమార్‌రెడ్డి కస్టమ్‌మిల్లింగ్ అక్రమాలను అరికట్టడానికి ఎన్ని విధాలుగా ప్రయత్నించినా క్షేత్రస్థాయి అధికారులు, రైసుమిల్లర్లు పాల కులను బురిడి కొట్టిస్తున్నారు. నల్లబజారులోకి వచ్చి ప్రభుత్వం మాపై చర్యలుతీసుకొనే దమ్ముఉందా అనే చులకన భావంతో రైసుమిల్లర్లు రెచ్చిపోతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని మిరాసిపల్లి గుట్టల్లో ధాన్యం అక్రమంగా నిల్వచేసిన డంపు సంఘటన మరవక ముందే నిజామాబాద్ జిల్లాలో హరిత ఆగ్రోస్ మిల్లుకు కేటాయించిన ధాన్యం పక్కదారి పట్టించిన వైనం వెలుగులోకి వచ్చింది. విజిలెన్స్ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు నిజామాబాద్ నగరంలోని నాగారంలోని హరిత అగ్రోస్‌మిల్లును తనిఖీ చేసి సిఎంఆర్ నిల్వలు పరిశీలించగా సుమారు ఒకకోటి 85లక్ష విలువగల ధాన్యం గిడ్డంగిలో లేకపోవడంతో డిఎం సివిల్‌సప్లయ్ కార్పొరేషన్‌కు కేసు నమోదు చేయాలని డిఎస్‌వో అర్వింద్‌రెడ్డి సిఫార్సు చేశారు. నిజామాబాద్ జిల్లాలో రేషన్‌బియ్యం రీసైక్లింగ్ చేసివ్యాపారులు అక్రమంగా తరలిస్తున్నారని ఫిర్యాదుల చేయడంతో నాగారంలోని హరిత అగ్రోస్ మిల్లుపై విజిలెన్స్ అధికారులు దాడులు చేశారు. 2023-24 యాసంగి వడ్లు ఈ మిల్లుకు కేటాయించినా అక్కడ అవిలేవు. ఈనెల 25తారీఖులోగా సిఎంఆర్ బియ్యం డిఫాల్టు మిల్లులు ఇవ్వాల్సి ఉంది. గత నెల బోధన్‌లో కూడా న్యూభారత్ రైస్‌మిల్లు కూడా దాడులుచేసి ధాన్యంలేకపోవడంతో డిఎస్‌వో అర్వింద్‌రెడ్డి కేసులు పెట్టారు. రైస్‌మిల్లులకు ధాన్యం కేటాయింపుకు బ్యాంకు గ్యారెంటీలు, మిల్లుసామర్థ్యాలు వంటి ప్రమాణాలు త్రోసిరాజని కాసుల కక్కుర్తితో ధాన్యం మిల్లులకు కేటాయించడంతో దర్జాగా మిల్లర్లు నల్లబజారుకు తరలిస్తున్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్, నల్లగొండ జిల్లాలలో ఒక మిల్లుపేరుపై ధాన్యం తీసుకొని మరో మిల్లుకు తరలిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. వానాకాలం వడ్లు కేటాయించని మిల్లులకు డబుల్‌షిఫ్టింగ్ పేరిటవడ్లు దొడ్డిదారిన కేటాయింపులు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం ఐకెపి కొనుగోలు కేంద్రాలలో రైతుల నుంచి సేకరించిన ధాన్యం మిల్లులకు కేటాయిస్తుంది. మిల్లుకు కేటాయించి ధాన్యం మిల్లుల సమీపంలో గోదాముల్లో భద్ర పరుచుకోవాలి. కోట్లరూపాయల విలువ కలిగిన ధాన్యం కేటాయించిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ కూడా అధికారులు తనిఖీలు నిర్వహించడంలేదు. మిల్లర్లకు ధాన్యం పక్కదారి పట్టించేందుకు ఈఅవకాశం మిల్లర్లు వినియోగించుకొంటున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కొత్తకోట మండలం మిరాసిపల్లిలో గుట్టమధ్య నిల్వచేసిన సిఎంఆర్ ధాన్యండంపును సివిల్ సప్లయ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం డిసెంబరు 21న పట్టుకొని నలబజారుకు తరలించే కుట్రను భగ్నంచేశారు. అక్రమంగా దాచిన ధాన్యం డంపు విలువ రూ.20కోట్లపైనే ఉంటుందని అధికారులు అంచనావేశారు. 2022-23 ఖరీఫ్, రబీ సీజన్‌ల ధాన్యం మిరాసిపల్లిలోని ఇషాన్ ట్రేడర్స్ మిల్లుకు పౌరసరఫ రాలశాఖ 4.72లక్షలబస్తాల ధాన్యంకేటాయించింది. మిల్లు యాజమాన్యం కొంతమేరకు ధాన్యం మర ఆడించి పౌరసర ఫరాలశాఖ అప్పగించింది. ఇంకా 2,52,162బస్తాల ధాన్యం మరఆడించి ఇవ్వాల్సి ఉండగా వాటిని గట్టలమధ్య రహస్య ప్రాంతాలకు తరలించి ధాన్యండంపును భద్రపరిచారు. మిల్లుయజమాని మధుసూధన్‌రెడ్డి నల్లబజారుకు ధాన్యం తరలిస్తున్నారనేపక్కా సమాచారంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు చేశారు. మిల్లులో సిఎంఆర్‌కు చెందిన ధాన్యం బస్తాలు 1837 మాత్రమే ఉన్నా యని మహబూబ్‌నగర్ అదనపు రెవెన్యూకలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలనలో వెల్లడైంది. రాష్ట్రంలో మొత్తం 3368 రైసు మిల్లులుండగా అందులో 1177 మిల్లులు ఒకటి నుంచి నాలుగైదు సీజన్లు బియ్యం బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వ ఖజానాకు కన్నంకొట్టాయి. బకాయిలు చెల్లించడానికి జనవరి 20తుదిగడువు పెట్టింది. రాష్ట్ర వాప్తంగా 2018ధాన్యం బకాయిల అత్యంత వివాదాస్పదంగా మారింది. 2022-23, 2023-24 సంవత్సరాలకు సంబంధించి రెండు సీజన్‌లకు చెందిన సిఎంఆర్ కోటా ఇప్పటికీ రైసుమిల్లర్లు చెల్లించలేదు. 2024 ధాన్యం కేటాయింపులో రాష్ట్రప్రభుత్వం మిల్లర్లనుంచి బ్యాంకుగ్యారెంటీ తీసుకొనేందుకు షర్తు విధించింది. ప్రభుత్వ జరిమానా 25శాతంతో పాటు, మిల్లు సామర్థ్యంపై 25శాతం బ్యాంకు పూచీకత్తు ఇవ్వాల్సిన మిల్లులు రాష్ట్రవ్యాప్తంగా వందల సంఖ్యలో ఇప్పటికి ఇవ్వలేదు. బ్యాంకులో ప్రాసెస్‌లో ఉందని చెబు తూ ప్రభుత్వంను మభ్యపెడుతున్నారు. ఆదిలాబాద్ జిల్లా నుంచి మొదలుకొని గద్వాలజిల్లావరకు డబ్బులు ఇస్తేనే మిల్లులకు ధాన్యం కేటాయింపులు జరుగుతున్నాయని ఆరోపణలు గుప్పమంటున్నాయి. కరీంనగర్ జిల్లాలో డిఫాల్టర్ మిల్లర్లకు ప్రయోజనం కలిగించడానికి డబుల్‌షిఫ్టింగ్ ప్రయోగం చేసున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. మిల్లుకు లక్షన్నర చొప్పన వసూలు చేసి డబుల్ షిఫ్టింగ్ పేరుతో ధాన్యం కేటాయింపులు చేస్తున్నట్లు తెలిసింది. గతంలో కరీంనగర్‌లోనే లీజుల పేరుతో మిల్లర్లు టోకరావేసిన సంఘటనలు కూడాఉన్నాయి. ప్రస్తుతం డబుల్‌షిఫ్టింగ్ తెరపైకి తెచ్చారు. డబుల్‌షిఫ్టింగ్‌అంటే ఒక రైస్ మిల్లు నుంచి మరో రైసుమిల్లుకు అదీకూడా బకాయిలు ఉండి బ్యాంకు గ్యారెంటీలు తదితర ఫార్మాల్టిలు పాటించని డిఫాల్టర్లకు ధాన్యం బదలాయించడంకు ఈ పేరుతో ధాన్యం ఇస్తున్నారని తెలిసింది. దీనిని అధికారులు ధృవీకరించి కొత్తధాన్యం ఇవ్వడానికి సంసిద్ధత వ్యక్తంచేశారని తెలుస్తోంది. ●

ఢిల్లీ

మరో మహాసమరానికి తలుపులు తెరుచుకున్నాయి. గతవారం ఎన్నికల సంఘం షెడ్యూలును ప్రకటించడంతో ఢిల్లీ గద్దె అధిష్టించడానికి ఎవరి వ్యూహాలు వారు రూపొందించుకొనడంలో పూర్తిగా మునిగిపోయారు. వీరిలో అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలోని ఆమ్ ఆద్మీపార్టీ ఒక అడుగు ముందుకు వేస్తుండగా, దానిని ఏవిధంగానైనా దాటడానికి బిజెపి వడివడిగా కదులుతోంది. ఆ రెండింటితోను పోటీపడడానికి కాంగ్రెస్ శాయశక్తులా ప్రయత్నిస్తోంది. బిజెపి, ఆప్‌లతో పోల్చితే కాంగ్రెస్‌కు గల విజయావకాశాలు తక్కువే అని చెప్పవచ్చు. గత సంవత్సరం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకత్వంలోని 'ఇండియా' కూటమికి దాదాపు అన్ని పార్టీలు మద్దలు ఇచ్చి పోటీచేయడంతో కూటమి అధికారంలోకి రాలేకపోయినా అందలం సమీపం వరకైనా రాగలిగింది. కానీ తర్వాత జరిగిన పరిణామాలలో కాంగ్రెస్ దాదాపు ఒంటరిగా మారింది. ఆప్ మొదటినుంచి కాంగ్రెస్‌తో అంటీముట్టనట్లుగానే ఉన్నా సమాజ్‌వాది వంటి పార్టీలు గట్టి మద్దతునిస్తూ వచ్చాయి. కాంగ్రెస్‌తో తగినంత ఉపయోగం లేదని తెలిసినా తమిళనాడులో సిఎం స్టాలిన్‌కూడా కాంగ్రెస్‌కు మిత్రపక్షంగా కొనసాగిస్తూనే వచ్చారు. అయితే ఎన్నికల షెడ్యూలును గత మంగళవారం (7, జనవరి) సిఇసి రాజీవ్ కుమార్ ప్రకటించగానే ఢిల్లీలో కాంగ్రెస్ వ్యతిరేకస్వరాలు మరింత అధికంగా వినిపించాయి. ఇప్పటికే కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రకటనలు చేస్తున్న మమతాబెనర్జీ నాయకత్వంలోనిటిఎంసి, అఖిలేష్ నాయకత్వంలోని ఎస్పీ రెండూ కూడా ఆప్‌కే మద్దతునిస్తున్నట్లు ప్రకటించాయి. ఇది ఇండియా కూటమికీ నష్టమే, కాంగ్రెస్‌కునష్టమే. ఒకప్పుడు ఢిల్లీ కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉంది. కేంద్రప్రభుత్వంలో ఏ పార్టీఉంటే ఢిల్లీలో కూడా అదేపార్టీ అధికారంలోకి రావడం రివాజుగా ఉండేది. కానీ ఆ ట్రాక్‌ను మార్చుతూ బిజెపి, తర్వాత ఆప్‌ఢిల్లీ సింహాసనాన్ని ఆక్రమిస్తూండడంతో 2013తర్వాత కాంగ్రెస్‌మళ్లీ ఆ ఛాయలకు కూడా వెళ్లలేకపోయింది. గతపదేళ్లలో ఆప్ రెండుసార్లువరుసగా విజయంసాధించగా, అంతకు ముందు బిజెపి ముందువరుసలోకి వచ్చింది. గతంలో షీలాదీక్షిత్ మూడు పర్యాయాలుముఖ్యమంత్రిగా ఢిల్లీలో కాంగ్రెస్‌ప్రతిష్టను ఇనుమడింప చేశారుగానీ తర్వాత వర్గపోరు పెరిగిపోయిచాలా బలహీనపడింది. చివరికి ఒక్కసీటు కూడాసాధించలేని పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా 2015, 20ఎన్నికలలో తిరిగికోలుకో లేని దెబ్బతింది. దేశరాజధాని అయిన న్యూఢిల్లీలో ఒక పార్టీ, రాష్ట్రఅసెంబ్లీగా ఢిల్లీలో మరోపార్టీ అధికారంలో ఉంటే అభివృద్ధి కుంటు పడుతుందనే ప్రచారంతో బిజెపి గతంలో అధికారంలోకి వచ్చినా, ఆప్ దానిని వమ్ముచేస్తూ గత రెండు పర్యాయాలుగా అధికారంలో కొనసాగుతోంది. కానీ కేజ్రీవాల్ లిక్కర్‌స్కామ్‌లో చిక్కుకోవడం, అలాగే ఆయన కేబినెట్‌లోని సిసోడియా, మరికొందరు మంత్రులు కూడాతీవ్రమైన అవినీతి ఆరోపణలు ఎదుర్కొనడంతో ఆప్‌ప్రతిష్ట చాలావరకు మసక బారింది. కానీ పేదప్రజలలో ఆప్‌కు ఇంకాఆదరణ ఉన్నదనే పరిశీలకులు భావిస్తున్నారు. అయితే ఢిల్లీ మహానగరంలో పేదలశాతం, అక్షరాస్యత లేనివారిశాతం అతితక్కువ గనుక ఆప్‌కువచ్చిన చెడ్డపేరును అడ్డంపెట్టుకొని తిరిగి అధికారంలోకి రావడానికి బిజెపి చాలాగట్టి ప్రయత్నమే చేస్తోంది. ప్రధాని మోడీస్వయంగా వీధివీధి తిరుగుతూ చేస్తున్న ప్రచారమే అందుకు ఉదాహరణ. దాదాపు 26 సంవత్సరాలుగా ఢిల్లీ అసెంబ్లీని కోల్పోయిన బిజెపి కూడా ఈఎన్నికలను చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుని సర్వశక్తులను కూడగడుతోంది. 2020లో జరిగిన ఎన్నికల్లో ఆమ్ ఆద్మీపార్టీ 53.6శాతం ఓట్లతో 62 సీట్లను సాధించింది. ఆఎన్నికల్లో బిజెపికి 8సీట్లుమాత్రమేలభించాయి. ఓట్లశాతం 38.5వరకుఉంది. అంటే సీట్లలోను, ఓట్లశాతంలో కూడా ఆప్‌అటు బిజెపికి గాని, కాంగ్రెస్‌కుగాని అందనంత దూరంలో ఉన్నదనే చెప్పాలి. అప్పట్లో కాంగ్రెస్‌కు వచ్చినవి4.3శాతం ఓట్లు మాత్రమే. అసెంబ్లీలోకి అడుగుపెట్టే అవకాశం కూడాకోల్పోయింది. దానికి ముందు2015లో జరిగినఎన్నికల్లో 54.6శాతం ఓట్లతో ఆప్ 67 సీట్లు సాధించింది. అంటే బిజెపి మూడు సీట్లను మాత్రమే సాధించగలిగింది. ఆపార్టీకి వచ్చినఓట్లు 32.8శాతం. అదే సమయంలో కాంగ్రెస్‌కు ఒక్క సీటు రాకపోయినా 9.7శాతం ఓట్లు మాత్రం వచ్చాయి. దీనిని బట్టిచూస్తే 20 కంటె 25లో ఆప్ ఓట్లశాతం కొంతకోల్పోగా కాంగ్రెస్‌మరికొంత ఓట్ల శాతాన్ని కోల్పోయింది. ఆ మేరకు బిజెపి ఓట్లశాతాన్ని పెంచుకోగలిగింది. కానీ సీట్ల మెజారిటీ మార్కును దాటకపోవడంతో అధికారానికి దూరంగా ఉండిపోవలసి వచ్చింది. కానీ ఇప్పుడు పరిస్థితిలో చాలామార్పు కనిపిస్తోంది. శాంతిభద్రతలు క్షీణించడం, వాతావరణ కాలుష్యం పెరిగిపోవడం, పౌరసౌకర్యాలు సంతృప్తికరంగా లేకపోవడం, దానికితోడు అవినీతి ఆరోపణలు ఎక్కువ కావడం ఆప్‌కు మైనస్‌గా మారుతున్నాయనీ, వాటిని తనకు అనుకూలంగా ఉపయోగించుకొనడానికి బిజెపి యత్నిస్తున్నదనీ అంటున్నారు. ఈ పోటీలో కాంగ్రెస్ తనకు అనుకూలంగా ఒక్క అంశాన్ని కూడా ప్రస్తావించలేకపోవడంతో ఈ సారి కూడా ఆపార్టీ 'జీరో' స్థాయి దాటబోదనే అభిప్రాయమే వినిపిస్తోంది. కేంద్రం లో బిజెపి రాష్ట్రంలో ఆప్‌అధికారంలో ఉండడంతో 'ఉచిత' హామీలు యధేచ్ఛగా ప్రకటిస్తున్నారు. ప్రచారం విషయంలోకూడా కాంగ్రెస్‌కొంత వెనుకబడినట్లుగానే కనిపిస్తోంది. అన్ని పార్టీలకంటె ముందుగా, షెడ్యూలు రాకముందే ఆప్ తన అభ్యర్థులందరిని మూడు విడతలుగాప్రకటిం చింది. తర్వాత బిజెపి అభ్యర్థుల ప్రకటనదాదాపు పూర్తయింది. కానీ కాంగ్రెస్ ఇంకా మూడు వంతుల మంది అభ్యర్థులను ప్రకటించవలసిఉంది. ఇలా ఏవిధంగా చూసినాపోరు ప్రధానంగా బిజెపి, ఆప్‌మధ్యనే కనిపిస్తోంది. ఫిబ్రవరి 5న పోలింగ్ ముగిసిన తర్వాత 8వ తేదీన ఫలితాలు వెలువడతాయి. బిజెపి అధికారంలోకి వస్తే ఆప్ మరిన్ని గడ్డు పరిస్థితులను ఎదుర్కొనే సూచనలున్నాయి. ●

# సమర సన్నాహం!

**ఎ.వి.వి ప్రసాద్**



ఓటింగ్ యంత్రం

వెనిజులా

ప్రతిపక్షాలు నిరసనలు వ్యక్తం చేస్తున్నా అమెరికా, బ్రిటన్, యూరోప్ వంటి దేశాల ఎన్నికలు చెల్లనేరవని, తాము అధ్యక్ష ఎన్నికను గుర్తించడంలేదని ప్రకటించినా దక్షిణ అమెరికా దేశాల్లో కీలక దేశమైన వెనిజులాకు అధ్యక్షుడుగా నికోలస్ మదురో మూడోసారి ప్రమాణం చేసారు. ప్రమాణ స్వీకారానికి నికరాగ్వా అధ్యక్షుడు డేనియల్‌ఒర్టెగా, క్యూబా మిగ్యూఎల్ డియాజ్ కేనెల్‌లతోపాటు చైనా, రష్యాల ప్రతినిధులు ఈ ప్రమాణస్వీకారానికి హాజరయ్యారు. గత ఏడాదిజులైలో జరిగిన ఎన్నికల్లో భారీ ఎత్తున అవకతవకలు జరిగాయని ప్రతిపక్ష నేత ఎడ్మండో గోంజాలెజ్ విజయం తనను వరించినా నికొలస్ ఏకపక్షంగా నియంతృత్వంతో తనకుతానుగా గెలిచినట్లు ప్రకటించుకుని ప్రమాణ స్వీకారంచేసారన్న అభియోగాలు వెంటాడుతున్నప్పటికీ మదురో ఈ వారంలో వెనిజులాకు యునైటెడ్ సోషలిస్టుపార్టీ నేతగా, అధ్యక్షుడుగా ప్రమాణ స్వీకారం చేసి అగ్రరాజ్యాలకు కంట్లో నలుసుగా మారారు. వెనువెంటనే అమెరికా, యూరోప్ దేశాలు తనపై ఆంక్షలు విధించడాన్ని కూడా తీవ్రగా వ్యతిరేకించారు. ప్రపంచంలో ఏశక్తికూడా వెనిజులాను లొంగదీసుకోలేదని ప్రకటించి అగ్రరాజ్యాలకు సవాల్ విసిరారు. వాస్తవవానికి ప్రతిపక్ష నేత గొంజాలెజ్‌కు ఈ ఎన్నికల్లో 67శాతం ఓట్లు వచ్చినట్లు ఆధారాలు చూపించారు. అలాగే మదురోకు 30శాతం మాత్రమే ఓట్లువచ్చినట్లు కూడా ఆయన తనవద్ద ఉన్న రుజువులు చూపించారు. వీటన్నింటితోనూ ఏకీభవించిన అగ్రరాజ్యాలు మదురో ఎన్నికను తాము గుర్తించడంలేదని ప్రకటించాయి. బైడెన్ సర్కారు అయితే మదురో ఆయన సన్నిహితుడు విధేయుడు కాబెల్లోను అరెస్టు చేసేందుకు అమెరికా సిద్ధం అయింది. ఆధారాలుచూపిస్తే ఏకంగా 10 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో 215కోట్లరూపాయలు రివార్డును కూడా ప్రకటించడం విశేషం. అంతేకాకుండా మదురోను వ్యతిరేకించి అమెరికాకు వలసవచ్చిన ఆరులక్షలమంది వెనిజులా వాసులకు తాత్కాలిక రక్షిత హోదా ఇచ్చింది అంటే వారివీసా గడువును పొడిగించింది. వెనిజులా అధ్యక్షుడు నికొలస్ మదురోపై అమెరికాలో ఇప్పటికే పలుకేసులు నమోదయ్యాయి. నార్కో ఉగ్రవాదం, అంతర్జాతీయ కొకైన్ అక్రమరవాణా కుట్రలో మదురో నిందితుడు. ప్రమాణ స్వీకారంచేసిన కొద్దినిమిషాలకే అమెరికా ఆర్థికశాఖ ఎనిమిది మంది వెనిజులాఅధికారులపై పలుఆంక్షలు ప్రకటించింది. మదురోతోపాటు ఆయన విధేయులుగా ఉన్నవారందరికీ వీసా ఆంక్షలు కఠినం చేసింది. దీనికంతటికీ కారణం వెనిజులా అధ్యక్ష ఎన్నికల్లో మదురో తీవ్ర అవకతవకలకు పాల్పడ్డారన్న అభియోగాలే. అమెరికా బాటలోనే బ్రిటన్‌కూడా మదురోతోపాటు ఆయన విధేయులు 15మందిపై ఆంక్షలు ప్రక టించింది. వెనిజులా సాయుధ దళాలఅధికారులు, సుప్రీం జస్టిస్ ట్రిబ్యునల్‌కు చెందిన ఉన్నతస్థాయి వ్యక్తుల పైనా ఈ ఆంక్షలు విధించింది. యూరోపియన్ యూనియన్‌కూడామదురోతోపాటు 15మందిపై ఆంక్షలు ప్రకటించింది. ఎన్నికల్లో అవకతవకలే వీటికి కారణాలుగా ఈ దేశాలు చూపించాయి. వెనిజులాలో మానవ హక్కులు హరించి వేస్తున్నారన్న ఆరోపణలతో ఆంక్షలు విధించిన దేశాల్లో కెనడాకూడా చేరింది. మదురోతోపాటు 14మంది సీనియర్ అధికారుల పైనా ఆంక్షలు ప్రకటించింది. జి7దేశాల కూటమి వెనిజులా అధ్యక్షుడుగా మదురో ప్రమాణ స్వీకారాన్ని వ్యతిరేకించింది. ప్రజాస్వామ్య విధానంలోపించిందని మదురోను అధ్యక్షుడుగాతాము గుర్తించడంలేదని ప్రకటించాయి. ప్రతి పక్షాల ఆధ్వర్యంలో భారీఎత్తున ర్యాలీలునడిచినా మదురోవాటన్నింటినీ అణిచివేస్తూ అధ్యక్షుడుగా ప్రమాణం చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని చెపుతూ ఆ ఎన్నికలను గుర్తించడంలేదని, అధ్యక్షుడుగా మదురోనుకూడా గుర్తించలేమని ప్రకటించాయి. అయినా కూడా మదురో తనదైనశైలిలో ప్రభుత్వాన్ని నడిపిస్తామంటూ ప్రమాణం చేసారు. కలిసివచ్చే శక్తులు, ఇరుగుపొరుగు మిత్రదేశాలు సహకరిస్తున్నాయని, తన ప్రజలే తనకు మూలం అంటూ పెద్దపెట్టున నినాదాలుచేస్తూ వెనిజులాను ఏశక్తికూడా లొంగదీసుకోలేదంటూ అగ్రరాజ్యాలకుసవాళ్లువిసిరారు. ఒకవవిధంగా చెప్పాలంటే అంతర్జాతీయంగా కూడా ప్రపంచదేశాలు ఈఎన్నికను అంగీకరించడంలేదు. 2019లో తిరుగుబాటుతో వచ్చిన ఆనాటి నాయకుడు జువాన్ గ్వైయిడో అధ్యక్షుడుగా వచ్చారు. అతడి ఎన్నికను అమెరికాతో పాటు 50దేశాలు గుర్తించాయి. ప్రతిపక్షనేత గోంజాలెజ్‌తోపాటు మరో ప్రతిపక్షనేతమూరియా కోరినా మచాడో కూడా భారీఎత్తున మద్దతుసమీకరించుకున్నా మదురో తనకుతాను అధ్యక్షుడుగా ప్రకటించుకుని ప్రమాణస్వీకారంచేసారు. దక్షిణ అమెరికా దేశాల్లో కేవలం 3.05కోట్ల జనాభా ఉన్న దేశంలో ఈ రాజకీయ అనిశ్చితి ఇప్పుడు ఆర్థికవృద్ధిని క్షీణింపచేస్తుందన్న వాదనలున్నాయి. 92.2 బిలియన్‌డాలర్ల జిడిపి ఉన్న దేశంలో సహజవనరులు కూడా పుష్కలంగానే ఉన్నాయి. కొలంబియా, గయానా, బ్రెజిల్‌దేశాలు సరిహద్దులుగాఉన్న ఈదేశంలో డ్రగ్స్ విచ్చలవిడిగా వ్యాపారం జరుగుతుందని, నార్కొటిక్స్‌కు వెనిజులా మద్దతిస్తోందన్న అగ్రరాజ్యాలు ఇప్పటికే కేసులు నమోదుచేసాయి. ఈపరిస్థితుల్లో వెనిజులా అధ్యక్షుడుగా మూడో సారిపగ్గాలు చేపట్టిన నికొలస్ మదురోఅగ్రరాజ్యాల ఆంక్షలను ఏవిధంగా అధిగమిస్తారన్నది ప్రపంచ దేశాలకు ఉత్కంఠగా మారింది. ప్రతిపక్షాలను నిర్దాక్షిణ్యంగా అణిచివేసిన మదురో పూర్తికాలం కొనసాగుతారా లేక నిరసనలకు తలొగ్గి విపక్షనేత గొంజాలెజ్‌కుపాలన అప్పగిస్తారా అన్నది అంతుబట్టకుండా ఉంది. అయితే ఆయన మద్దతుదారుల అంతరంగాన్ని పరికిస్తే ఒకసారి బాధ్యతలంటూ చేపట్టాకా ఎవ్వరు వ్యతిరేకించినా ఈ యుఎస్‌పినేత మదురో తనపదవిని సుతరాము వదులుకోరని బలంగా వినవస్తోంది ఈక్రమంలో అగ్రరాజ్యాలు వెనిజులాపై ఏ విధంగా వ్యవహరిస్తాయన్నదే ప్రపంచదేశాలకు మిలియన్ డాలర్ల ప్రశ్నగా నలుగుతోంది. ●

# నియంతకే పగ్గాలు

**గన్ని మోహన్**



నికొలస్ మదురో

# భారతజాతి హృదయ సంపద 'యువతరం'



సుంకవల్లి సత్తిరాజు

గాఢాంధకారంలో వెలుతురు కోసం అన్వేషించడం కంటే, చీకట్లు కమ్ముకోకముందే, రాబోయే విపత్కర పరిణామాలను సునిశితంగా పరిశీలించి, అవరోధాలకు అడ్డుకట్టవేయడం శ్రేయస్కరం. సచ్ఛీలత, నిజాయితీ, మానవీయత మనిషి వ్యక్తిత్వాన్ని శిఖర స్థాయిలో నిలబెడుతుంది. బ్రతుకు దెరువు కోసమో, ఇతర స్వార్థ ప్రయోజనాల కోసమో వ్యక్తిత్వాన్ని మసకబార్చు కోవడం దురదృష్టకరం. ఇదొక రకమైన భావదారిద్రం. పరుల అడుగులకు మడుగులొత్తే సంస్కృతిమారాలి. ఆత్మాభిమానం ప్రాణం కంటే విలువైనదనే సత్యాన్ని నేటి యువతరం గ్రహించాలి. వర్షం వెలసిన తర్వాత గొడుగును అవతలికి విసిరికొట్టడం, రుచిని ఆస్వాదించిన తర్వాత కూరలో కరివేపాకును తీసిపారేయడం, అవసరానికో రంగు మార్చడం, అవసరానికి అక్కరకు చేరి, అవసరం తీరిన తర్వాత అధః పాతాళానికి తొక్కడం విలువల పతనానికి పరాకాష్ఠ. ఇలాంటి భావాలు మారాలి. ముఖ్యంగా యువతను ఇలాంటి పెడధోరణుల నుంచి కాపాడాలి. యువజనం నిస్వార్థంతో, ఆత్మాభిమానంతో విలువల ఆధారంగా శ్రమశక్తిని, నైపుణ్యాన్ని ఆయుధంగా చేసుకుని జీవించాలి. ప్రతిభకు మించిన ఆయుధం, వ్యక్తిత్వానికి మించిన ఆభరణం మరొకటి లేదనే సత్యం గ్రహించాలి. నిజమైన ప్రతిభ మరుగునపడిపోతే, అది సమాజానికి శాపం. దురదృష్టవశాత్తూ వర్తమాన పరిస్థితులు మేథస్సుకు, శ్రమకు గుర్తింపునిచ్చే విధంగా లేవు. అందుకే ప్రతిభకు గుర్తింపును దూరం చేయకూడదు. ప్రతిభ ఏ రూపంలో ఉన్నా గౌరవించే సాంప్రదాయం నెలకొనాలి. ప్రతిభను, గౌరవాన్ని, గుర్తింపును అడ్డదారిలో అణగద్రొక్కితే చరిత్రలో స్థానాన్ని కనుమరుగు చేస్తే భవిష్యత్తరాలు విలువైన సంపద కోల్పోయినట్టే. ఈ నిజాన్ని గ్రహించాలి. పూర్వకాలంలో ఇలాంటి పరిస్థితులున్నప్పటికీ జనం ఈ పోకడలను ఖండించేవారు. గొప్పవ్యక్తులను ఆరాధించేవారు. అందుకే నాటి మహనీయులు ఈనాటికీ జన హృదయాల్లో సజీవంగా మిగిలే ఉన్నారు. ఈ కోవలోకి చెందిన మహావ్యక్తి 'స్వామి వివేకానంద'. వివేకానందుని మార్గ నిర్దేశనం తరతరాలకు స్ఫూర్తిదాయకం. భారతదేశంలో నిరంతరం స్మరించుకునే మహనీయులెంతోమంది ఉన్నారు. వారిలో స్వామివివేకానందకు అగ్రతాంబూలం ఇవ్వాలి. ఇనుక కండరాలు, ఉక్కునరాలు, వజ్రసంకల్పం ఉన్న యువత ఈ దేశానికి అవసరమని వివేకానంద ప్రబోధించాడు. ఆత్మసాక్షికి మించిన దైవం గురువు మరొకటి లేదనే ఆ మహనీయుని సందేశం ప్రశంసనీయం. వివేకానందుని ప్రవచనాలు నేటి ప్రపంచానికి ఆదర్శప్రాయం. విద్య ద్వారా యువత చైతన్యమవుతుందని, విద్యద్వారా జాతికి జవసత్వాలు సిద్ధిస్తాయని విద్యప్రాధాన్యత చాటిచెప్పిన మహా యోగి, యువతకు స్ఫూర్తి, ఆధ్యాత్మిక ప్రపంచానికి ఆరాధ్యుడు "స్వామి వివేకానంద". భారతీయ ఔన్నత్యాన్ని శిఖరాగ్ర పథంలో నిలబెట్టిన వివేకానందుని ఖ్యాతి అజరామరం. వివేకానంద జీవితంలో పెనుమలుపు తీసుకువచ్చిన 1893 సెప్టెంబర్ 11, చికాగో సర్వమత సమ్మేళనం చరిత్రలో చిరస్థాయిగా మిగిలిపోతుంది. "చికాగో" సర్వమత సమ్మేళనంలో మహామహులైన విద్యావంతులు, మత ప్రబోధకులుహాజరైనారు. వయసులోను, విద్యలోను ఉద్దండులైన వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొన్న నాటి సభలో వివేకానంద పాల్గొనడం భారతదేశానికి అఖండ ఖ్యాతిని తీసుకువచ్చింది. "మైడియర్ బ్రదర్స్ అండ్ సిస్టర్స్ ఆఫ్ అమెరికా"అంటూ ప్రసంగాన్ని ప్రారంభించిన వెంటనే చికాగో సమ్మేళనం కరతాళ ధ్వనులతో మార్మోగిపోయింది. అప్పటి వరకు ప్రపంచానికి అంతగా పరిచయంలేని వివేకానందుని కీర్తి ఖండాంతరాలకు వ్యాపించింది. వివేకానందుని చికాగో ప్రసంగం ఆద్యంతం స్ఫూర్తి దాయకంగా, ఉత్కంఠ భరితంగా, ఉత్తేజభరితంగా కొనసాగింది. అలాంటి ప్రసంగం వినడం జన్మజన్మాల పుణ్యఫలంగా సభికులంతా ముక్తకంఠంతో నినదించారు. సామాజిక, తత్వ, సాహిత్యాంశాల్లో వివేకానందుని జ్ఞానాన్ని చూసి అంతా ఆశ్చర్యచకితులై, వివేకానంద ప్రతిభను వేనోళ్ళ కొనియాడారు. అమెరికాలోని పలు విశ్వవిద్యా లయాల ఆచార్యులు వివేకానందుని ప్రసంగానికి ఆక రిషితులైనారు. పలు దేశాలు వివేకానందునికోసం ఆహ్వానాలు పంపాయి. వివేకానందుని అమెరికా ప్రయాణానికి ఆర్థిక ఇబ్బందుల ఎదురైనా, ఎంతోమంది దాతలు విరాళాలు ప్రకటించి వివేకానందుని అమెరికా పయనానికి వెన్నుదన్నుగా నిలిచారు. ఎంతోమంది రాజులు వివేకానందుని ఆధ్యాత్మిక ప్రవచనాలకు, దేశభక్తికి ఉత్తేజితులై, అమెరికా ప్రయాణానికి ద్రవ్యాన్ని సమకూర్చి పెట్టారు. అయినా అతను తనప్రయాణానికి అవసరమైనదే తీసుకుని, చికాగో సర్వమత సమ్మేళనానికి అమెరికా బయలుదేరాడు. సభలో ముందుగామాట్లాడకుండా చివర మాట్లాడతానని ప్రకటించి, అనర్గళంగా ప్రసంగించి, తన దివ్యమైన రూపంతో, ప్రసంగపటిమతో, తన హృదయాంతరంగాన్ని అత్యున్నతంగా సభావేదికపై ఆవిష్కరించాడు. తరతరాలకు తరగని ఖ్యాతిని భారతీయులకు వారసత్వ సంపదగా అందించిన కారణజన్ముడువివేకానంద. మహాత్మాగాంధీ, బోస్ లాంటి భిన్న ధృవాలు వివేకానంద బోధనలకు ప్రభావితం కావడం విశేషం. కోల్‌కతాలో జన్మించిన నరేంద్రనాథ్ దత్తా యోగ, తత్వశాస్త్రాల్లో ప్రతిభ గడించి, ప్రపంచంలో వీటికి విశేషమైన ప్రాచుర్యాన్ని తీసుకువచ్చాడు. వివేకానంద రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు. వివేకానందుడు విగ్రహారాధ నను ఖండించాడు. తండ్రిని కోల్పోయిన తర్వాత కుటుంబ బాధ్యత మీద నరేంద్రునిపై పడింది. పేదరికం పీడించింది. సాధు సాంగత్యంలో, ఆధ్యాత్మిక చింతనలో పడి సర్వసంగ పరిత్యాగిగా మారిన నరేంద్రనాథ్ దత్తా వివేకానందుడిగా విశ్వవ్యాప్తపై వెలుగొందాడు. కాలినడక పయనం, సత్రాలు, గుడిసెలు విడిది. కటికనేలపై నిద్ర, జ్ఞాన సముపార్జన, జ్ఞాన బోధ ఇవే వివేకానంద నిత్య కృత్యాలు. "మానవ సేవే మాధవ సేవ అని నమ్మిన వివేకానందుడు" యువతపై తనదైన ముద్ర వేశాడు. రామకృష్ణ పరమహంస శిష్యుడిగా, రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడిగా వివేకానంద సేవలు మరపురానివి. వివేకానంద దేశభక్తి, జాతీయవాదం జాతీయ యోద్యమానికి ప్రేరణ, వన్నె తెచ్చాయి. రామకృష్ణ పరమహంస మరణం తర్వాత వివేకానంద భారత ఉపఖండంలో పర్యటించాడు. ప్రపంచంలోని పలు దేశాల్లో పర్యటించి, భారతీయఖ్యాతిని ఇనుమడింప చేసాడు. తాను 40 సంవత్సరాలకు మించి తాను జీవించబోనని వివేకానంద ముందుగానే తన శిష్యులకు చెప్పడం జరిగింది. కేవలం 39సంవత్సరాల వయస్సులోనే తనువు చాలించి, భువి నుంచి దివి కేగాడు. ఆరోగ్యం క్షీణించినా తన శిష్యులకు జ్ఞాన ప్రబోధ చేస్తూ, దీర్ఘశ్వాస వదిలాడు. వివేకానందుడు సకల సద్గుణ సంపన్నుడు. మానవతావాది, జాతీయవాది. వివేకం, వినమ్రత కలగలిసిన మహావక్త. గుణాలలోను, ప్రసం గాలలోను, వ్యక్తిత్వంలోను వివేకానందునికి సరిసమానమైన వారు ఈ భూప్రపంచంలో ఎవరూ లేరనేది నిర్వివాదాంశం. మనిషిని మనిషిగా ప్రేమించి, మంచిని పంచి, మానవత్వంతో, సద్గుణాలతో, నిండైన వ్యక్తిత్వంతో జీవిస్తే, అలాంటి మనుషులే దేవుళ్ల వుతారు. ఆచంద్రతారార్కమై ప్రపంచం చేత కీర్తింపబడి, ప్రజల హృదయాల్లో సజీవంగా నిలబడిచరిత్రకు శోభను సమకూర్చగలరు. సద్గుణాలే సకల సంపద. కుబేరుడైనా, కుచేలుడైనా గుణం గడ్డికరిస్తే అధః పాతాళానికే. పుడుతూ తెచ్చే ధనంలేదు. పోతూ పట్టుకుపోయేదేమీలేదు. ఎంత విత్తమార్జించినా బంగారము మ్రింగి బ్రతకలేడన్నది జీవిత సత్యం. దేహమున్నంత వరకు మోహసాగరంలో మునిగి తేలుతూ, శరీరం ముడతలు పడి, జవసత్వాలుడిగి, అస్థిపం జరంలా మారి, జీవశ్ఛవంలా బ్రతుకీడ్చిననాడు జ్ఞానభిక్ష కోసం ప్రాకులాడడం, ముక్తి కోసం ఆరాటపడడంలో స్వార్థమే తప్ప పరమార్థంలేదు. కర్మఫలాన్ని అనుభవించక తప్పదు. ఉన్నా పోయినా మంచితనాన్ని, జ్ఞానాన్ని దొంగలు దొంగిలింప జాలరు. ఈ భువిపై జీవించి ఉన్నప్పుడే సక్రమమైన నడవడికతో, వ్యక్తిత్వ వికాసంతో మెలగాలి. జీవిత చరమాంకంలో పశ్చాత్తాప పడినాఫలం శూన్యంవర్తమానంలో స్వార్థం పరాకాష్ఠకు చేరింది. మానవత్వ విలువలు మంటగలిసాయి. ధనార్జనకే గాని, విలువలకు పనికిరాని వ్యక్తుల వలనజాతికి ఒరిగేది శూన్యం. పరులనుహింసించి, జీవించే నాగరికత ప్రబలింది. యువతరం వెర్రివ్యామోహాల్లో తలమునకలై, సకల వ్యసనాలతో జాతికి పెనుభారంగా మారుతున్న నేపథ్యంలో భారతీయ యువకెరటం, వివేకానికి నిలువెత్తు నిదర్శనమైన స్వామి వివేకానంద చికాగో చారిత్రక ప్రసంగ స్ఫూర్తిని జ్వలింప చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ●



నేడు స్వామి వివేకానంద జయంతి

12-1Pg5.qxd:12-1Pg5.qxd 1/1/02 5:54 AM Page 1



# ఎన్నికల వేళ ఆప్‌కు కాగ్ షాక్

## ఢిల్లీ మద్యం పాలసీవల్ల రూ.2026 కోట్ల నష్టం, తేల్చిచెప్పిన కాగ్




**న్యూఢిల్లీ, జనవరి 11:** ఢిల్లీ మద్యంపాలసీ వ్యవహారం ఇపుడు ఎన్నికల సమయంలో కాగ్ పుణ్యమా అని మరోసారి తెరపైకి వచ్చింది. పాలసీ కారణంగా ప్రభుత్వానికి రూ.2026 కోట్ల నష్టం వాటిల్లింది. ఈ మేరకు కాగ్ దీనిపై రూపొందించిన నివేదిక లీక్ అయినట్లు ఆప్ నేతలు ఆరోపిస్తున్నారు. ఢిల్లీమద్యం పాలసీ నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడంలో ఆమ్ ఆద్మీపార్టీ విఫలం అయిందని కాగ్ వెల్లడించింది. దీనిపై నిపుణుల కమిటీ సిఫారసులను నాటి డిప్యూటిసిఎం మనీశ్‌సిసోడియా నేతృత్వంలోని మంత్రులబృందం విస్మరించిందని తెలిపింది. అంతేకాకుండా ఈ పాలసీపై కీలక నిర్ణయాలు తీసుకునే క్రమంలోమంత్రిమండలి, లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదం కూడా తీసుకోలేదని వెల్లడించింది. లైసెన్సులు జారీ నిబంధనలు ఉల్లంఘనలు జరిగినట్లు పేర్కొంది. ఈ పాలసీ వ్యవహారంలో అనేక ఫిర్యాదులు ఉన్నా అన్ని సంస్థలను వేలం వేసేందుకు అనుమతించారని గుర్తించింది. వేలం వేసిన సంస్థల ఆర్థికస్థితిగతులపై ఎలాంటిపరిశీలనలు జరపలేదని నష్టాల్లో ఉన్న కంపెనీలకూ అవకాశం ఇచ్చినట్లు తెలిపింది. వారికి లైసెన్సులను కూడా పునరుద్ధరించినట్లు నివేదిక తెలిపింది.

కాగా ఢిల్లీ ప్రభుత్వం 2021 నవంబరు 17న మద్యం పాలసీ తెచ్చింది. 2022 సెప్టెంబరు చివరిలో వెనక్కి తీసుకుంది. ఈ మధ్యలో మద్యం విధానంలో పలు అవకతవకలు జరిగాయని ఆప్‌నేతలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారంటూ ఆరోపణలు వచ్చాయి. ఎక్సైజ్‌పాలసీని సవరించేటపుడు సిసోడియా అక్రమాలకు పాల్పడ్డారనేది సిబిఐ ఇడిలు ఆరోపించాయి. లైసెన్స్ దారులకు అవసరమైన సాయంచేసి ప్రతిఫలంగా కొంతమొత్తాన్ని పొందినట్లు దర్యాప్తుసంస్థలు చెప్పాయి.

ఈ కుంభకోణంలో భాగంగా సిసోడియా ఢిల్లీమాజీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్ ఇతర ఆప్ నేతలను అధికారులు అరెస్టుచేసారు. కొంతకాలం క్రితం నేతలు బెయిల్‌పై విడుదలయ్యారు. ఇదిలా ఉండగా త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి ఐదున పోలింగ్ జరుగుతుండగా 8న ఫలితాలు వెలువడతాయి. ఈక్రమంలోనే కాగ్ నివేదికలోపేర్కొన్న అంశాలు ఇపుడు ఆప్ ప్రభుత్వానికి సంకట స్థితిని తెచ్చిపెట్టాయనడంలోసందేహంలేదు. ఎన్నికల్లో ఇపుడు కాంగ్రెస్, బిజెపిలు మద్యం పాలసీ, కాగ్ అంశాలనే ప్రధాన అస్త్రాలుగా మలుచుకోనున్నాయి.



## కార్చిచ్చులో బుగ్గిపాలయిన వెయ్యికోట్ల భవనం!

**లాస్ ఏంజెల్స్, జనవరి 11:** అమెరికాలోని లాస్‌ఏంజెల్స్ ప్రాంతంలో కార్చిచ్చు ఎన్నో ఇళ్లను బూడిదగా మార్చేసింది. ఈ విలయం పసిఫిక్ పాలిసేడ్స్ ప్రాంతంలో అత్యంత ఖరీదైన భవనాన్ని శిథిలంగా మార్చింది. ఆ మాన్షన్ విలువ సుమారు 125 మిలియన్ డాలర్లు ఉంటుంది. అంటే భారత కరెన్సీలో సుమారు 1077 కోట్లకుపైనే అని అంచనా. 18 పడకగదుల ఈ విలాస భవనం లుమినార్ టెక్నాలజీస్ సిఇఒ ఆస్టిన్‌రస్సెల్‌కు చెందినది. దీనిని అద్దెకు ఇస్తే రూ.3 కోట్లకుపైగానే వస్తోంది. సక్సెషన్ అనే టివి సిరీస్‌లో ఈ ఇల్లు కనిపిస్తుంది. దాంతోనే ఈ ఇల్లు అందరి దృష్టిని ఆకర్షించింది. కానీ ఇపుడు అబ్బురపరిచే ఫర్నిటచర్, సుందరమైన గార్డెన్స్ అన్నీ బూడిదగా మారిపోయాయి. అయితే ఈ ఇంటిగురించిన కథనాల్లో పూర్తిస్థాయి ధృవీకరణ లేదు. సిరిసంపదలతో తులతూగిన లాస్ ఏంజెల్స్ నగరం నేడు మరుభూమిని మరిపిస్తోంది. ఎగిసిపడుతున్న పొగ, మంటలు అంతరిక్షంలోని ఉపగ్రహాలకు కూడా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎటుచూసినా పూర్తిగా కాలిపోయి బూడిదగా మారిన గృహాలు దర్శనమిస్తున్నాయి. మరోవైపు ధనవంతులు, హాలివుడ్ స్టార్లు వదిలేసి వెళ్లిపోయిన ఇళ్లల్లో విలువైన వస్తువులను దొంగలు దోచుకుంటున్నారు. ఆస్తినష్టం సుమారు 150 బిలియన్ డాలర్లకు పెరగవచ్చని అక్యూవెదర్ అంచనావేసింది. అమెరికా బీమారంగంకూడా ఈకార్చిచ్చుకు కుదలయ్యే భయాలున్నాయి. జెపిమోర్గాన్, మార్నింగ్‌స్టార్ అంచనాలప్రకారం 20 బిలియన్ డాలర్లవరకూ బీమా సంస్థలకు నష్టం ఎదురవుతుందని వెల్లడించాయి. కాలిఫోర్నియాలోని అతిపెద్ద బీమాసంస్థ స్టేట్‌ఫామ్ కొన్ని నెలల కిందటే పాలిసాడ్స్‌లోని కొన్ని ప్రాంతాల్లోని ఇళ్లకు కార్చిచ్చు ముప్పు ఉందని గ్రహించి పాలసీలు ఇవ్వడం మానేసింది.



## ప్రధానిమోడీపై సంస్కృతంలో మహాకావ్యం

**గంజాం(ఒడిశా), జనవరి 11:** రాష్ట్రంలోని గంజాం జిల్లాకు చెందిన సంస్కృత పండితుడు సోమనాథ్ ప్రధాని నరేంద్రమోడీపై మహాకావ్యాన్ని రచించారు. ప్రస్తుతం ఆయన ఆంధ్రప్రదేశ్ తిరుపతిలోని జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. మోడీ జీవన ప్రయాణం, ఎదుర్కొన్న సవాళ్లు, ఆయన రాసిన రచనలను వివరిస్తూ 12 అధ్యాయాలు, 1200 శ్లోకాలతో నరేంద్ర ఆరోహణం పేరిట ఈ మహాకావ్యాన్ని రాసినట్లు సోమనాథ్ పేర్కొన్నారు. ఈగ్రంథ రచనకు ప్రతాప రుద్రీయం, కావ్య ప్రకాశం వంటిప్రాచీన సంస్కృత ఇతిహాసాల శైలిని అనుసరించానన్నారు. దీనిని రాయడానికి నాలుగేళ్లు పట్టిందని వివరించారు. గుజరాత్‌లోని వెరావల్‌లో జరిగిన యువజనోత్సవంలో ఈపుస్తకం ఆవిష్కరించినట్లు సోమనాథ్ అన్నారు. ఈ కావ్యాన్ని హిందీ, ఆంగ్లభాషల్లో అనువదించినట్లు చెప్పారు. సోమనాథ్ ఈ కావ్యంపై మాట్లాడుతూ ప్రధానిమోడీ జీవన విధానం రాజకీయ ప్రయాణం ఎల్లప్పుడూ చరిత్రలో నిలిచిపోతాయని అన్నారు.

# నీలిరంగులో సూర్యుడు!

## 200 యేళ్లక్రితం అలా కనిపించడంపై వీడిన రహస్యం

### భూమిపై భారీ అగ్నిపర్వతం బద్దలవడం వల్లేనని తేల్చిన శాస్త్రజ్ఞులు

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** ప్రస్తుతం సూర్యుడు ఏ రంగులో వుంటాడంటే అందరు చాలా సులభంగా సమాధానం చెబుతారు. సూర్యోదయం, సూర్యాస్తమయం వేళలో నారింజరంగు మధ్యాహ్నం వేళ తెల్లటి పాలరంగులో వుంటాడనేది అందరికి తెలిసిన విషయమే.



అయితే రెండు వందల సంవత్సరాల క్రితం సూర్యుడు కొంతకాలం పాటు నీలి రంగులో మారడంపై నెలకొన్న రహస్యాన్ని స్కాట్లాండ్‌లోని యూనివర్శిటీ ఆఫ్ సెయింట్ అండ్రూస్ సైంటిస్టులు రట్టు చేశారు. సూర్యుడు ఏమిటి నీలం రంగులో మారడం ఏమిటని అందరు ఆశ్చర్యపోవచ్చు. కానీ 1831లో ఇది జరిగిందని స్కాట్లాండ్‌లోని యూనివర్శిటీ ఆఫ్ సెయింట్ అండ్రూస్ సైంటిస్టులు ఆధారాలతో సహా రుజువు చేశారు. దీనికి సంబంధించి సూర్యుడు నీలి రంగులో మారితే ఎలా వుంటాడనే దానిపై ఒక ఫోటోను కూడా వారు విడుదల చేశారు. 1831 సంవత్సరంలో భూమిపై సంభవించిన భారీ అగ్ని పర్వత విస్ఫోటనం వల్ల ఎగసిపడిన సల్ఫర్ డయాక్సైడ్ భూవాతావరణంలోకి ప్రవేశించిందని, దీని కారణంగా గాలిలో ఇది భారీగా విస్తరించి మేటలు వేసిందని, ఈ కారణంగా దాదాపు భూమండలంలో అన్ని ప్రాంతాలలో కొంతకాలం పాటు సూర్య కిరణాలు నీలం రంగులో కనిపించాయని ఆ యూనివర్సిటీ సైంటిస్టులు తేల్చారు. అప్పట్లో అగ్ని పర్వతం బద్దలవడం వల్ల భూవాతావరణం చాలామేరకు చల్లబడిందని, ఇదే సమయంలో కొన్ని విచిత్రమైన మార్పులు చోటుచేసుకున్నాయని వారు తెలిపారు. దీని ప్రభావం వల్ల సూర్యుడి కాంతి భూవాసులకు నీలి రంగులో కొంత కాలం కనిపించిందని ప్రొసీడింగ్స్ ఆఫ్ ది నేషనల్ అకాడమి ఆఫ్ సైన్సెస్ అనేజర్నల్‌లో ఒక అధ్యయనం ప్రచురితమయ్యింది. స్కాట్లాండ్‌లోని యూనివర్శిటీ ఆఫ్ సెయింట్ అండ్రూస్ సైంటిస్టులు ఈ విషయాలను తమ పరిశోధనలో తేల్చారు. 1831 నాటి వాతావరణ రికార్డులను వారు విస్తృతంగా విశ్లేషించి ఈవిషయాలను ధృవీకరించారు. అగ్నిపర్వతంనుంచి, మంచు అంతర్భాగంనుంచి సేకరించిన బూడిదలను ల్యాబ్‌లో విశ్లేషించగా అసలువిషయం బయటపడిందని అధ్యయన రచయితలు చెబు తున్నారు. అప్పట్లో పేలిన అగ్ని పర్వతం రష్యా, జపాన్ మధ్యవున్న వివాదాస్పద భూభాగంలో గల సిముషీర్ ద్వీపంలోని జవారీట్స్కి పేరిట వుందని కూడా వారు నిర్ధారించారు. దీనికి సంబంధించిన రాతపూర్వక వివరాలను ఇంత వరకు ఏనాడు నమోదు చేదయలేదని వారు తేల్చారు. అప్పట్లో పేలిన అగ్ని పర్వతం జవారీట్స్కి సిముర్‌షీర్ ద్వీపంలో జనావాసం లేని ప్రాంతంలో వుండడం, ఆ ప్రాంతానికి చాలా దూరం వరకు జనసంచారం లేకపోవడంతో దీని గురించి అప్పట్లో ఎవరు పట్టించుకోలేదని సైంటిస్టులు తెలిపారు.

## నేను పోటీలో ఉంటే... ట్రంప్‌ను ఓడించేవాడినే!

### మీడియాతో బైడెన్ చిట్‌చాట్



**వాషింగ్టన్, జనవరి 11:** నేనుకానీ ఎన్నికల్లో పోటీచేసి ఉంటే ట్రంప్‌ను సులువుగా ఓడించేవాడినని ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో తిరిగి పోటీచేయకూడదనే నిర్ణయంపై విచారిస్తున్నారా ఆ చర్య ట్రంప్ మళ్లీ అధ్యక్షుడు కావడానికి సహాయపడిందని అనుకుంటున్నారా అని మీడియా ప్రశ్నలకు బైడెన్ స్పందిస్తూ తాను అలా అనుకోవడం లేదన్నారు. తాను ఎన్నికల బరిలోఉంటే ట్రంప్‌ను కచ్చితంగా ఓడించేవాడినని విశ్వాసం వ్యక్తంచేసారు. కమలా హ్యారిస్ ఎన్నికల్లో ట్రంప్‌ను ఓడించగలదని తాను భావించానని అందుకనే ఆమెకు మద్దతిచ్చానని అన్నారు. అందుకు అనుగుణంగానే కమల కూడా తీవ్రస్థాయిలో కృషిచేసారన్నారు. ఆమె ట్రంప్‌ను ఓడిస్తుందన్న నమ్మకంతోనే తాను పోటీనుంచి వైదొలిగినట్లు చెప్పారు. తొలుత అధ్యక్ష ఎన్నికల రేసులో నిలబడిన జోబైడెన్‌కు సొంతపార్టీనేతలనుంచే వ్యతిరేకత వచ్చింది. ఆరోగ్యసమస్యలతో అధ్యక్ష ఎన్నికల రేసునుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. డెమొక్రటిక్‌పార్టీ అభ్యర్థిగా కమలా హారిస్‌కు తన మద్దతును ప్రకటించారు. పదవులకంటే ప్రమాదంలో ఉన్న ప్రజాస్వామ్యాన్ని రక్షించడమే కీలకమని అందుకే పదవినుంచి దిగిపోవాలన్న తన నిర్ణయాన్ని అప్పట్లో బైడెన్ సమర్థించుకున్నారు. అమెరికా రాజకీయాల్లో స్పష్టమైన విభజన ఉందని దానికి స్వస్తి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

నియంత నిరంకుశులకంటే కూడా దేశం గొప్పదన్నారు. అమెరికాలో మెటా థర్డ్‌పార్టీ ఫ్యాక్ట్ చెకింగ్ కార్యక్రమాన్ని ఉపసంహరించుకోడాన్ని జోబైడెన్ తీవ్రంగా విమర్శించారు. ఈ చర్య సిగ్గుచేటని అన్నారు. లాస్‌ఏంజెల్స్ ప్రస్తుతపరిస్థితి యుద్ధభూమిలా మారిందని బైడెన్ అన్నారు. ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ సమర్థురాలంటూ ప్రశంసించారు. నవంబరు 5న జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌చేతిలో కమాలా ఓడిన సంగతి తెలిసిందే.



## బిజెపి సిఎం అభ్యర్థి బిదూరీయే!

### - కేజ్రివాల్ విమర్శ

**న్యూఢిల్లీ, జనవరి 11:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తున్న తరుణంలో ఆప్, బిజెపి ఒకదానిపై ఒకటి తీవ్రస్థాయిలో విమర్శలు చేసుకుంటున్నాయి. ఈక్రమంలో తనకు ఉన్న సమాచారంన రపకారం బిజెపి సిఎం అభ్యర్థి రమేశ్‌బిదూరి అని ఆమ్ ఆద్మీపార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. అంతకుముందు ఢిల్లీ సిఎం అతిశికూడా ఇవే వ్యాఖ్యలుచేయడం గమనార్హం. మాకున్న సమాచారం మేరకు రమేష్ బిదూరీయే బిజెపి తన సిఎం అభ్యర్థిగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. రెండు మూడు రోజుల్లో ప్రకటన వస్తుందని, సిఎం అభ్యర్థి అవుతున్నందుకు ఆయనకు శుభాకాంక్షలు.

దేశరాజధాని విషయంలో ఆయన విజన్ ఏంటో చెప్పాలి. బిజెపి తన అభ్యర్థిని ప్రకటించిన తర్వాత ఢిల్లీ అభివృద్ధి ఇతర అంశాలపై సిఎం అభ్యర్థులు చర్చల్లో పాల్గొనాలని కేజ్రివాల్‌సవాల్ విసిరారు. ఢిల్లీ సిఎం అతిశి లక్ష్యంగా బిదూరి ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలుచేసిన సంగతి తెలిసిందే. సిఎం అతిశి ఆమె తండ్రినే మార్చేసారని, గతంలో ఆమెకు ఒక ఇంటిపేరు ఉండగా ప్రస్తుతం మరోపేరు వినియోగిస్తున్నారని ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడిన అఫ్జల్‌గురుకు క్షమాబిక్ష ప్రసాదించాలని ఆమె తల్లితండ్రులు పిటిషన్‌కూడా దాఖలుచేసారంటూ ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక వాద్రాపైనా వివాదాస్పద వ్యాఖ్యలుచేసారు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత తన నియోజకవర్గంలోని రోడ్లన్నీ ప్రియాంక గాంధీ బుగ్గల్లా తీర్చిదిద్దుతామని అన్నారు. దీనితో కాంగ్రెస్ నాయకులు మొత్తం ఆయనపై మండిపడ్డారు. తనపై చేసిన వ్యాఖ్యలకు ఢిల్లీ సీఎం అతిశి నిప్పులు చెరిగారు. ఓట్లకోసం ఎంతకైనా దిగజారుతారని ఆమె రమేష్‌ను విమర్శలతో చీల్చిచెండాడారు.

## భారత్‌ను దెబ్బతీసేందుకు పాక్ కొత్త వ్యూహం!

### సరిహద్దు వెంబడి యాంటీ పర్సనల్ మైన్స్ ఏర్పాటు



**శ్రీనగర్, జనవరి 11:** యావత్ ప్రపంచం అభివృద్ధివైపు పరుగుతీస్తున్నా.. పాకిస్థాన్ ప్రవర్తనలో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదు. అభివృద్ధిని పక్కనబెట్టి.. భారత్‌ను ఎలా దెబ్బ తీయాలా? అని అవకాశం కోసం ఎదురుచూస్తోంది. సమయం దొరికినప్పుడల్లా సరిహద్దుల్లో ఉద్రిక్తతలు సృష్టించడమే పనిగా పెట్టుకున్న పాక్.. తాజాగా భారత్, పిఒకె సరిహద్దు నియంత్రణ రేఖ (ఎల్‌ఒసి) వెంబడి రక్షణ సామర్థ్యాన్ని అనూహ్యంగా పెంచుతోంది. కంచె వెంబడి పెద్దసంఖ్యలో యాంటీ పర్సనల్ మైన్స్ ఏర్పాటు చేయడంతోపాటు స్పెషల్‌సర్వీస్ గ్రూప్ కమాండోలు, మాక్ ఫైరింగ్ యూనిట్లను సిద్ధం చేసినట్లు ఇంటెలిజెన్స్ వర్గాల సమాచారం.

**యాక్షన్‌లోకి మళ్లీ హిజ్బుల్!**

నియంత్రణ రేఖ వెంబడి ఓ పక్క సైనిక బలగాలను బలోపేతం చేసుకుంటున్న పాకిస్థాన్.. స్థానిక ఉగ్రవాద సంస్థలను కూడా యాక్టివేట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో భారత సైనిక వాహనాలే లక్ష్యంగా జరిగిన దాడుల్లో హిజ్బుల్ ఉగ్రవాదుల ప్రమేయం ఉన్నట్లు భారత రక్షణ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. మందుపాతరలు పెట్టి సైనిక వాహనాలను పేల్చేయడం. వారు అప్రమత్తయ్యేలోపే మాటువేసి వారిపై కాల్పులు జరపడం హిజ్బుల్ వ్యూహంలోభాగం. ఈతరహా ఘటనలు జమ్మూకాశ్మీర్‌లో ఇటీవలకాలంలో ఎక్కువవు తున్నాయి. దీన్నిబట్టి కొన్నాళ్లుగా స్తబ్దుగాఉన్న హిజ్బుల్ ముజాహిదీన్ తన కార్యకలాపాలను మళ్లీ ప్రారంభించినట్లు తెలుస్తోంది. దీని వెనక పాక్‌హస్తం ఉందన్నవిషయం బహిరంగ రహస్యం.

**వ్యూహం మార్చిన పాకిస్థాన్**

సైన్యంతో భారత్‌ను ఎదుర్కొనే సత్తాలేని పాకిస్థాన్.. దొంగదెబ్బ తీయాలని ప్రయత్నిస్తోంది. నేరుగా యుద్ధానికి దిగకుండా ఉగ్రవాదులను పావులుగా వాడుకుంటోంది. వారికి ఆశ్రయం కల్పిస్తూ మారణహోమాలకు పురిగొల్పుతోంది. ఒకవేళ భారత్ ఎదురు తిరిగితే.. పాకిస్థాన్‌పై దాడికి పాల్పడుతోందంటూ అంతర్జాతీయ వేదికలపై భారత్‌నుదోషిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తోంది. ఈ వ్యూహంలో భాగంగానే.. తెహ్రీక్ ఇ తాలిబన్ పాకిస్థాన్, హిజ్బుల్ తదితర ఉగ్రనాగులకు పాలుపోసి పెంచుతోంది. కశ్మీర్ లోయలోఉండే స్థానిక ఉగ్రవాదులనే తమకు అనుకూలంగా మార్చుకుంటూ భారత్‌పై దాడులకు సిద్ధం చేస్తోంది.

## ఎమ్మెల్యే అనుమానాస్పద మృతి



**లూథియానా,జనవరి 11:** పంజాబ్‌లోని లూదియానా వెస్ట్ నియోజకవర్గ ఎమ్మెల్యే గురుప్రీత గోగీ(58) అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. అధికారులు తెలిపిన వివరాలప్రకారం ఎమ్మెల్యే గోగీకి శుక్రవారం అర్ధరాత్రి బుల్లెట్ గాయాలయ్యాయి. ఆసుపత్రికి తరలించేలోపే ఆయన ప్రాణాలు కోల్పోయారు. ఆయన తలలో రెండు బుల్లెట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రమాదవశాత్తూ తుపాకీ పేలినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నట్లు డిసిపి కుల్దీప్‌సింగ్‌చాహల్‌పేర్కొన్నారు. 2022లో ఆప్ పార్టీలోచేరిన గోగీ లూథియానా నియోకవర్గం నుంచి రెండుసార్లు గెలిచారు. గోగీ మృతిపై కుటుంబసభ్యుల వివరాలు భిన్నంగా ఉన్నాయి. ఆయన కుటుంబసభ్యులు మాత్రం ఎవ్వరూ కాల్చలేదని, ఆటైమ్‌లో ఆయన గదిలో ఒంటరిగానే ఉన్నారని, అదిప్రనమాదవశాత్తూ జరిగిన సంఘటన కావచ్చని చెపుతున్నారు. తుపాకీని గురుప్రీత్ శుభ్రంచేస్తుండగా ప్రమాదవశాత్తూ పేలి బుల్లెట్ గాయం అయిందని పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు. శవపరీక్ష నివేదిక వచ్చాక ఘటనపై మరింత స్పష్టత రావొచ్చని అధికారులు చెపుతున్నారు. కాగా ఎన్నికల్లో లూదియానా వెస్ట్‌లో ఆయన మాజీ మంత్రి భరత్ భూషణ్ ఆషూని ఓడించారు.

# ఇది డెమోక్రాట్ల 'నీచమైన ఆట'

## హష్‌మనీ కేసులో బేషరతు విడుదల అమలుపై ట్రంప్



**వాషింగ్టన్, జనవరి 11:** హష్‌మనీ వ్యవహారంలో అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు న్యూయార్క్ జడ్జి బేషరతు విడుదలను అమలు చేస్తూ తీర్పు ఇచ్చిన విషయం విదితమే. తాజాగా ఈ తీర్పుపై ట్రంప్ స్పందించారు. ఇది డెమోక్రాట్ల 'నీచమైన ఆట' అని ఆయన పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా ఆయన ఓ పోస్టు చేశారు. 'నాకు బేషరతు విడుదలను ఇచ్చారు. ఇలాంటి కేసు ముందెన్నడూ లేదని లీగల్ స్కాలర్లు, నిపుణులు చెబుతున్నారు. ఈ స్కామ్ మొత్తం కొట్టివేయడానికి అర్హమైనది. ఈ బూకటపు కేసుపై మేము అప్పీల్ చేస్తాం.

అంతేకాక, ఒకప్పటి మన గొప్ప న్యాయవ్యవస్థపై అమెరికన్లు పెట్టుకున్న నమ్మకాన్ని పునరుద్ధరిస్తాం' అని ట్రంప్ రాసుకొచ్చారు.

హష్‌మనీ కేసులో ట్రంప్ ఇప్పటికే దోషిగా తేలారు. అయితే.. గత నవంబరులోనే న్యూయార్క్ కోర్టు ఆయనకు శిక్ష ఖరారు చేయాల్సి ఉంది.

అదే సమయంలో అమెరికా నూతన అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికయ్యారు. దాంతో తాను క్రిమినల్ విచారణ ఎదుర్కోకుండా రక్షణ ఉంటుందని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ ట్రంప్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కోర్టు తొలుత శిక్షను నిరవధికంగా వాయిదా వేయగా.. అనంతరం రక్షణ కల్పించే అవకాశాలు లేవని తేల్చింది.

ఈ క్రమంలోనే శుక్రవారం న్యూయార్క్ జడ్జి తీర్పు వెలువరించారు. దోషిగానే నిర్ధారిస్తూ ఎలాంటి శిక్ష, జరిమానా లేకుండా బేషరతు విడుదలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో దోషిగా నిర్ధారణ అయిన తొలి అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ నిలవనున్నారు. జనవరి 20న ఆయన నూతన అధ్యక్షుడిగా బాధ్యతలను స్వీకరించనున్న విషయం తెలిసిందే.

**ఏమిటీ హష్‌మనీ కేసు..?**

శృంగార తార స్టార్మీ డానియల్స్‌తో ట్రంప్ గతంలో ఏకాంతంగా గడిపారనే ఆరోపణలు ఉన్నాయి. 2016 అధ్యక్ష ఎన్నికల సమయంలో దీనిపై ఆమె నోరు విప్పకుండా ఉండేందుకు ట్రంప్ తన న్యాయవాది ద్వారా 1.30 లక్షల డాలర్ల హష్‌మనీని ఇప్పించారన్నది ఆరోపణ. ప్రచార కార్యక్రమాల కోసం అందిన విరాళాల నుంచే ఆ మొత్తాన్ని ఖర్చు చేశారని, అందుకోసం రికార్డులన్నింటినీ తారుమారు చేశారన్నది ప్రధాన అభియోగం.

ఇలా మొత్తం 34 అంశాల్లో ఆయనపై నేరారోపణలు నమోదయ్యాయి. ఆరు వారాల విచారణ తర్వాత ట్రంప్‌పై మోపిన అభియోలన్నీ నిజమేనని 12 మంది జడ్జిలతో కూడా ధర్మాసనం ఏకాభిప్రాయంతో ఆ మధ్య తీర్పు వెలువరించింది.

ట్రంప్‌తో ఏకాంతంగా గడిపిన మాట వాస్తవమేనని స్టార్మీ డానియల్స్ స్వయంగా కోర్టులో వాంగ్మూలం ఇచ్చారు. ఆమెతో సహా మొత్తం 22 మంది సాక్షులను విచారించిన న్యాయస్థానం.. శిక్షను వెలువరించింది.

## తమిళనాడు అభివృద్ధిపై ఓర్వలేని గవర్నర్

### సిఎం స్టాలిన్ రుసరుసలు



**చెన్నై, జనవరి 11:** డిఎంకె నాయకత్వంలోని తమిళనాడు ప్రభుత్వం గవర్నర్ ఆర్‌ఎన్ రవికి మధ్య దూరం పెరుగుతోంది. మరోసారి గవర్నర్‌పై ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర అభివృద్ధినిచూసి ఆయన జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగిన అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలుచేసారు. గవర్నర్ అసెంబ్లీకి వచ్చినా ప్రసంగించకుండానే మధ్యలో వెళ్లిపోయారు. ఆయన తీరు చిన్నపిల్లల చేష్టల మాదిరిగా ఉందని రాజ్యాంగం ప్రకారం గవర్నర్ బాధ్యతలు నిర్వర్తించలేకపోయారని తమిళనాడు అభివృద్ధిని చూసి ఆయన జీర్ణించుకోలేక పోతున్నారని సిఎం తీవ్ర విమర్శలుచేసారు. ఇటీవల రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల ప్రారంభోత్సవం సందర్భంగా జాతీయ గీతాన్ని ఆరోపిస్తూ గవర్నర్ ఆర్‌ఎన్‌రవి ప్రసంగం చేయకుండానే వెళ్లిపోయారు. రాజ్యాంగం జాతీయ గీతానికి మరోసారి అవమానం జరిగిందని, జాతీయ గీతాన్ని గౌరవించడం రాజ్యాంగం ప్రకారం మన ప్రాథమిక విధి అని అసెంబ్లీలో చోటుచేసుకున్న పరిణామాలు ఎమర్జెన్సీ రోజులను తలపిస్తున్నాయంటూ ఇటీవలే ఎక్స్‌లో పోస్టుకూడాచేసారు. ఈ పరిణామాలతో అధికార డిఎంకె ప్రభుత్వానికి గవర్నర్‌కు మధ్య మరోసారి విభేదాలు ఏర్పడ్డాయి. రాష్ట్రప్రజలను ప్రభుత్వాన్ని ఆయన ఎప్పుడూ అవమానిస్తు న్నారని ఆరోపించిన సిఎం స్టాలిన్ గవర్నర్ చర్యపై మరోసారి విమర్శలుచేసారు.

# నిస్తేజమైన మనసుకు పుస్తకంతో ఉపశమనం

## విజయవాడ బుక్‌ఫెయిర్‌లో పుస్తకాలు కొనుగోలు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



**విజయవాడ జనవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి:** పుస్తకం మనస్సు నిస్తేజంగా మారిన తరుణంలో ఉపశమనంగా నిలుస్తోందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. పుస్తకాన్ని చదవడం, విషయ సారంశంపై ఆలోచన చేయడం మంచి మనస్సు మంచి వ్యాయమాన్ని అందిస్తాయన్నారు. ఒకానొక క్షణంలో పుస్తకం ఇచ్చే సమాచారం సామాజిక జాగృతి దిశలో నడిపిస్తుందన్నారు. పవన్ కల్యాణ్‌కి పుస్తకాలంటే అమితమైన ప్రేమ. పుస్తక ప్రియులైన పవన్ కల్యాణ్ విజయవాడ బుక్ ఫెయిర్ ను శనివారం ఉదయం సందర్శించారు. దాదాపు రెండున్నర గంటలపాటు పలు పుస్తక కేంద్రాలకు వెళ్ళి పుస్తకాలు కొనుగోలు చేశారు. ప్రతి స్టాలక్షలో పుస్తకాలను పరిశీలించారు. తెలుగు, హిందీ, ఇంగ్లీషు పుస్తకాలు కొనుగోలు చేశారు. తెలుగు సాహిత్యానికి సంబంధించి పలు పుస్తకాలు పరిశీలించారు. ప్రముఖ రచయితల నుంచి యువ రచయితల వరకూ పలువురి రచనలను కొనుగోలు చేశారు. అదే విధంగా ప్రాచీన సాహిత్యంపై వెలువరించిన విశ్లేషణలు, పరిశీలన పుస్తకాలను ఎంచుకున్నారు. వీటిలో అనువాద సాహిత్య పుస్తకాలు, నిఘంటువులు , ఆధ్యాత్మిక సంబంధిత రచనలు పరిశీలించి కొనుగోలు చేశారు. ఈసందర్భంగా తనకు ఎంతో నచ్చిన మ్యాన్స్ సెర్చ్ ఫర్ మీనింగ్ పుస్తకం చూసి ఎంతో సంతోషించారు. డా.విక్టర్ ఈ ఫ్రాంకిల్ రాసిన ఈ పుస్తకం చదివితే నిరాశానిస్పృహలు అధిగమించి ఆశావాద భావన కలుగుతుందని చెప్పారు. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో నాజీల నిర్బంధాల్లో ఉన్న ఫ్రాంకిల్ ఎలా భవిష్యత్ జీవితాన్ని నిలుపుకున్నాడో ఆ రచన తెలుపుతుందని చెబుతూ బహుమతిగా ఇవ్వడానికి ఉంటాయని ఎక్కువ సంఖ్యల్లో ఈ పుస్తకాలు కొనుగోలు చేశారు. అదే విధంగా భారతీయ చట్టాలు, చరిత్ర, రాజకీయ , పబ్లిక్ పాలసీ, శాస్త్ర సాంకేతిక, వ్యవసాయ, వృక్ష, పర్యావరణ సంబంధిత పుస్తకాలపై ప్రత్యేక ఆసక్తి చేపారు. ఉప ముఖ్యమంత్రి వెంట విజయవాడ నగర కమిషనర్ రాజశేఖర్‌బాబు, బుక్ ఫెయిర్ నిర్వాహకులు ఎమెస్కో విజయ్‌కుమార్ టి.మనోహరనాయుడు, లక్ష్మయ్య, బాబ్జీ. జి. విజయకుమార్ తదితరులు ఉన్నారు.



## శ్రీకాళహస్తిలో సంక్రాంతి సంబరాలు: వస్త్ర దుకాణాలు కిట కిట

**శ్రీకాళహస్తి, జనవరి 11 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు నిరుపేదల జీవితాల్లో సంక్రాంతిని సంతరిస్తుంది. కూటమి ప్రభుత్వం అందిస్తున్న పెంచిన పెన్షన్ నిరుపేదలకు పండగ సంబరాలకు ఊతం ఇస్తోంది. దాంతో నిరుపేదల్లో కొనుగోలు శక్తిని పెంచుతుంది. ఈ ఏడాది సంక్రాంతి వ్యాపారాలు శనివారం వరకు వెల వెల బోయినా మధ్యాహ్నం నుంచి ఒక్కసారిగా పట్టణంలోని రెండు మాల్స్ ఆఫర్స్ తో అదుర్స్ కల్గిస్తుంది. దాంతో వందలాది బట్టల షాపుల్లో గతంలో ఇసుకేస్తేరాలనంత రద్దీ ఉండేది. అయితే ఈ యేడాది మాల్ ఏర్పాటుతో దుకాణాలు వెల వెలబోతున్నాయి. పట్టణంలో రోజు రోజుకు బట్టల షాపుల సంఖ్య పెరుగుతుంది. అయినా రద్దీ తగ్గటం లేదు.

శనివారం పట్టణంలోని నె హ్రూవీధి, పాత నెల్లూరు బస్టాండు, ఆర్‌టిసి సర్కిల్ వద్ద జనం గుంపులు, గుంపులుగా కనబడ్డారు. అయితే కిరాణ షాపులు మాత్రం సాదాసీదాగా కనబడింది.



స్వామి అమ్మవార్లకు పూజాదికాలు నిర్వహిస్తున్న దృశ్యం

## వేదోక్తంగా ప్రారంభమైన ఆర్ద్రోత్సవాలు

### నేడు శివకామసుందరి, నటరాజస్వామివార్ల దివ్య కల్యాణోత్సవం, రేపు ఉత్తర ద్వార దర్శనం

**ఇంద్రకీలాద్రి, జనవరి 11, ప్రభాతవార్త :** దుర్గమ్మ ఆలయంలో శనివారం వేదోక్తంగా ఆర్ద్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. విఘ్నేశ్వర పూజ జరిపారు. అనంతరం శివకామ సుందరి సమేత నటరా జ స్వామివార్లకు మంగళస్నానాలు నిర్వహించి, నూతన వధూవరులుగా అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు, ప్రధాన అర్చకులు, వేదపండితులు, వైదిక సిబ్బంది, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈనెల 13వ తేదీ వరకు ఆర్ద్రోత్సవాలు నిర్వహిస్తామని ఇఒ కె రామచంద్రమోహన్ వెల్లడించారు. 12వ తేదీన లింగోద్భవ కాలంలో రాత్రి 9.30కు మహాన్యాసం, అభిషేకాది సేవలు, నిర్వహిస్తామన్నారు.

రాత్రి 7గంటలు శ్రీ శివకామసుందరి శ్రీ నటరాజస్వామివార్ల దివ్య కళ్యాణోత్సవం నిర్వహిస్తామన్నారు. రాత్రి 11గంటలకు ఆర్ద్రోత్సవం (అభిషేకం, అన్నాభిషేకం) జరుగుతాయన్నారు. ఈనెల 13న ఉత్తర ద్వార దర్శనం, సాయంత్రం ఉత్సవర్లకు నగరోత్సవం నిర్వహిస్తామన్నారు. 12వ తేదీన జరిగే కళ్యాణోత్సవంలో భక్తులు రు.1,116ల టికెట్టు పొంది పాల్గొనవచ్చన్నారు.

## సంస్కృతాంధ్ర పండితుడు కాశీవిశ్వేశ్వర శర్మ శివైక్యం

**అనంతపురం, జనవరి 11 ప్రభాతవార్త బ్యూరో:** తెలుగు సంస్కృత భాషల్లో పండితుడైన డాక్టర్ కలవకొలను కాశీ విశ్వేశ్వర శర్మ శనివారం శివైక్యం చెందారు. అనంతపురంలోని కెఎస్ఎస్ప్రభుత్వ బాలికల డిగ్రీ కళాశాలలో సంస్కృత భాష అతిథి ఉపన్యాసకులుగా ఆయన పని చేస్తున్నారు. గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో 1967 ఫిబ్రవరి 2న శర్మ జన్మించారు. ఎంఏ (తెలుగు), ఎంఏ (సంస్కృతం) పూర్తి చేశారు. సుందరకాండ అనే అంశంపై తెలుగులో పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారి పురాణం ప్రాజెక్టుతో ఆయనకు అనుబంధం ఉంది. అష్టాదశ పురాణాల తెలుగు అనువాద కార్యక్రమంలో కీలక భూమిక పోషించారు. ఇందులో భాగంగా బ్రహ్మాండ పురాణం, స్కంద పురాణం, శివపురాణంలో 3200 శ్లోకాలను సంస్కృతం నుంచి తెలుగులోకి అనువదించారు. అనంతపురంలోని శ్రీవాణి డిగ్రీ కాలేజీలో, సాయి విజ్ఞాన్ జూనియర్ కాలేజీ, పాఠశాలలో సంస్కృతం బోధిస్తున్నారు. దూర విద్య ద్వారా సంస్కృత తరగతులను నిర్వహిస్తున్నారు. అలాగే శ్రీకృష్ణదేవరాయ ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కాలేజీ, ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ, ఎస్‌వి డిగ్రీ కాలేజీలలో సంస్కృత ఉపన్యాసకులుగా పని చేశారు. సంస్కృత భారతి అనంతపురం జిల్లా కార్యదర్శిగా, పత్రాలను సంస్కృత శిక్షకులుగా వ్యవహరించారు. బిఎస్‌సి మొదటి సంవత్సరం విద్యార్థులకు సంస్కృతం చంద్రమా, సంస్కృత ప్రశ్నోత్తర రూపకర్తగా వ్యవహరించారు. కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం నవ సంస్కృత అధ్యయన కేంద్రంలో కేంద్రాధికారిగా పనిచేశారు. డాక్టర్ కలవకోలను కాశీ విశ్వేవ్వర శర్మ శివైక్యం చెందడం పట్ల తెలుగు భాషా వికాస ఉద్యమం జిల్లా సంయోజకులు, ఆకాశవాణి సీనియర్ వ్యాఖ్యత డాక్టర్ జాగర్లపూడి శ్యాంసుందర శాస్త్రి సంతాపం వ్యక్తం చేశారు.

## గ్రామవార్డు సచివాలయాలను రేషనలైజ్ చేసిన సిఎం చంద్రబాబుకు ధన్యవాదాలు



గ్రామవార్డు సచివాలయ ఉద్యోగులనుద్దేశించి ప్రసంగిస్తున్న డా కొండారెడ్డి నరహరి వరప్రసాద్

**విజయవాడ, జనవరి 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలో 15004 గ్రామ వార్డు సచివాలయాలుండగా, 1,27,175మంది ఉద్యోగులున్నారని, వారికి గత ప్రభుత్వం రెండు సంవత్సరాల ప్రొబిషన్ తరువాత రెగ్యులర్ చేస్తామని , ప్రొహిబిషన్ తరువాత రెగ్యులర్ పేస్కేల్ కల్పిస్తామని చెప్పి, 9నెలలు ఆలస్యంగా ప్రొబిషన్ చేసి రావాల్సిన ఎరియర్స్ ఇవ్వకుండా మోసగించారని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు డా కొండారెడ్డి నరహరి వరప్రసాద్ ఆరోపించారు. శనివారం విజయవాడలో జరిగిన రాష్ట్ర గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎన్‌డిఏ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రామ వార్డు సచివాలయాలను రేషనలైజ్ చేయాలన్న ఆలోచన గ్రామ వార్డు సచివాలయాలకు ఒక తీపి కబురని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లు గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల పక్షాన ఉన్నారన్నారు. సంఘ రాష్ట్రాధ్యక్షులు గునిపె రాజేష్ ప్రసంగిస్తూ గ్రామవార్డు సచివాలయ వ్యవస్థలో మొత్తం 22 డిపార్టుమెంట్లున్నాయని, ఉద్యోగంలో చేరి ఐదు సంవత్స రాలు పూర్తయినా గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా పదోన్నతులు పొందలేదని, వెంటనే పదోన్నతులు కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదరి శ్రీరామ అజయ్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని, కూటమి ప్రభుత్వంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు మెరుగైన భవిష్యత్తు వుంటుందని కోరు కుంటున్నామన్నారు. రాష్ట్ర కోశాధికారి బెల్లంకొండ పాండురంగా మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న సర్వేలు, లైన్‌డిపార్ట్‌మెంట్ విధులు ఒకే సమయంలో నిర్వహించడంతో సచివాలయ ఉద్యోగులు మానసిక వత్తిడికి గురవుతున్నారని, అందువల్ల సింగిల్‌లైన్ మానిటరింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కడల బాలాజి, అసోసియేటివ్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయగాంధి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాడుగుల రాజేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మూడు కేటగిరీలుగా సచివాలయాల విభజన

## గ్రామ, వార్డు సచివాలయాల్లో నిర్మాణాత్మక మార్పులు



శనివారం అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న సీఎం చంద్రబాబు

**విజయవాడ, జనవరి 11,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ,వార్డు సచివాలయాల్లో నిర్మాణాత్మక మార్పులు తీసుకుని వస్తున్నట్లు ఏపీ చంద్ర బాబునాయుడు స్పష్టం చేసారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల రేషనలైజేషన్ ద్వారా వారి నుంచి మంచి సేవలు పొందేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. కొన్ని చోట్ల ఎక్కువగా, కొన్ని చోట్ల తక్కువగా గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఉన్నారు. రేషనలైజేషన్ ద్వారా వీటిని సరిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహిస్తున్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం 11,162 గ్రామ సచివాలయాలు, 3,842 వార్డు సచివాలయాలు ఉన్నాయి. వీటిలో 1,27,175 మంది పని చేస్తున్నారు. ప్రతి సచివాలయంలో 10 మంది ఉద్యోగులు ఉండేలా ఈ విభాగాన్ని డిజైన్ చేయగా చాలా ప్రాంతాల్లో తక్కువ మంది సిబ్బందితో కార్యకలాపాలు నడిపిస్తున్నారు. కొన్నిచోట్ల 4 నుంచి ఆరుగురితో సచివాలయాలు పని చేస్తున్నాయి. రేషనలైజేషన్‌లో భాగంగా మల్టీ పర్పస్ ఫంక్షనరీస్, టెక్నికల్ ఫంక్షనరీస్‌గా వీరిని విభజించాలనేది ప్రతిపాదన. మల్టీపర్పస్ ఫంక్షనరీస్ విభాగంలోకి విలేజ్ సెక్రటేరియట్ పరిధిలోని పంచాయతీ సెక్రటరీ, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, గ్రామ మహిళా పోలీస్ వస్తారు. అలాగే వార్డు సెక్రటేరియట్‌లో వార్డు అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ, వార్డు ఎడ్యుకేషన్ అండ్ డాటా ప్రాసెసింగ్ సెక్రటరీ, వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సెక్రటరీ, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శి వస్తారు. టెక్నికల్ ఫంక్షనరీస్ విభాగంలోకి గ్రామ సచివాలయం పరిధిలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, ఎఎన్ఎం, సర్వే అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, అగ్రికల్చర్ సెక్రటరీ, వెటర్నరీ సెక్రటరీ, ఎనర్జీ అసిస్టెంట్ ఉంటారు. టెక్నికల్ ఫంక్షనరీస్ విభాగంలో వార్డు సచివాలయంలో వార్డు రెవెన్యూ సెక్రటరీ, వార్డు హెల్త్ సెక్రటరీ, వార్డు ప్లానింగ్ సెక్రటరీ, వార్డు ఎమినిటీస్ సెక్రటరీ, వార్డ్ శానిటేషన్ సెక్రటరీ, వార్డు ఎనర్జీ సెక్రటరీ వస్తారు. 2500 మంది లోపు జనాభాకు ఇద్దరు మల్టీ పర్పస్ ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి ఆరుగురు ఉంటారు. 2500 నుంచి 3500 మంది జనాభాకు ముగ్గురు మల్టీ పర్పస్ ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి ఏడుగురు ఉంటారు. 3501 నుంచి ఆపై జనాభాకు నలుగురు మల్టీ పర్పస్ ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి ఎనిమిది మంది ఉంటారు. ఈ విధంగా రేషనలైజేషన్ చేస్తే 2500లోపు జనాభా కలిగిన ప్రాంతంలో ఆరుగురు సిబ్బందితో 3,562 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి. 2500 నుంచి 3500 మంది జనాభా కలిగిన ప్రాంతంలో ఏడుగురు సిబ్బందితో 5,388 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి. 3500 పైగా జనాభా కలిగిన ప్రాంతంలో 8 మంది సిబ్బందితో 6054 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి. మొత్తం 15,004 గ్రామ వార్డు సచివాలయాలు ఉంటాయి. ఈ అంశాలను సమీక్షలో అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ ఒకరిని ఆస్పిరేషనల్ సెక్రటరీగా నియమించాలని సూచించారు. వీరి ద్వారా ఎఐ, డ్రోన్ వంటి కొత్త టెక్నాలజీని గ్రామాల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. అదే విధంగా ప్రతి ఇంటినీ జియో ట్యాగింగ్ చెయ్యాలని సూచించారు. కనీసం 2500 జనాభాకు లేదా 5 కి.మీ పరిధిలో ఒక సెక్రటేరియట్ ఉండాలని సిఎం సూచించారు. ఏజెన్సీలలో అవసరం అయితే అదనంగా సచివాలయాలు పెంచాలని సూచించారు. గతంలో ప్రతిపాదించిన విధానం ప్రకారం మొత్తం 1,61,000 సచివాలయ ఉద్యోగులు ఉండాలి. కానీ ప్రస్తుతం 1,27,000 మంది మాత్రమే పనిచేస్తున్నారు. అయితే ప్రస్తుతం కొత్తవిధానం వల్ల తక్కువ సంఖ్యతో ఎక్కువ సేవలు పొందే అవకాశం ఉంది. ఉన్నవారిని సమర్థవంతంగా ఉపయోగించుకోవడం ద్వారా మెరుగైన సేవలు అందించనున్నారు. కొత్త విధానం అమలు పరిస్తే 15 వేల మంది సెక్రటేరియట్ స్టాఫ్ అదనంగా ఉంటారు. వీళ్లలో సాంకేతికంగా అవగాహన ఉన్న వారిని శిక్షణ ఇచ్చి యాస్పిరేషనల్ సెక్రటరీగా నియమించాలని సీఎం సూచించారు. అదే విధంగా ప్రజల సమాచారం పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.

సమాచారం లేని ప్రజలకు సంబంధించి పూర్తి వివరాలు తీసుకునే పక్రియను ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని ఆదేశించారు. జనవరి 20, 2025 నాటికి గృహాలన్నీ జియోట్యాగింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. సచివాలయాల ద్వారా జారీ చేసే సర్టిఫికెట్లపై ముఖ్యమంత్రి ఫోటోలు ముద్రించవద్దని సీఎం స్పషమైన ఆదేశాలు ఇచ్చారు. సర్టిఫికెట్లపై ప్రభుత్వ లోగో మాత్రమే ఉండాలని సీఎం ఆదేశించారు. పిల్లలందరికీ ఆధార్ జారీ ప్రక్రియ ఫిబ్ర వరి 15, 2025 నాటికి పూర్తి చెయ్యాలన్నారు. రాష్ట్రంలో వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్న వ్యక్తుల గురించి సర్వే చేయాలని సూచించారు.



వరదలకు ధ్వంసమైన హైదరాబాద్-విజయవాడ హైవే పాలేటి బ్రిడ్జిపై వాహనాల రాకపోకలను పునఃప్రారంభిస్తున్న జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్

## పాలేటి బ్రిడ్జిపై వాహనాల రాకపోకల పునరుద్ధరణ

**జగ్గయ్యపేట, జనవరి 11, ప్రభాతవార్త :** గత యేడాది సంభవించిన భారీ వర్షాలు, వరదల కారణంగా ధ్వంసమైన హైదరాబాద్-విజయవాడ హైవే (ఎన్‌హెచ్-65) గరికపాడు పాలేటి బ్రిడ్జిపై వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం గరికపాడు పాలేటి బ్రిడ్జిలు రెండింటిలో ఒకటి వరద తాకిడికి గురై ధ్వంసం కాగా కొన్ని నెలల కాలంగా హైవే అథార్టీ జిఎంఆర్ సంస్థ బ్రిడ్జి నిర్మాణ పనులను ఎట్టకేలకు పూర్తిచేసింది. దీంతో జగ్గయ్యపేట ఎంఎల్ఏ, ఏపి పిఏసి సభ్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) బ్రిడ్జిపై వాహనాల రాకపోకలను పునఃప్రారంభించారు. బ్రిడ్జి నిర్మాణ పనులను చాలా ఆలస్యంగా నిర్వహించటం వలన ఈప్రాంతంలో ప్రతి వారంలో ఒక ప్రమాదం సంభవించటం, ప్రయాణీకులు మృతి చెందుతుండటంతో ఈప్రాంతవాసులు మీడియాతోపాటు సామాజిక మాధ్యమాల్లో తీవ్ర విమర్శలు చేయటంతో యుద్ధప్రాతిపదికన బ్రిడ్జి మరమ్మతు పనులు పూర్తిచేశారు. సంక్రాంతి పండుగకు ముందే ఈ రహదారిని పునరుద్ధరించటంతో ఈ జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనదారులకు వెసులుబాటు కలిగింది.

## వైభవంగా ముక్కోటి కొరాయి వేడుకలు

**జగ్గయ్యపేట, జనవరి 11, ప్రభాతవార్త :** ప్రతి సంవత్సరం 24 ఏకాదశులు వస్తుండగా సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశిని వైకుంఠ ఏకాదశి, ముక్కోటి ఏకాదశి అని వ్యవహరిస్తారనే విషయం పాఠకులకు విదితమే. సూర్యుడు ధనుస్సులో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణ వరకు జరిగే మార్గం మధ్య ముక్కోటి ఏకాదశి వస్తుంది. శ్రీమహావిష్ణువు గరుడ వాహనారూఢుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానిక దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడని హైందవ సంస్కృతిలోని ఒక పెద్ద పండుగ కావటం విశేషం. జగ్గయ్యపేట ప్రాంతంలోని బంగారం కొట్ల కూడలిలో పలు దేవాలయాల నుండి పలు రథాలపై బయలు దేరిన ఉత్సవ మూర్తులు కొరాయి ఉత్సవంలో భాగంగా భక్తులకు దివ్యదర్శనమిస్తారు. ఈ కార్యక్రమం ప్రతి ఏడాది జగ్గయ్యపేట పట్టణంలోని బంగారం కొట్ల కూడలిలో అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఈవేడుకలో జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ మున్సిపల్ చైర్మన్లు శ్రీరాం బదరినారాయణ, శ్రీరాం సుబ్బారావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. కాగా జగ్గయ్యపేట పట్టణంలోని శ్రీరంగనాయస్వామి, శ్రీవరదరాజస్వామి, ధనశైల శ్రీరామాలయం, స్వయంభూ శ్రీవేంకటేశ్వరస్వామి, సీతారామపురం శేషాచల శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీచెన్నకేశవస్వామి, శ్రీవేణుగోపాల స్వామి దేవస్థానాలతోపాటు జగ్గయ్యపేట మండలం బలుసుపాడు శ్రీగురుధామ్ ధర్మక్షేత్రంలో కూడా శుక్రవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. శ్రీగురుధామ్ వ్యవస్థాపకులు, డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం ఇంటర్నేషనల్ పురస్కార గ్రహీత, ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురు దంపతుల ఆధ్వర్యంలో శ్రీశివానందగురు కల్చరల్-ఎడ్యుకేషనల్ ట్రస్టు ప్రతినిధులు వేడుకలను నిర్వహించారు.

# అల్లు అర్జున్‌కు భారీ ఊరట

### సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన
### ఆదివారం పోలీసుస్టేషన్‌కు హాజరుపై
### అర్జున్‌కు మినహాయింపు
### విదేశాలకు వెళ్లేందుకు అనుమతి



**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన సంధ్య థియే టర్ తొక్కిసలాట ఘటనలో నిందితుడుగా వున్న టాలీవుడ్ హీరో అల్లు అర్జున్‌కు నా ంపల్లి కోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసులో రెగ్యులర్ బెయిల్ పొందిన అల్లు అర్జున్ ప్రతీ ఆదివారం చిక్కడపల్లి పోలీసు స్టేషన్‌కు హాజరు కావడంతో పాటు సంతక చేయాలని ఇంతకు ముందు నాంపల్లి కోర్టు ఆదేశించడం తెలిసిందే. కాగా ఈ ఆదేశాల నుంచి అల్లు అర్జున్‌కు శనివారం నాడు కోర్టు మినహాయింపునిచ్చింది. ప్ర తీ ఆదివారం చిక్కడపల్లి పోలీసు స్టేషన్‌కు హాజరు కావడం భద్రతా కారణాల రీత్యా కష్టంగా వుందని, ఇదే సమయంలో షూటింగ్ నిమిత్తం విదేశాకు వెళ్లాల్సి వుందని, ఇందుకు కూడా అనుమతించాలని అల్లు అర్జున్ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం నాడు నాంపల్లి కోర్టులో విచారణ జరిగింది. దీనిపై విచారించిన నాంపల్లి కోర్టు ఇకముందు ప్రతీ ఆదివారం చిక్కడపల్లి పోలీసు స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేదని, కేవలం భద్రతా కారణాలతోనే అల్లు అర్జున్‌కు ఆదివారం నాడు పోలీసు స్టేషన్‌కు వెళ్లే విషయంలో మినహాయింపు ఇచ్చినట్లు కోర్టు పేర్కొంది. అయితే పోలీసుల విచారణకు సహ కరించాలని, ఆయ నను ఎప్పుడైనా విచారించాలని పోలీ సులు భావిస్తే ముందుగా నోటీ సులు ఇచ్చి విచారణ జరపవచ్చని పోలీ సులకు నాంపల్లి కోర్టు ఆదేశించింది. ఇదే సమయంలో అల్లు అర్జున్ విదేశాలకు వెళ్లేందుకు ఇప్పటి వరకు వున్న ఆంక్షలను రద్దు చేసిన నాంపల్లి కోర్టు ఆయన షూటింగ్‌ల కోసం విదేశాలకు వెళ్లేందుకు అనుమతిచ్చింది. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ ఇప్పటి వరకు నాలుగుసార్లు పోలీసుల విచారణకు హాజరయ్యారు. ఈ కేసులో మొత్తం 18 మంది నిందితులను పోలీసులు ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. ఇందులో అల్లు అర్జున్ ఎ11 గా వుండడం తెలిసిందే. నిందితుల్లో అల్లు అర్జున్ సహా పది మందిని పోలీసులు అరెస్టు చేయగా మిగతా వారు అజ్ఞాతంలో వుండి ముందస్తు బెయిల్ పొందారు. ఇక అరెస్టయిన వారు కూడా బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ కేసులో ప్రత్యక్ష సాక్షుల విచారణను పూర్తి చేసిన పోలీసులు కేసు దర్యాప్తును కూడా దాదాపు పూర్తి చేశారు. దీనిపై త్వరలో కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేయనున్నారు.

## తెలంగాణలో ఉజాల పథకం కింద 28.75లక్షల ఎల్ఇడి బల్బుల పంపిణీ

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉజాల పథకం కింద 28.75లక్షల ఎల్ఈడి బల్బులను పంపిణీ చేసినట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. ఉజాల పథకం కింద 28.75లక్షల పంపిణీతో 3.75 లక్షల మెగావాట్ల విద్యుత్ ఆదా అయిందన్నారు. అదేవిధంగా రూ.149కోట్లరూపాయలు ఆదాఅయిందని, అదేవిదంగా 3,02,436టన్నుల కార్బన్‌డైయాకైడ్ తగ్గిందన్నారు. అదేవిధంగా తెలంగాణలో గ్రీనరీతో పాటు మరింత ఇంధన ఉత్పత్తి సామర్థ్యం మెరుగుపడనుందన్నారు. అదేవిధంగా హైదరాబాద్ నగరంలో 11.90లక్షల ఎల్ఈడి బల్బులను అందించినట్లు తెలిపారు.

## తెలంగాణలో త్వరలో ఐఎఎస్‌ల బదలీ!

### ముఖ్య శాఖల అధికారుల మార్పు
### రెండు రోజుల్లో ఉత్తర్వులు

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భారీస్థాయిలో ఐఎఎస్, ఐపీఎస్‌లను బదిలీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్టు తెలిసింది. ఒకటి, రెండు రోజుల్లో ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నదని సచివాలయ వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు కసరత్తు తుది దశకు చేరినట్టు తెలిపాయి. ముఖ్యశాఖల ఉన్నతాధికారులను సైతం మార్చే యోచనలో ప్రభుత్వం ఉన్నదని, ఆశించిన స్థాయిలో పనితీరు లేకపోవడంతోనే పలువురుని బదిలీ చేయడం ద్వారా మార్పునకు సిద్ధమైట్టు సమాచారం. కొన్ని జిల్లాల కలెక్టర్లు సహా సీనియర్ అధికారులను బదిలీ చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. వాస్తవానికి గతంలోనే పలుమార్లు ఐఎఎస్ అధికారుల బదిలీ జరిగింది.

# బొడ్డేటి నాయుడుబాబు కుటుంబానికి చింతకాయల విజయ్ పరామర్శ





అనకాపల్లి/నర్సీపట్నం, జనవరి 11, ప్రభాతవార్త

తిరుపతి ఘటనలో మృతి చెందిన బొడ్డేటి నాయుడుబాబు కుటుంబాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల విజయ్ శనివారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ఓదార్పు చెబుతూ, వారికి అండగా మిగతా 8లో


## ఫీజు రియంబర్స్మెంట్ పై
# విద్యార్థులకు శుభవార్త

విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త:

కంసమామ మోసం చేసి పోతే మన చంద్రన్న న్యాయం చేస్తున్నారు. జగన్ రెడ్డి ఫీజు బకాయిలు పెట్టి లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడారు. ఆయన పెట్టిన బకాయిలు ప్రజా ప్రభుత్వం తీర్చాలని రోడ్డెక్కిన ఘనత కూడా ఆయనకే దక్కింది. గత పాలకులు చేసిన పాపాలకు విద్యార్థులు బలి కాకూడదని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు తాను తాను విద్యాశాఖా మంత్రి అయిన వెంటనే కాలేజీ యాజమాన్యాలతో మిగతా 8లో



# రాంబిల్లిలో సోలార్ ప్యానల్స్
# తయారీ ప్రాజెక్టు




# నీతి ఆయోగ్ చీఫ్‌ను సత్కరించిన విఎంఆర్డిఏ చైర్మన్




# విశాఖలో గోల్ఫ్ అభివృద్ధికి ప్రభుత్వ సహకారం ఎమ్మెల్యే గంటా



విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త

విశాఖలో గోల్ఫ్ క్లబ్ కార్యకలాపాలు విస్తృతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ లో జాతీయ స్థాయి సన్ ఇంటర్నేషనల్, వైజాగ్ విస్టా లేడీస్ గోల్ఫ్ కప్ 2025 పోటీలను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ విస్తరణకు అవసరమైన భూమిని 201419లో తాను మంత్రిగా ఉన్నప్పుడు కేటాయించామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఆ ప్రతిపాదనకు వెంటనే ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. అంతర్జాతీయ గోల్ఫ్ క్లబ్ ఉంటేనే విశాఖకు వస్తామని బహుళ జాతి సంస్థల ఉన్నతోద్యోగులు అనేకమంది స్పష్టంగా చెప్పేవారని, ప్రపంచ వ్యాప్తంగా గోల్ఫ్ కు అంతటి ప్రాధాన్యముందని చెప్పారు. గమ్య నగరి విశాఖను ఆర్థిక రాజధానిగా, టూరిజం హబ్ గా అభివృద్ధి చెయ్యడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ దిశగా ప్రణాళికలు రూపొందిస్తుందని వెల్లడించారు. దేశ వ్యాప్తంగా మిగతా 8లో

## ఉపమాక వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న
# వైకాపా కేంద్ర నాయకులు కేకే రాజు




# విశాఖపట్నం పోర్టుని సందర్శించిన ఐపిఎస్ ట్రైనీలు



విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త

ఐఏఎస్ ట్రైనీ అధికారుల బృందం తమ వింటర్ స్టడీ టూర్‌లో భాగంగా విశాఖపట్నం పోర్టు అథారిటీ (వీపీఏ)ని శనివారం సందర్శించింది. పోర్ట్ ఉన్నతాధికారులు, ట్రైనీ అధికారులకు ఆత్మీయ స్వాగతం పలికారు. పోర్ట్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను వారు ట్రైనీ అధికారులకు వివరించారు. మౌలిక వసతులు మరియు కార్గో హ్యాండ్లింగ్ సామర్థం, ఆధునీకరణ, మెకనైజేషన్ ప్రాజెక్టులు, కవర్డ్ స్టోరేజ్ సౌకర్యాలకల్పన వంటి అంశాలను ట్రైనీ బృందానికి పోర్ట్ అధికారులు వివరించారు.

## భోగాపురం ఎయిర్ పోర్టుకు మళ్లీ
# 500 ఎకరాల కేటాయింపులకు మంత్రుల కమిటీ



విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త

భోగాపురం ఎయిర్పోర్ట్ కు ఆనుకొని ప్రపంచ స్థాయి ఏవియేషన్ ఏర్పాటు చేయడానికి అవసరమైన 500 ఎకరాలను కేటాయించాలని ఏర్పోర్ట్ నిర్మాణ సంస్థ నుంచి వచ్చిన అభ్యర్ధనను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలనకు తీసుకుంది. దీనికి సంబంధించి ఆర్ధిక మంత్రి అధ్యక్షతన మంత్రుల కమిటీ ఏర్పాటు చేసింది. ఈ భూ కేటాయింపు పై అధ్యయనం చేసి ప్రభుత్వానికి మంత్రుల కమిటీ నివేదిక ఇవ్వనుంది. గతంలో భోగాపురం విమానాశ్రయానికి ఆర్ఎఫ్‌పీలో 2,703.26 ఎకరాలను ప్రతిపాదించగా, గత జగన్ సర్కార్ 500 ఎకరాలు తగ్గించి 2,203.26 ఎకరాలను కేటాయించింది. ఈ నేపథ్యంలో ఎయిర్ పోర్టుకు ఆనుకుని ఉన్న 500 ఎకరాలు కేటాయిస్తే ప్రపంచ స్థాయి ఏవియేషన్ హాబ్ ను అభివృద్ధి చేస్తామని, దాన్నో పట్టణంలా అభివృద్ధి చేస్తామంటూ భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణ సంస్థ జీఎంఆర్, మిగతా 8లో

# గోవింద నామస్మరణతో మారుమ్రోగిన ఉపమాక వెంకన్న ఆలయం..

(నక్కపల్లి, ప్రభాతవార్త)

ముక్కోటిఏకాదశి సందర్భంగా శుక్రవారంఉపమాక వేంకటేశ్వరస్వామి ఆలయం భక్తులతో పోటెత్తింది. గరుడాద్రిపై వెలసినస్వామి వారిని ముక్తిమార్గం (వైకుంఠద్వారం)ద్వారా దర్శించుకునేందుకు భక్తకోటి తరలివచ్చింది. ముక్కోటి ఏకాదశి సందర్భంగా తెల్లవారు జామున 3 గంటలకు గరుడాద్రిపై వెలసిన మూలవిరాటకు ప్రదానార్చకులు గొట్టు ముక్కల పరప్రసాద్, ఆర్చకులు సంకర్షణపల్లి కష్ణమాచార్యులు, ఆధ్వర్యంలో తొలి అభిషేకం నిర్వహించారు. ఆర్చన నిత్యపూజాకార్యక్రమాలు బాల భోగనివేదన, పుణ్యాహవచనం, సాతుర్రై వంటి కార్యక్రమాల అనంతరం సామాన్యభక్తులకు ఉత్తర ద్వారదర్శనం కల్పించారు. ఏడాదికొకమారు ముక్కోటి మిగతా 8లో



## తరలివచ్చిన వచ్చిన భక్తులు... విశేష అలంకరణతో రంగనాథ స్వామి...

## కైలాసగిరిపై. వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్
# ప్రణవ్ గోపాల్ ఆకస్మిక తనిఖీలు



# బొడ్డేటి నాయుడుబాబు కుటుంబానికి చింతకాయల విజయ్ పరామర్శ

7వ పేజీ తరువాయి..

నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆ కుటుంబానికి ధైర్యంగా నిలిచి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ప్రభుత్వం, టీడీపీ, టీటీడీ సహకారంతో నాయుడుబాబు కుటుంబానికి ఆర్థిక, ఉపాధి కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ నాయుడుబాబు లేని లోటు వారి కుటుంబానికి తీరనిదని, అయితే పార్టీ తరపున వారికి పూర్తి అండగా ఉంటామని తెలిపారు. నాయుడుబాబు తెలుగుదేశం పార్టీలో కీలక కార్యకర్తగా ఉండి అనేక సేవలు అందించారని గుర్తుచేశారు. తిరుపతి ఘటనలో నాయుడుబాబు ప్రాణాలు కోల్పోవడం చాలా దురదృష్టకరమని అన్నారు. కుటుంబానికి రూ. 25 లక్షల నష్టపరిహారం ప్రభుత్వంనుంచి అందిస్తామని, అదనంగా తెలుగుదేశం పార్టీ తరపున రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు, రాజుల నాయుడు, రెడ్డప్పల నాయుడు, బొడ్డేపల్లి టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నీతి ఆయోగ్ చీఫ్‌ను సత్కరించిన విఎంఆర్డిఏ చైర్మన్

విశాఖపట్నం, జనవరి 11 , ప్రభాతవార్త

గత 3 రోజులుగా నీతిఆయోగ్ ప్రగతి చోదకాల పై జరుగుతున్న సమావేశాలలో పర్యాటక రంగానికి చెందిన సమావేశానికి శనివారం హాజరైన నీతి ఆయోగ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.వి ఆర్ సుబ్రహ్మణ్యంని విఎంఆర్డిఏ చైర్మన్ గోపాల్ మర్యాదపూర్వకముగా కలిసారు. ఆయనకు దుశ్శాలువా కప్పి సత్కరించి, జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యమంలో మెట్రోపాలిటన్ కమీషనర్ విశ్వనాథన్, సంయుక్త కమీషనర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాంబిల్లిలో సోలార్ ప్యానల్స్

విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలో భారీ ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రముఖ కంపెనీలు క్యూ కడుతున్నాయి. ఇప్పటికే నక్కపల్లి, పూడిమడక తదితర ప్రాంతాలలో లక్ష 85 వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టులకు ఇటీవల ప్రధాని శంకుస్థాపన చేసిన సంగతి కూడా తెలిసిందే. ఈ క్రమంలోనే మరో భారీ పరిశ్రమ ఎలమంచిలి నియోజకవర్గంలోని రాంబిల్లి ప్రాంతంలో ఏర్పాటు చేయడానికి రంగం సిద్ధమవుతోంది. రాంబిల్లిలో సోలార్ పవర్ ప్యానల్స్, బ్యాటరీల తయారీ ప్రాజెక్టు ఏర్పాటు చేయడానికి రిలయన్స్ కంపెనీ ఆసక్తి చూపింది. సుమారు 1500 ఎకరాల్లో ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తోంది. వినేపద్యంలో రిలయన్స్ అధినేత అనిల్ అంబానీ శనివారం రాంబిల్లి ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అని లంబానికి ఘనంగా స్వాగతం పలికి పరిశ్రమ ఏర్పాటుకు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. చానల్స్ తయారీ తర్వాత వాటిని వివిధ ప్రాంతాలకు తరలించడానికి అవసరమైన రవాణా సౌకర్యాలు, నీటి లభ్యత తదితర అంశాల గురించి అనిల్ అంబానీ సుదర్శన్ విజయ్ కుమార్ ని అడిగి తెలుసుకున్నారు.

# గోవింద నామస్మరణతో మారుమ్రోగిన ఉపమాక వెంకన్న ఆలయం..

7వ పేజీ తరువాయి..

ఏకాదశిపర్వదినాన స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు వివిధ ప్రాంతాలనుంచి వేలాది మంది భక్తులు తరలి వచ్చారు. రాష్ట్రంలో అన్నవరం, సింహాచలం, భద్రాచలం తదితర ప్రముఖ ఆలయాల్లో ముక్కోటి ఏకాదశినాడే వైకుంఠ ద్వార దర్శనం ఉంటుంది. ఉపమాకలో మాత్రం నిత్యం ఉత్తర ద్వార దర్శనం ఉంటుంది. ఆరోశతాబ్దానికి చెందిన ఈ ఆలయంలో తిరుపతి మాదిరిగానే ఇక్కడ కూడా పూజలు జరుగుతుంటాయి. తెల్లవారు జామున మూడుగంటలనుంచే మెట్లమార్గం ద్వారా గరుడాద్రి పర్వతంపై వెలసిన మూలవిరాట్ సన్నిధికి చేరుకున్నారు. ఈ ఏడాది బేడామండపం దక్షిణ దిశగా ఉన్న శ్రీవారి పోటు వద్ద ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసి ఉత్తర దిక్కుగా స్వామివారి ఉత్సవమూర్తు లను ఉంచి భక్తులకు దర్శనం కల్పించారు. దీంతో భక్తులు గర్భాలయంలో ఉన్న వేణుగోపాల స్వామిని దర్శించుకుని బయటకు వచ్చి వేంకటేశ్వర స్వామివారిని ఉత్తర ముఖంగా దర్శించుకున్నారు. కొండపైకి వెళ్లలేని వారికి స్వామివారిని ఉత్తర ద్వారం ద్వారా సంకల్పించిన దేవస్థానం వారిని భక్తులు అబినందించారు. ఈనేపద్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్య కలగకుండా ! టీటీడీ బారీ ఏర్పాట్లు చేసింది. ప్రధాన రాజగోపురం ఎదురుగా ఉన్న అభిలాండం నుంచే ప్రత్యేకంగా క్యూలైన్లు షెడ్లు ఏర్పాటు చేసారు. ఆలయంలో బేడామండపం. కళ్యాణమంపాల చుట్టు షామియానాలు, పెంటార్లు ఏర్పాటు చేయడంతో ఎటువంటి ఇబ్బందులు పడకుండా భక్తులు క్యూలైన్లో వెళ్లి, స్వామివారిని దర్శించుకున్నారు. నిజకుమారస్వామి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసారు. సాయంత్రం రాజాదిరాజ పుణ్యకోటి తదితర ఎనిమిది అలంకరణలో, ఎనిమిది వాహనాల్లో స్వామివారి తిరువీధి సేవలు నిర్వహించారు. భక్తులకు ఉచితంగా ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఉపమాక ప్రాంత భక్తులు వాహన సేవల్లో పాల్గొన్నారు.

## ఉపమాక వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న..

నక్కపల్లి, ప్రభాతవార్త

ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర నాయకులు కేకే రాజు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ మేరకు ఆలయం చుట్టు ప్రదక్షిణ చేసిన ఆయన ఆలయ చరిత్రను ప్రధాన పూజారి గొట్టుముక్కల ప్రసాదాచార్యులు వివరించారు. అనంతరం గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని కేకే రాజు ఈ సందర్భంగా అన్నారు. ఆయనతోపాటు ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇందుకూరు సుధారాజు దర్శించుకున్న వారిలో ఉన్నారు

## ఫీజు రియంబర్స్మెంట్ పై ..

7వ పేజీ తరువాయి..

చర్చలు జరిపి సర్టిఫికెట్లు ఇచ్చే ఏర్పాట్లు చేసాం. దశల వారీగా ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లిస్తాం అని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఈ రోజు రూ.788 కోట్లు చెల్లించాలని నిర్ణయం తీసుకున్నాం. పండుగ వేళ విద్యార్థులకు తీపి కబురు అందించిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబుకి లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# విశాఖలో గోల్ఫ్ అభివృద్ధికి ప్రభుత్వ సహకారం ఎమ్మెల్యే గంటా

7వ పేజీ తరువాయి..

వఈ పోటీల్లో పాల్గొంటున్న మహిళల సంఖ్య భవిష్యత్ లో మరింత పెరగాలని ఆకాంక్షించారు. సన్ ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ సీఎండీ జాస్తి శ్రీకాంత్ మాట్లాడుతూ జాతీయ స్థాయి మహిళ గోల్ఫ్ పోటీలను ప్రోత్సహించడానికి అయిదేళ్ల పాటు ఈ పోటీల స్పాన్సర్ షిప్ కు ముందుకు వచ్చామని తెలిపారు. ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ గౌరవ కార్యదర్శి ఎం.ఎస్.ఎన్. రాజు, మహిళ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ హేమ యడవల్లి తదితరులు పాల్గొన్నారు.

## భోగాపురం ఎయిర్ పోర్టుకు మళ్లీ ..

7వ పేజీ తరువాయి..

విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు లిమిటెడ్ (జీవీఐఏఎల్) ప్రభుత్వానికి తాజాగా విజ్ఞప్తి చేసింది. దీనిపై స్పందించిన ప్రభుత్వం ముగ్గురు మంత్రులతో కమిటీని నియమించింది. ఆర్థిక మంత్రి అధ్యక్షుడుగా, మౌలిక వసతుల శాఖ మంత్రి, పరిశ్రమల శాఖ మంత్రి సభ్యులుగా కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీ అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదక సమర్పించనుంది.

## కైలాసగిరిపై. వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్..

విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త:

పర్యటకరంగంలో విశాఖకే మణిహారంగా నిలిచిన కైలాసగిరి పర్యాటక ప్రాంతంలో వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ శనివారం ఉదయం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కైలాసగిరి పై ఉన్న సందర్శకులు, పర్యాటకులతో మాట్లాడి అక్కడ కల్పించాల్సిన వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని, సందర్శకుల సూచనల మేరకు పారిశుద్ధం మెరుగ్గా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. సందర్శకుల సౌలభ్యం కోసం ఇటీవల ఏర్పాటు చేసిన బ్యాటరీ కార్ల నిర్వాహకులు వి ఎం ఆర్ డి ఏ నిర్దేశించిన ధరల కంటే ఎక్కువ వసూలు చేస్తున్నందుకు వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. వ్యాపారులు ఎవరైనా నిర్దేశించిన రుసుములకంటే ఎక్కువ వసూలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ పర్యటనలో భాగంగా కైలాసగిరి సందర్శనకు వచ్చిన ఆశ్రమం చిన్నారులతో ఆయన కొంత సేపు ముచ్చటించారు. కొంత మంది చిన్నారులను తన సొంత ఖర్చుతో సర్క్యులర్ రైల్ లో తీసుకువెళ్ళారు. దీంతో చిన్నారులు సంతోషించి చైర్పర్సన్ ఎం వి ప్రణవ్ గోపాల్ కు ధన్యవాదాలు చెప్పారు. ఈ క్షేత్ర స్థాయి పర్యటనలో ఆయనతో పాటు జాయింట్ కమిషనర్ కె రమేష్ ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## మద్దిగ్రామంలో కబడ్డీ టోర్నమెంట్‌ను ప్రారంభించిన తెలుగు టైటాన్స్ సి.ఈ.ఒ.త్రినాధరెడ్డి




పద్మనాభం, జనవరి 11, ప్రభాతవార్త

మండలంలో మద్దిగ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భం గా మూడు రోజులు పాటు ఎంపీపి కె.రాంబాబు, గ్రామ సర్పంచ్ బి.సన్యాసమ్మ, సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వ హించనున్న కబడ్డీ టోర్నమెంట్‌ను శనివారం తెలుగు టైటాన్స్ సీ.ఈ.ఒ.త్రినాధరెడ్డి ప్రారంభించారు. ఆయనతో పాటు ఎంపీపీ రాంబాబు, సి.ఐ.శ్రీధర్, ఎస్.ఐ.సరేష,మండల వైసీపీ యూత్ అధ్యక్షుడు బి.సత్యనారాయణలు టోర్నమెంట్ కు హాజరైన కబడ్డీ జట్లును పరిచయం చేసు కున్నారు. క్రీడాకారులలు నిభందనలను అతిక్రమించకూడదని వారు సూచించారు. ముందుగా ఎస్. కోట, సారిక జట్లు తలపడ్డాయి. టోర్నమెంట్ నిర్వాహకులను అభినందించారు. అలాగే సీ.ఈ.ఒ. త్రినాధరెడ్డిని వారు దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుగత ఎర్రినాయుడు, మాజీ ఎంపీటీసీ బుగత శ్రీను,కనకల ప్రకాష్ పాల్గొన్నారు.

## ఏనుగులపాలెం వద్ద బస్సు ప్రమాదంలో మృతి చెందిన ఇంటర్ విద్యార్థిని

పద్మనాభం, జనవరి 11, ప్రభాతవార్త



మండలంలో ఏనుగులపాలెం గ్రామం వద్ద బస్సు ప్రమాదంలో ఇంటర్ విద్యార్థిని శనివారం మృతిచెందినట్లు పద్మనాభం సి.ఐ. సి.హెచ్.శ్రీధర్ చెప్పారు.ఈ సంఘటనపై ఆయన అందించిన వివరాలు ప్రకారం ఆనందపురం మండలం కుసులవాడ పంచాయతీ పరిధిలో ఉన్న గొల్లలపాలెం గ్రామానికి చెందిన కొంద్రు భరణి తగరపువలస బాసర కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతుంది. అయితే ఏనుగులపాలెం గ్రామం వద్ద భరణీ కళాశాల బస్సు ఎక్కుతుండగా జారిపడడంతో తలకు బలమైన గాయాలు తగిలాయని ఆయన చెప్పారు. దీంతో గాయాలు పాలైనా భరణిని ఆసుపత్రికి తరలించిన సమయంలో మార్గ మధ్యలో మృతిచెందింది.విషయం తెలిసిన తండ్రి అప్పారావు చెల్లుల్లు,తమ్ముడు బందువులు ఆసుపత్రికి చేరుకొని కన్నీరుమున్నీరయ్యారు.

## పేకాట కోడిపందాలకు అనుమతులు లేవు

ఆనందపురం, జనవరి 11, ప్రభాతవార్త

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చాలామంది పేకాట, కోడిపందాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిసిందని ఎవరికి ఎటువంటి అనుమతులు లేవని అనందపురం సీఐ చింతా వాసునాయుడు స్పష్టం చేశారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. నిబంధనలను అతిక్రమించి ఎవరైనా పేకాట, కోడిపందాలు ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మేరకు పోలీస్ ఉన్నతాధికారులు సమకూర్చిన డ్రోన్‌లతో ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. శనివారం అనుమానం ఉన్న గ్రామాలలో పర్యటించి డ్రోన్లను ఎగరవేసి పరిశీలించమన్నారు. డ్రోన్లతో నిఘా పెట్టడం వలన పేకాట, కోడిపందాలు ఆడుతూ పరారైన వారిని డ్రోన్ లు గుర్తిస్తాయని వివరించారు. దీంతో ఎవరూ తప్పించుకోవడానికి ఆస్కారం ఉండదన్నారు. అలాంటి వారిని గుర్తించి అరెస్టు చేస్తామన్నారు. ప్రజలు ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా సంక్రాంతి పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవడానికి సహకరించాలని సిఐ వాసునాయుడు ఈ సందర్భంగా కోరారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధం అవగాహనపై జీవీఎంసీ విస్తృత ప్రచారం

విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త

మహా విశాఖ నగర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ దిశగా జీవీఎంసీ ఈ ఏడాది జనవరి 1వ తేదీ నుండి మహా విశాఖ నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను నిషేధించి, అమలు చేస్తూ అవగాహన కొరకై ప్రచారం చేస్తున్నట్లు జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ తెలిపారు. ప్రజలకు,ఉత్పత్తి, సరఫరా, వ్యాపార, వినియోగదారులకు ఇప్పటికే అవగాహన కల్పించడమైనదని, ఆ దిశగా "సే నో టు ప్లాస్టిక్ " క్యూ ఆర్ కోడ్ ద్వారా సమాచారం కలిగిన 27 వేల స్టిక్కర్లను వ్యాపార, వాణిజ్య సముదాయాల వద్ద ప్రజా ప్రతినిధులు, ఎస్‌హెచ్‌జి మహిళా సంఘాలు, వ్యాపారులు, 578 సచివాలయాల వార్డు కార్యదర్శులు,జీవీఎంసీ సిబ్బంది సుమారు 30 వేల మంది ఒక రోజులోనే స్టిక్కర్లను అతికించే కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్‌తో సహా పాల్గొని విస్తృత ప్రచారాన్ని చేయడమైనదని తెలిపారు.కమిషనర్ మాట్లాడుతూ "సే నో టు ప్లాస్టిక్"స్టిక్కర్లను అతికించే కార్యక్రమంలో పాల్గొన్న జీవీఎంసీ సిబ్బందికి జూమ్ యాప్ ద్వారా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా ఉపయోగించుకునే ప్రత్యామ్నాయ వస్తువులు, నియమ నిబంధనలు,వాటి వివరాలను స్టిక్కర్ల క్యూఆర్ కోడ్‌లో పొందుపరచడమైనదని ప్రతి వ్యాపార సంస్థకు ప్రత్యేకించి తెలియపరచాలని ఆదేశిస్తూ అవగాహన కల్పించామన్నారు. సే నోటు ప్లాస్టిక్ స్టిక్కర్లలో క్యూఆర్ కోడ్ ద్వారా పొందుపరిచిన సమా చారాన్ని నగర ప్రజలందరూ తెలుసుకునేందుకు జీవీఎంసీ వెబ్సైట్ నందు కూడా పొందుపరుస్తున్నామన్నారు.

# ప్రధాని మోదీ ఉక్కు పరిరక్షణపై స్పష్టమైన ప్రకటన చేయకపోవడం దుర్మార్గం




గాజువాక,జనవరి 11,ప్రభాతవార్త

భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 8న పాల్గొన్న విశాఖ పర్యటనలో ఉక్కును ప్రభుత్వ రంగంలో కొన సాగిస్తామని స్పష్టమైన ప్రకటన చేయక పోవడం దుర్మార్గమని ఏ.ఐ.టి యూసి జాతీయ ఉపాధ్యక్షులు డి. ఆదినారాయణ ధ్వజమెత్తారు. గాజువాక నియోజక వర్గ సిపిఐ సమితి ఆధ్వర్యంలో పెదగంట్యాడ కూడలిలో శనివారం బారీ ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహిం చారు. తొలుత పెద గంట్యాడ పోతిన సన్యాసి రావు భవన్ వద్ద నుంచి పెద గంట్యాడ కూడలి వరకు సిపిఐ శ్రేణులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం నిరసన ప్రదర్శన నుద్దేశించి ఆదినారాయణ మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని సుమారు నాలుగేళ్లుగా కార్మిక వర్గం ఆందోళన చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వంలో చలనం లేకపోవడం బాధాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఉక్కు యాజమాన్యం అనాలోచిత నిర్ణయాల వల్ల గత నాలుగు నెలలుగా ఉక్కు ఉద్యో గులకు జీతాలు చెల్లించడం లేదని అన్నారు. తక్షణమే ఉక్కు యాజమాన్యం ఉద్యోగులకు పెండింగ్ జీతాలను చెల్లించాలని డిమాండ్ చేసారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక కార్మిక వర్గంపై దాడి పెరిగిందన్నారు. ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేయడంలో భాగమే విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ అని అన్నారు. ఈ నిరసన ప్రదర్శనలో సిపిఐ నాయకులు కసిరెడ్డి సత్యనారాయణ, జె.రామకృష్ణ, జి. ఆనంద్, కె.అచ్యుతరావు, యెల్లెటి శ్రీనివాస్, తాండ్ర కనకరాజు, కె.రాజబాబు, పి.దుర్గారావు, కె. పోతయ, పల్లెటి పోలయ్య, ఏ.మసేన్‌రావు, మహిళా సమాఖ్య నేతలు కె.వనజాక్షి, పి.పద్మ పాల్గొన్నారు.

## అందరినీ ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్



అనందపురం, జనవరి 11, ప్రభాతవార్త

మండలంలోని గుడిలోవ విజ్ఞాన విహార్ వార్షికోత్సవం సందర్భంగా శనివారం విద్యార్థులచే ఏర్పాటుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్ అందరినీ ఎంతగానో ఆకట్టుకుంది. విద్యార్థులలో దాగి ఉండే శాస్త్ర, సాంకేతికత సృజ నాత్మకత శక్తులను వెలికి తీసే నైపుణ్యాలు ప్రదర్శనలో ఉంచారు. శాస్త్ర పరి శోధనా రంగంలో భారతీయుల కృషిని నమూనాల రూపంలో కళ్ల ముందు ఆవిష్కరించిన కళాకృతులు అందరిని అబ్బురపరిచాయి. అయోధ్యలోని బాల రాముని ఆలయం నమూనా దాని నిర్మాణ శైలి, విజయవాడ అమరావతి బౌద్ధ స్తూపం వాఙ్మయం, చారిత్రక అంశాలు, ఆంగ్లం, హిందీ, సంస్కృతం బాషల సంభాషణ నమూనాలు వ్యాకరణ చరిత్రలు నమూనాలు అందరిని ఆలోచింపజేసాయి. ధ్వని వేగం కన్నా 9 రెట్లు వేగంతో దుసుకెల్లే క్షిపణి, మానవ రహిత డ్రోన్, ప్లాస్టిక్‌ను కరిగిం చుకోగల ఎంజాయ్ సామర్థ్యం గల జీవరాసులు, ఇతిహాస పురాణ స్త్రీల వేషధారణ, విభిన్న రీతులలో చిత్రీకరించిన కళాకృతులు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఏయూ ప్రొఫెసర్ ఆచార్య గిరిజా శంకర్ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మక శక్తులతో పాటు కష్టపడే తత్వం, నిజాయితీ చిన్ననాటి నుంచే అభివృద్ధి కావాలన్నారు. పివి నారాయణరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రఘు ఇంజినీరింగ్ కళాశాల డీన్ సతీష్ రామ్ చౌదరి, పాఠశాల సెక్రెటరీ సుబ్రహ్మణ్యం, విద్యా భారతి అఖిల భారత అధ్యక్షులు, డైరెక్టర్ దూసి రామకృష్ణారావు పాల్గొన్నారు.

## మినీ గోకిలంలతో -పశు సంరక్షణ

మాకవరపాలెం జనవరి 11 ప్రభాతవార్త

రైతులకు మినీ గోకులాలు( పశువుల షెడ్లు) మంజూరు చేయడం వలన పశువుల సంరక్షణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మండల టిడిపి అధ్యక్షులు ఆర్,వై, పాత్రుడు అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని జి.కోడూరు గ్రామంలో కర్రిగోవింద అనే రైతు ప్రభుత్వ సహాయంతో నిర్మించిన మినీ గోకులాన్ని ప్రారంబించారు . మండల టిడిపి అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు, కోడూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు టిడిపి సీనియర్ నాయకులు మళ్ల జయబాబు గోకుల( పశువుల) షెడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు జయబాబు మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన పశువుల షెడ్లు( గోకులం) వలన రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. వ్యవసాయంపై ఆధారపడే ప్రతి రైతు కుటుంబం, పశుపోశణ అంతే ముఖ్యంగా భావిస్తారు అన్నారు. వ్యవసాయ రంగానికి పాడి పరిశ్రమ అభివృద్ధి చెందాలంటే ఇటువంటి ప్రోత్సాహాలు ప్రభుత్వం మరిన్ని అందించాలని జయబాబు కోరారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవో వరలక్ష్మి మాట్లాడుతూ మాకవరపాలెం మండలానికి 75 పశువుల షెడ్లు( మినీ గోకులాలు) గాను తొలి విడతలో 41 షెడ్లు మంజూరైనట్లు ఏపీవో తెలిపారు. మిగిలిన పశువుల షెడ్లు త్వరలో మంజూరు అవుతాయని వరలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ వైద్యులు అనిల్, జి.కోడూరు పాలఉత్పత్తి దారుల సహకార సంఘం అధ్యక్షులు బొడ్డేటి పరదేశ నాయుడు, కోడూరు తెలుగుదేశం పార్టీ నాయకులు భాను,లోవ, సూరిబాబు, గోవిందు అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధిలో మహిళలు పాత్ర ఎనలేనిది : ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు




జగదాంబ, జనవరి 11, ప్రభాతవార్త

మహిళలు సమాజాభివృద్ధిలో ముఖ్య భూమిక పోషించడం అందరికీ గర్వకారణమని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ లేడీస్ కమిటీ, సన్ ఇంటర్నేషనల్ సంయుక్త ఆధ్వర్యంలో సన్ ఇంట ర్నేషనల్ వైజాగ్ విస్టా లేడీస్ గోల్ఫ్ కప్ 2025, పోటీలను శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభిం చారు. ఆయన మాట్లాడుతూ మహిళలు గోల్ఫ్ కోర్టులో తమదైన ప్రతిభను చాటాలని అభిలాషించారు. దేశ రాష్ట్రపతి నుంచి అనేక రంగాల్లోని మహిళలు తమ శక్తిని నిరూపిస్తారన్నారన్నారు. సన్ ఇంటర్నే షనల్ సీఎండీ శ్రీకాంత్ జాస్తి మాట్లాడుతూ సన్ ఆధ్వరంలో మహిళలకు ఈ పోటీలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. పోటీల ద్వారా వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే అవకాశం కలుగు తుందన్నారు. సన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశా జాస్తి మాట్లాడుతూ విద్యార్థులకు అనేక మెలికలు నేర్పు తూనే సమాజ అభివృద్ధికి తాము ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. పోటీల అనంతరం విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేసారు. నగరానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆరిలోవ రామలింగేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు

ఆరిలోవ, జనవరి 11, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డ్ అరిలోవ ఆఖరి బస్ స్టాప్ వద్ద శ్రీ రామలింగేశ్వర ఆలయంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు అంగ రంగ వైభవంగా జరిగింది. ఈ మహోత్సవాలకు ముఖ్య అతిథిగా జన సేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, సౌత్ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీని వాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ శ్రేణులు, ఆలయ కమిటీ సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్‌కు ఘన స్వాగతం పలికి సాలువతో సత్కరించారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యేతో పాటు వంశీకృష్ణ యువసేన అధ్యక్షులు దూళి రఘు, జిల్లా ప్రోగ్రామ్స్ కమిటీ మెంబర్ రవితేజ, వివిధ వార్డుల జనసేన అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం జన సైనికుని జన్మదిన వేడుకలో వంశీకృష్ణ పాల్గొని కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మంగవరంలో అనారోగ్య బాధిత కుటుంబానికి రూ.1.10 లక్షల సీఎం రిలీఫ్ విడుదల

### బాధిత అజయ్ కుటుంబానికి చెక్కు అందజేసిన మండల టిడిపి అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు

పాయకరావుపేట జనవరి 11, ప్రభాతవార్త

మండలంలోని మంగవరం గ్రామ వాసి అనారోగ్య బాధితుడు త్రిపరాల అజయ్ కుటుంబానికి మండల టిడిపి అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు 1.10 లక్షల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కును శనివారం అందజేశారు.త్రిపరాల అజయ్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న దృష్ట్యా అతని కుటుంబ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి బాదిత కుటుంబానికి తగు రీతిన ఆర్థిక సహాయం అందజేయాలని మండల టిడిపి అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు రాష్ట్ర హోం వ్యవహారాల శాఖ మంత్రి వంగలపూడి అనిత కు సిఫార్సు చేశారు. దీనిపై స్పందించిన ఆమె సీఎం రిలీఫ్ ఫండ్స్ నుంచి 1.10 లక్షల రూపాయలు మంజూరుకు కృషి చేయగా సీఎంఆర్ఎఫ్ నుంచి చెక్కు విడుదల చేశారు.హోం శాఖ మంత్రి అనిత ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షులు చిట్టిబాబు ఆ పార్టీ శ్రేణులతో కలిసి అనారోగ్య బాధితుడు అజయ్ కుటుంబానికి చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు పెద్దిరెడ్డి శ్రీను, ఆ పార్టీ నాయకులు కొనే కొండబాబు, వేములపూడి అప్పారావు,దువ్వ శ్రీనివాస్,బుద్దాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాఫీ పళ్ళు సేకరణ లక్ష్యాలు సాధించకపోతే చర్యలు తప్పవు



పాడేరు,జనవరి11,ప్రభాతవార్త

కాఫీ పళ్ళు సేకరణ లక్ష్యాలు సాధించకపోతే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ హెచ్చరించారు. శనివారం ఐటిడిఏ కార్యాలయంలో అరకునియోజక వర్గం మండలాల కాఫీ ఏఈవోలు, ఫీల్డ్ కన్సల్టెంట్లు, హార్టికల్చర్ కన్సల్టెంట్లతో కాఫీ పండ్ల సేకరణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నాటికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. అరకు నియోజకవర్గ పరిధిలోని సిబ్బంది పనితీరు మార్చుకోవాలని ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాలు సాధించకుండా కథలు చెప్తే విననని కాఫీ ప్రాజెక్ట్ ను నిర్వహించడానికి క్షేత్రస్థాయి సిబ్బంది కష్టపడి పని చేయాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన లక్ష్యాలు సాధించిన సిబ్బందికి ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని చెప్పారు. కాఫీ పండ్ల సేకరణలో 50 శాతం లక్ష్యాలు సాధించిన సిబ్బందిని కొనసాగిస్తామని,సాధించలేని సిబ్బందిని ఉద్యోగాల నుండి తొలగిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వెంకటేశ్వరరావు, ఏఈవోలు, ఫీల్డ్ కన్సల్టెంట్లు, హార్టికల్చర్ కన్సల్టెంట్లు, లైజాన్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## చింతూరులో విజయవంతంగా ముగిసిన సీజన్ వన్ కప్ క్రికెట్ టోర్నమెంట్

చింతూరు, జనవరి 11, ప్రభాతవార్త



జమాల్ ఖాన్ చారిటీబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సీజన్ 1 కప్ క్రికెట్ టోర్నమెంట్ శనివారం విజయవంతంగా ముగిసింది. దాదాపు నెలరోజుల పాటు జరిగిన క్రికెట్ పోటీలలో 72 జట్లు పాల్గొన్నాయి. కుమ్మూరు జంపు లెవెన్ జట్టు కప్పును గెలుపొందగా, రన్నరప్‌గా బ్లూ స్టార్ చింతూరు నిలిచింది. శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్లో టాస్ గెలిచిన కుమ్మూరు జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది.మొదటి బ్యాటింగ్ చేసిన చింతూరు బ్లూ స్టార్ జట్టు నిర్ణత 15ఓవర్లలో పది వికెట్లు కోల్పోయి 57 పరుగులు చేసింది. బ్యాటింగ్‌లో కరీం 16, నాగు 12 పరుగులుచేయగా కుమ్మూరు జంపు లెవెన్ బౌలర్ వెంకీ, అశోక్ చెరో మూడు వికెట్లు తీసుకోగా కన్నారావు రెండు వికెట్లుతో రాణించారు. అనంతరం లక్ష్యచేదనకు దిగిన కుమ్మూరు జంపు లెవన్ జట్టు 10ఓవర్లకు నాలుగు వికెట్లు కోల్పోయి 58 పరుగులు చేసి విజయం సాధించింది. బ్యాటింగ్ లో నవీన్ 31పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. విన్నర్ రన్నర్ జట్లకు ట్రస్ట్ చైర్మన్ ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ అభినందనలు తెలిపారు.

## 160 కేజీల గంజాయితో ఇద్దరు అరెస్ట్

హుకుంపేట, జనవరి 10, ప్రభాతవార్త

మండల కేంద్రానికి సమీపానగల కొంతిలి జంక్షన్ వద్ద వారం వాహనాల తనిఖీ చేయుచుండగా 160 కేజీల గంజాయితోపాటు ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని హుకుంపేట ఎస్సై ఎల్ సురేష్ తెలిపారు. పెదబయలు మండలం వంచుర్బా గ్రామం నుంచి ఎస్ కోట పైపు వెళ్లేందుకుగాను రెనాల్ట్ డస్టర్ వాహనంలో 160 కేజీల గంజాయి ఐదు గోనెసంచెల మూటలు కారులోఉంచి రవాణా చేస్తూ ఉండగా కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులో తీసుకుని ప్రశ్నించగా కే పవన్ కుమార్ ఎస్.కోట గ్రామానికి చెందిన వ్యక్తిగా తనతో పాటు తోడుగా వచ్చిన పెదబయలు మండలం గోమంగి గ్రామానికి చెందిన గోమంగి మల్లేశ్వరరావుగా గుర్తించి గంజాయితోపాటు రిమాండ్ కు తరలించామని తెలిపారు. వీరికి గంజాయి ఎవరు సరఫరా చేస్తున్నారు.ఎవరికి ఇస్తున్నారు అనే సమాచారం తెలియవలసి ఉందని త్వరలో వారిని కూడా అరెస్టు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

## నిండు గర్భిణీ మృతి



హుకుంపేట, జనవరి 10, ప్రభాతవార్త

హుకుంపేట మండలం పట్టం పంచాయతీ డాబా వలస గ్రామం పరదాని భవాని(30) గర్భిణీ స్త్రీ శుక్రవారం రాత్రి మృతి చెందింది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. శుక్రవారం ఉదయం డాబా వలస గ్రామం నుంచి ప్రసవం నిమిత్తం గర్భిణీ స్త్రీ పరదాని భవాని మూడువ కాన్పు ప్రసవ చికిత్స నిమిత్తం పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. పాడేరులోని అన్ని పరీక్షలు చేయించి బేబీ కదిలికల కోసం అన్ని వైద్య పరీక్షలు నిర్వహించారు. సిబ్బంది తల్లికి ఎక్కువ పరీక్షలు నిర్వహించడంతో కడుపులోనే బేబీ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.. బేబీ మరణించినట్లు వైద్యులు మాత్రం చెప్పలేదు. రక్తశాతం 10.8 ఉన్నప్పటికీ ప్రసవ గడువు ప్రకారం ఫిబ్రవరి నెల వరకు ఉన్నప్పటికీ వైద్యులు తొందరపాటు చేశారు. దీంతో వైద్యాధికారులు అన్ని సజావుగా ఉన్న గాని వైద్య సేవలు నిమిత్తం విశాఖపట్నం కేజీహెచ్‌కు 11 గంటలకు రిఫర్ చేశారు. గర్భిణీ స్త్రీ వెళుతున్న క్రమంలోనే సబ్బవరం సమీపంలో ఊపిరాడక మరణించగా కేజీహెచ్‌కు వెళ్లడంతో వైద్యులు పరీక్షించి మరణించిందని చెప్పడంతో కన్నీరు మునీరుతో విలపించారు. పాడేరులోని బేబీ మరణించిన గాని కుటుంబ సభ్యులకు చెప్పకుండా వైజాగ్ పంపించడంతో మార్గమధ్యలో ఊపిరి ఆడక మరణించి నట్లు కుటుంబ సభ్యులు చూపిస్తున్నారు. భర్త పరదాన్ని బలరం గసభ సచివాలయంలో అగ్రికల్చర్ పనిచేస్తున్నారు ఇద్దరు పిల్లలు ఒక్క పాప బాబు ఉన్నారు. దీంతో ఆ గ్రామమంతా శోకసంద్రంలో మునిగిపోయింది.

## 108 వాహనంలో ప్రసవం



డుంబ్రిగుడ రూరల్, జనవరి 11, ప్రభాతవార్త

మండలంలోని కంద్రం పంచాయతీ పతలింగి గ్రామానికి చెందిన వంతల ప్రమీల(23) శుక్రవారం అర్ధరాత్రి పురిటి నొప్పులతో బాధపడుతూ కుటుంబ సభ్యులు 108 వాహనాన్ని ఫోన్ చేయడంతో ఉటా ఉట్టిన వచ్చిన 108 సిబ్బంది తరలివచ్చి ఈఎంటి సుజాత, ఆధ్వర్యంలో ప్రసాదం జరిగింది. దీంతో అరకు లేరా ఏరియా ఆసుపత్రిలో తరలించి చికిత్స అందించారు. తల్లి బిడ్డ ఎటువంటి ప్రమాదం లేదని ఓయ్ తెలుగు గుర్తించారు. పైలట్ శ్యామ్ సుందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ మేట్లు నియామకాలకు నిబంధనలు ఇవే

రాజవొమ్మంగి, జనవరి 11, ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకంలో నూతనంగా మేట్లు నియామ కాలకు నిబంధనలను ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు, ఏ.పి.ఓ సురేష్ కుమార్ వెల్లడించారు. ప్రతీ 50 మందికి ఒక మేట్ నునియమించడం జరుగుతుందని అన్నారు. చదవటం, వ్రాయడం వచ్చి సొంత మొబైల్ కలిగి ఉండాలన్నారు. ఒక వేతనదారుని పనికి తీసుకొని వచ్చినందుకు రూ.1.50లు ప్రోత్సా హం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మెట్‌కు 100 రోజులు పూర్తి అయితే ఒక్కో వేతనదారునికి రూ.3లు ఒక రోజుకు మేట్ ఇస్తారన్నారు. ఈనెలాఖరు లోపు నూతన మేట్లు నియామకం జరుగుతుం దని వయస్సు 50 సం. లోపు ఉండాలని ఎంపిడిఓ తెలియజేస్తున్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్నకు ఘనంగా నివాళులు

పాడేరు,జనవరి11,ప్రభాతవార్త



స్వాతంత్ర్య సమర యోధుడు, రేనాటి ప్రాంతానికి చెందిన కీ.శేలు వడ్డే ఓబన్న జయంతిని పురస్కరిం చుకొని శనివారం వడ్డే ఓబన్న చిత్రపటానికి కలెక్టరేట్ కార్యాలయంలో డీ.ఆర్.ఓ. కె.పద్మలత పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురజాడ పబ్లిక్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు



అనకాపల్లి, జనవరి 10, ప్రభాతవార్త

పట్టణంలో స్థానిక రింగ్ రోడ్‌లో గల డాక్టర్ ఎం.వి.వి సత్యనారాయణ మెమోరియల్ గురజాడ పబ్లిక్ స్కూల్ నందు శుక్రవారం సంక్రాంతి సంబరాలు కోలాహలంగా జరిగాయి. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా అలరించారు. పాఠశాల ప్రాంగణంలోని క్రీడా మైదానంలో తోరణాలు, గాలి పటాలతో, చెఱకు గడలు, మామిడి తోరణాలతో పల్లె వాతావరణంతో పండుగ శోభ తీసుకొచ్చారు. భోగి మంటలతో వేడుకలకు నాంది పలికారు. పొంగళ్ళు తయారు చేసి సూర్యభగవానుడికి నైవేద్యం పెట్టారు. మరికొందరు విద్యార్థులు ఆకర్షణీయమైన రంగవల్లులతో సంక్రాంతికి ఆహ్వానం పలికారు. చిన్నారులు వేసిన హరిదాసు, సోదమ్మ, గంగిరెడ్డుల వేషధారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు సంక్రాంతి పాటలతో చేసిన నృత్యాలు ఎంతగానో ఆకర్షించాయి. విద్యార్థులు నోరూరించే తెలుగు వంటకాలను రుచి చూపించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కోరిబిల్లి జ్యోతి, పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## కేకే రాజును కలిసిన "వీసం".!

నక్కపల్లి, జనవరి 10, ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర నాయకులు కేకే రాజును నక్కపల్లి మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలు ఆయనతో మాట్లాడారు.

## విద్యుత్ ఛార్జీలు ప్రభుత్వం భరించడం ప్రజలకు సంక్రాంతి కానుక



అనకాపల్లి, జనవరి 11, ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారులపై కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు భారం మోపకుంటా డిసం ల రెవెన్యూ లోటు 14,683 కోట్లను భరించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవ్వవలసిన 14,683 సర్దుబాటు చేస్తామని చెప్పడం రాష్ట్ర ప్రజలు లకు సంక్రాంతి కానుకగా ప్రకటించడమేనని మాజీ శాసన మండలి సభ్యులు, తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. ఎన్నికలకు ముందు విద్యుత్ చార్జీలు పెంచమని ప్రజలకి ఇచ్చిన హామీ ప్రకారం గత వైసిపి ప్రభుత్వం హయాంలో జగన్ రెడ్డి ఎన్నికలకు ముందు అమలు చేయవలసిన బకాయి 12 వేల కోట్లు కూడా ప్రభుత్వంపై భారం పడిందని, అయినప్పటికీ గృహ, వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయడం, రైతులకు వ్యవసాయం చేసేందుకు పగటిపూట తొమ్మిది గంటల పాటు నిరంతరంగా నాణ్యమైన విద్యుత్తును ఉచితంగా అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పడం ఇది ముమ్మాటికి మంచి ప్రభుత్వమని ప్రజల పక్షాన ఉంటుందని నాగ జగదీష్ అన్నారు. అదేవిధంగా ఆక్వా కల్చర్, ఎస్సీ ఎస్టీ వర్గాలకు రాయితీతో విద్యుత్తును అందించాలని నిర్ణయం అమలు చేయడం కూడా అభినందనీయమని నాగ జగదీష్ అన్నారు. నాడు జగన్ రెడ్డి పాలనలో ప్రజలపై తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలు నడ్డి విరిచారని ఏమైతే ప్రజలు నమ్మకం విశ్వాసంతో కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేసి గెలిపించినందుకు ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజలకు భారం లేకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమన్వయంతో ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని నాగ జగదీష్ అన్నారు. ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందిన విద్యుత్ వినియోగదారులకు పీఎం సూర్యఘర్ ముఫ్ బిజిలి యోజన కింద రెండు కిలోవాట్ల రూఫ్ టాప్ పై సౌర విద్యుత్ ప్రాజెక్టును ఉచితంగా అందించాలని ఈ ప్రాజెక్టు కింద కేంద్రం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం మిగిలిన 40% ఖర్చులు భరిస్తాయని నాగ జగదీష్ అన్నారు. అనకాపల్లి జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ, అనకాపల్లి పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కుప్పిలి జగన్, కార్యదర్శి మల్ల గణేష్, బీసీ నాయకులు బొడీ వెంకటరావు పాల్గొన్నారు.

## నేడు టీడీపీలోకి "రెడ్డి వరహాలు"



నక్కపల్లి, జనవరి 10, ప్రభాతవార్త

మండలంలోని న్యాయం పూడి గ్రామ సర్పంచ్ ఇటీవల రాష్ట్రపతి చేతుల మీదుగా ఉత్తమ సర్పంచిగా అవార్డు పొందిన రెడ్డి వరహాలు ఆదివారం టిడిపి తీర్థం పుచ్చుకోనున్నారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పార్టీ కండువా వేసి పార్టీ సభ్యత్వం ఇవ్వనున్నారు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ పిలుపునిచ్చారు. ముందుగా గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత చేతులమీదుగా గ్రామాల్లోని ఎస్సీ కాలనీలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించనున్నారు. అనంతరం గ్రామానికి సంబంధించిన కోటి రూపాయలు నిధుల ద్వారా చేపట్టే పనులు ఆమె చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నారని పార్టీ అధ్యక్షులు వెంకటేష్ తెలిపారు. ఆదివారం జరిగే ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క కార్యకర్త కూటమి నాయకులు జయప్రదం చేయాలని కోరారు.

## ఘనంగా వేల్పుల వీధి గౌరీ పరమేశ్వరుల సారె ఊరేగింపు

అనకాపల్లి, జనవరి 11, ప్రభాతవార్త



అనకాపల్లిలో 171 సంవత్సరాల చరిత్ర కలిగిన వేల్పుల వీధి శ్రీ గౌరీ పరమేశ్వరి మహోత్సవం ఈనెల 18 తేదీ శనివారం పండగ సందర్భంగా శనివారం సాయంత్రం సారె ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనసేన పార్టీ నాయకులు శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం కరపత్రాన్ని ఆవిష్కరించారు. వేల్పుల వీధి మహిళలందరూ ఇంటి వద్ద తయారుచేసిన వివిధ రకాల పిండి వంటలను తయారుచేసి అమ్మవారి కి సమర్పించి సారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ వాకాడ బాబు, కార్యదర్శి మద్దాల నూకరాజు, కోశాధికారి వేల్పులగణేష్, ఉత్సవకమిటీ సభ్యులు వేల్పుల వీధి పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## ఉన్నత స్థానాలే లక్ష్యంగా విద్యార్థులు కృషి చేయాలి

అనకాపల్లి, జనవరి 11, ప్రభాతవార్త



సమాజంలో ఉన్నత స్థానాలే లక్ష్యంగా విద్యార్థులు కృషి చేయాలని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. తిమ్మరాజుపేట లో డావిన్సీ అంతర్జాతీయ పాఠశాల రెండవ రోజు ఉత్సవ్ 20 25 కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చదువు కావాలంటే ఒక చోట, ఆటల, పాటలు కావాలంటే మరోచోట వెతుక్కునే ఈ రోజులలో శారీరక మానసిక దృఢత్వంతో, సాంస్కృతిక కార్యక్రమాలే కాకుండా క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి పట్టణ చదువులకు ఏమాత్రం తీసుపోని విధంగా అద్భుతంగా డావిన్సీ పాఠశాలను తీర్చిదిద్దారని అభినందించారు. అదేవిధంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి ఆయన చేతులు మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డావిన్సీ అంతర్జాతీయ మేనేజింగ్ డైరెక్టర్ కర్రి సుందరయ్య, డైరెక్టర్ రమణాజీ, ప్రిన్సిపాల్ మీనా మిశ్రా, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఉత్తమ నియోజకవర్గంగా ఎలమంచిలి : ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్



అనకాపల్లి, జనవరి 11, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉత్తమ నియోజకవర్గంగా ఎలమంచిలిని తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా మునగపాక మండలంలో అన్ని పంచాయతీలకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్లు సిసి డ్రైన్లు గోకులం షెడ్లు కేటాయించటం, వాటిని అన్ని పంచాయతీల్లో పూర్తి చేయడం జరిగింది. నాగవరం పంచాయతీ లో నిర్మించిన సీసీ రోడ్డును లాంఛనంగా ప్రారంభించి అక్కడి నుంచి వయా రాజుపేట, నారాయుడుపాలెం, చిన్నోడుపాలెం, టీ శిరసపల్లి, గవర్ల అనకాపల్లిలో నిర్మించిన 3 కిలో వాట్ సోలార్ యూనిట్లు, సిసి రోడ్లను ప్రారంభించారు. అలాగే ఉమ్మలాడ గ్రామంలో గోకులం షెడ్ కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పల్లె పండుగలో కేటాయించిన అన్ని అభివృద్ధి పనులు సంక్రాంతికి ముందు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఉత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనేది నా ఆకాంక్ష అని తెలిపారు. భవిష్యత్తులో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ఈ పల్లె పండుగ ఒక నాందిగా నిలబడుతుందని చెబుతూ ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి పరచుకోవాల్సిన అవసరం ఉందని, దానికి నాయకులు తమ విభేదాలు పక్కన పెట్టి కలిసికట్టుగా గ్రామ అభివృద్ధికి సహకరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం, మండల బిజెపి అధ్యక్షుడు మల్ల కాళేశ్వరరావు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా పిఆర్‌టియు సంక్రాంతి సంబరాలు

నక్కపల్లి, జనవరి 10, ప్రభాతవార్త



పిఆర్‌టియు ఎస్. రాయవరం మండల శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు అట్టహాసంగా శనివారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను జిల్లా ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులు, ఆదర్శ విద్యాసంస్థల అధినేత నల్లపు రాజు రామరాజు చేతుల మీదుగా ప్రారంభించారు. జిల్లా మొత్తం మీద 21 జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నారు.



## అశ్వ వాహనంపై తిరువీధి సేవ

నక్కపల్లి, జనవరి 10, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం ఉపమాక క్షేత్రంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా శనివారం అశ్వ వాహనంపై ఉపమాక వెంకన్న తిరువీధి సేవ కన్నుల పండువగా జరిగింది. ఉభయ దేవేరులతో కూడిన స్వామివారిని అశ్వ వాహనంపై పట్టుపీతాంబరాలు, పుష్పమాలలతో అలంకరించగా, పల్లకీలో గోదాదేవి అమ్మవారి ఉత్సవమూర్తిని అలంకరించి మాఢ వీధుల్లో మంగళవాద్యాల మధ్య ఊరేగించారు. తిరువీధుల్లో అనేక మంది భక్తులు హంస వాహనంపై వున్న అశ్వారూఢుడును దర్శించుకున్నారు.

## కంగారు పడి టాంకర్ నుంచి దూకడంతో వ్యక్తి మృతి

చింతపల్లి, జనవరి 11, ప్రభాతవార్త



మండలంలో టాంకర్ నుండి కంగారు పడి దూకడంతో ఒక వ్యక్తి అక్కడి కక్కడే మృతి చెందిన సంఘటన రాజుపాకలు సమీపంలో వంతెన వద్ద చోటుచేసుకుంది. శనివారం పోలీసులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లా కాకినాడ నుండి చింతపల్లి మండలం పెంటపాడు వద్దగల నల్లరాయి క్వారీ వద్దకు తారు తీసుకు వస్తున్న టాంకర్ రాజుపాకలు వంతెన సమీపం దగ్గరకు వచ్చేసరికి బ్రేకులు పట్టకపోవడంతో కంగారు పడ్డ క్లీనర్ క్రిందకు దూకడంతో తలకి తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు విజయవాడ సమీపంలో పరిటాలకు చెందిన తన్నీరు వెంకటేష్ (22), అవివాహితుడని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జలాశయం మరమ్మతుల నిమిత్తం రూ.35 లక్షల నిధులు విడుదల



చింతపల్లి, జనవరి 11, ప్రభాతవార్త

మండలంలోని మేజర్ పంచాయతీ తాజంగి జలాశయం కుడి ఎడమ కాలువలు మరమ్మత్తులకు కూటమి ప్రభుత్వం రూ.35 లక్షల నిధులను విడుదల చేసిందని నీటి సంఘం చైర్మన్ బోనంగి బాలయ్య పడాలి అన్నారు. శనివారం స్థానిక సర్పంచ్ మహేశ్వరి తో కలిసి నీటి సంఘం చైర్మన్ జలాశయం గుడి ఎడమ కాలువల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 65 ఏళ్ల క్రితం 1500 ఎకరాల వ్యవసాయ భూములకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో జలాశ యాన్ని నిర్మించడం జరిగిందన్నారు. కుడి ఎడమ కాలువలు మరమ్మతులకు గురి కావడంతో పూర్తిస్థాయిలో పంట పొలాలకు సాగునీరు అందడం లేదన్నారు. ప్రతి ఏడాది రైతులు శ్రమదానం చేసుకొని కాలువలకు మరమ్మత్తులు చేసుకోవడం వల్ల సుమారు 400 ఎకరాల పంట భూములకు సాగునీరు అందుతుందన్నారు. కుడి ఎడమ కాలువలు మరమ్మత్తులు చేయాలని పలుమార్లు గత వైసిపి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టించుకోలేదన్నారు తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా ప్రభుత్వం నిధులను విడుదల చేసిందన్నారు. ఈ నిధులతో పనులు ప్రారంభించనున్నామని అయితే ఈ నిధులు రెండు కాలువలకు మరమ్మత్తులు పూర్తిస్థాయిలో సరిపడని అదనపు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెనుమల కాంతమ్మ, నీటి సంఘం వైస్ చైర్మన్ తమర్బ విశ్వనాథం, స్కూల్ కమిటీ చైర్మన్ శెట్టి మోహన్రావు, జనసేన సీనియర్ నాయకులు ఉగ్రంగి లక్ష్మణరావు, కూటమి నాయకులు బోనంగి బెన్ లింగేశ్వరరావు, మినుముల సుందర్ రావు, కిముడు శ్యాంసుందర్, రీమేల బాబురావు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంత అభివృద్ధే మా లక్ష్యం : ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ కేబీ పడాల్



గూడెంకొత్తవీధి, జనవరి 11, ప్రభాతవార్త

గిరిజన ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా ఆదివాసి ట్రస్ట్ పనిచేస్తుందని ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ కేబీ పడాల్ అన్నారు. విద్యా వైద్య రంగాలకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం ఆయన గూడెంకొత్తవీధి మండల విలేకరులతో ముచ్చటించారు. ఆదివాసి ట్రస్ట్ ఉద్దేశాలను వివరించారు. రాష్ట్రంలో ముఖ్యంగా అల్లూరి సీతారామ రాజు జిల్లాలో గిరిజనులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుక బడి ఉన్నారని గిరిజనులు వీటన్నిటిపై చైతన్యవంతులు కావాలని పిలుపు నిచ్చారు. గిరిజనులను చైతన్యవంతులను చేయటానికి ఆదివాసి ట్రస్ట్ కృషి చేస్తుందని, ట్రస్టు ద్వారా గిరిజన ప్రాంత బిడ్డల చదువు కొరకు సహాయం అందించడం జరుగుతుందని, అలాగే అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న గిరిజన బిడ్డలకు ఆదివాసి ట్రస్ట్ వైద్య సహాయం అందిస్తుందని ఆయన తెలిపారు. విద్య వైద్యానికి ట్రస్టు మొదటి ప్రాధాన్యతను ఇస్తుందని వివరించారు. ఇప్పటికీ గిరిజన ప్రాంతాలు వెనుకబడి ఉన్నాయని, 78 ఏళ్ల స్వాతంత్ర భారత దేశంలో కనీస మౌలిక సదుపాయాలు లేకా గిరిజన ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గిరిజన ప్రాంత అభివృద్ధికి ఆదివాసి ట్రస్ట్ ఆధ్వర్యంలో తోచిన సహాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. ప్రాణం ఉన్నంతవరకు గిరిజనుల అభివృద్ధి కొరకు, వారి సంక్షేమం కొరకు కృషి చేస్తానన్నారు. అభివృద్ధి కోసం ప్రశ్నించే తత్వాన్ని ప్రతి ఆదివాసి అలవర్చుకోవాలని ఉన్నతమైన చదువులలో రాణిస్తూ గిరిజన ప్రాంతాల హక్కుల పరిరక్షణ కోసం పోరాడాలన్నారు.ప్రతి ఆదివాసి రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బాధ్యతాయుతంగా చైతన్యవంతులుగా ముందుకు సాగితే ఆదివాసి ప్రాంతాల అభివృద్ధికి ఆదివాసి ట్రస్ట్ అన్ని విధాల సహకరిస్తుందన్నారు.

## బిజెపి సీనియర్ నాయకులు, బీజేపీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక పార్టీకి రాజీనామా

పాడేరు,జనవరి11ప్రభాతవార్త



బిజెపి సీనియర్ నాయకులు, బిజెపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రవి కుమార్ పెనుమాక బిజెపి క్రియాశీల సభ్యత్వానికి, బిజెపి తనకు ఇచ్చిన పదవులకు రాజీనామా చేస్తున్నట్టు శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.రాజీనామా పత్రాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, రాష్ట్ర మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షుడు రాజారావులకు పంపిస్తున్నట్టు రవి కుమార్ తెలిపారు. తన రాజీనామాకు కారణం కొయ్యురు మండల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు పరిశీలకులు, ఎన్నికల అధికారి ప్రకటించిన వ్యక్తిని పార్టీ నాయకుల నిర్ణయాన్ని కాదని రెండవ సారి కొయ్యూరు మండల ఎన్నికలు నిర్వహించి సామాజిక న్యాయం చేయకుండా తాము ప్రకటించిన వ్యక్తిని కాకుండా కొత్త వ్యక్తిని ఎన్నిక చేయడంతో నాకు అవమానించిన నేపథ్యంలో నా పదవులకు రాజీనామా చేస్తున్నానని రవికుమార్ స్పష్టం చేశారు.

## బకులూరు - రాజవొమ్మంగి లింక్ రోడ్ ఇదే



కొయ్యూరు, జనవరి11, ప్రభాతవార్త

కేవలం మూడు కిలోమీటర్లు రోడ్ నిర్మించకపోవడంతో సుమారు 30 కిలోమీటర్ల పైగా ఆధారంగా ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఇది. మండలంలోని బకులూరు నుండి పక్క మండలమైన రాజవొమ్మంగి మండల కేంద్రానికి కేవలం 12 కిలోమీటర్లు దూరం మాత్రమే. ఈ 12 కిలోమీటర్లలో బాకులూరు దాటిన తర్వాత కేవలం మూడు కిలోమీటర్లు మాత్రమే రోడ్డు నిర్మించాల్సి ఉంది. ఈ మూడు కిలోమీటర్లు రోడ్డు నిర్మిస్తే దాదాపు ప్రయాణికులకు రోడ్డు సౌకర్యం కలిగినట్టే. దీనివలన బకులూరు పరిసర గ్రామాల ప్రజలు రాజువొమ్మంగికి సునాయాసంగా చేరుకోవచ్చు. ఈ రోడ్డు లేక సుమారు 30 కిలోమీటర్ల పైగా అదనంగా ప్రయాణం చేయాల్సి వస్తోంది. బకులూరు – రాజవొమ్మంగి లింక్ మెటల్ రోడ్డు నిర్మించాలని ఈ ప్రాంత వాసులు చాలా ఏళ్లుగా కోరుతున్నప్పటికీ ఆ దిశగా చర్యలు సాగలేదు. కొయ్యూరు, రాజవొమ్మంగి మండల స్థాయి ప్రజా ప్రతినిధులతో పాటు స్థానిక సర్పంచులు చొరవ తీసుకుంటే ఈ లింకు రోడ్డు నిర్మాణం కార్యరూపం దాల్చుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.


## సింహగిరిపై ప్రారంభమైన దారోత్సవాలు

సింహాచలం, జనవరి 11, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరహాలక్ష్మి నృసింహస్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా శ్రీ స్వామివారి ధారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఐదు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలను పాంచరాత్ర ఆగమశాస్త్రాన్ని అనుసరించి అర్చకులు శాస్త్రోక్తంగా ప్రారంభించారు. గోదాదేవి అమ్మవారి ఉత్సవమూర్తిని పల్లకిలో అధిష్టింపజేసి, తిరువీధిగా సింహగిరిపై ఉన్న గంగధార వద్దకు తీసుకెళ్లారు. అక్కడ అమ్మవారికి గంగధార జలాలతో అభిషేక సేవ నిర్వహించారు. అక్కడే ఉన్న పురాతన మండపంలో అమ్మవారిని కొలువుంచి, విశేష ఆరాధన, తిరుప్పావైసేవా కాలం నిర్వహించారు. దేవస్థానం స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## సీతంలో ఘనంగా జరిగిన యువజనోత్సవం, సంక్రాంతి సంబరాలు




మాధవధార జనవరి 11, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ యూత్ సర్వీసెస్ విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల యూత్ వెల్ఫేర్ యాక్టివిటీస్, స్పార్క్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం జాతీయ యువజన దినోత్సవం, సంక్రాం తి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు, రంగవల్లులు, గాలిపటాలు ఎగరవేయటం, పాలు పొంగించడం, బొమ్మల కొలువులు, పిండి వంటలు, తెలుగు అమ్మాయి–తెలుగు అబ్బాయి పోటీలు, డుడు బసవన్న, భోగి మంటలు, మొదలైన కార్యక్రమాలు నిర్వహించారు.వేదిక అలంకరణ నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు వరకు ఆటపాటలతో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సీతం కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి సంక్రాంతి పండుగలో ఉన్న విశిష్టతను గూర్చి వివరించారు. అలాగే వివిధ పోటీలలో పాల్గొన్న వారందరికీ బహుమతులను అందించారు. కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు పోటీలలో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ డా.డి.వి రామమూర్తి యువజనోత్సవం సందర్భంగా యువకులకు ఉన్నటువంటి అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకొని వాటికోసం కృషి చేయాలని తెలియజేశారు. చివరిగా కళాశాల కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీ లక్ష్మి కళాశాల సిబ్బంది అందరికి సంక్రాంతి కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, ఇతర సిబ్బంది,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## రూ.50 కోట్ల భూమి స్వాధీనం

సింహాచలం, జనవరి 11, ప్రభాతవార్త



సింహాచలం దేవస్థానం భూముల స్వాధీనం పరంపరను అధికారులు కొనసాగిస్తున్నారు. వందల కోట్ల రూపాయలు విలువచేసే భూములను ఇటీవల స్వాధీనం చేసుకున్న అధికారులు తాజాగా మరో రూ.50 కోట్ల విలువచేసే భూమిని స్వాధీన పరుచుకున్నారు న్యాయస్థానం ఆదేశాల మేరకు ఈవో వి.త్రినాధరావు భూముల పరిరక్షణ న్యాయ విభాగం పర్యవేక్షకులు రమణమూర్తి సాయి సలహాదారుడు ప్రసాద్ ఈ శ్రీనివాసరాజు బృందం శనివారం వేపగుంట సర్వేనెంబర్ 181 లోని మూడు ఎకరాల 40 సెంట్లు భూమిని స్వాధీనం చేసుకున్నారు. హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ భూమికి సంబంధించి 2010 నుండి న్యాయస్థానంలో నడుస్తుందని ఈవో త్రినాధ రావు వెల్లడిం చారు. చట్టం30/87 అనుసరించి చర్యలు తీసుకోవచ్చని న్యాయస్థానం సూచన చేయడం జరిగింద న్నారు. ఈ నేపథ్యంలో అక్రమ దారులకు జారీ చేశామని వారి నుండి టెక్నాలజీ మెంట్ కూడా రావడం జరిగిందని చెప్పారు. అధికారులతో కలిసి ఆ భూమిని స్వాధీన ప్రక్రియ పూర్తి చేశారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు : సిఐ

శృంగవరపుకోట, జనవరి 11 ప్రభాతవార్త :



సంక్రాంతి పండుగ వేడుకలు అలాగే గ్రామాల్లో జరిగే తీర్థం మహోత్స వాల సందర్భంగా జూదం, కోడి పందాలు, రికార్డింగ్ డ్యాన్స్ లు, పొట్టేళ్ల పందాలు, గుళ్ల ఆటలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.కోట రూరల్ సిఐ అప్పలనాయుడు ఒక ప్రకనలో తెలిపారు. అ సాంఘిక కార్యకలాపాల నిర్వహణపై గట్టి నిఘా ఉంచుతామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో సంక్రాంతి పండుగ వేడుకలు జరుపుకోవాలని రూరల్ సిఐ అప్పలనాయుడు ప్రజలకు సూచించారు.

# గోవుల రక్షణ అందరి బాధ్యత



చీపురుపల్లి, జనవరి 11 ప్రభాతవార్త :

హిందూ సనాతన దర్మాన్ని రక్షించుట కోసం గోవులను రక్షించుకోవాల్సి బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని టీడీపీ పార్టీ జనసేన కూటమి నాయకులు అన్నారు. శనివారం చీపురుపల్లి పట్టణ పరిధిలోని పిల్లపేట ప్రాంతంలో గోశాల ప్రారంభోత్స వ కార్యక్రమాన్ని ఈ సందర్భంగా చీపురుపల్లి తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు రౌతు కామునాయుడు, మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కృష్ణగిరి శ్రీనివాసరావుల పట్టణ పార్టీ అధ్యక్షుడు గవిడి నాగరాజు గోశాల ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల పిలుపు మేరకు రాష్ట్రంలో గోవుల పరిరక్షణ కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు. తల్లిని ప్రేమించే ప్రతి ఒక్కరూ గోమాతను పూజించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రభుత్వంతో పాటు గోవులను పరిరక్షించుకోవాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని గుర్తు చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రాష్ట్రం మొత్తం మీద 12,300 గోశాలలను నిర్మించి గోవులకు రక్షణ కల్పించారన్నారు. గత వైఎస్సా ర్‌సిపి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం మొత్తం కనీసం 2500 గోషాలలు కూడా నిర్మించలేదని అది వారి అసమర్థ పాలనకు నిదర్శనమని ఈ సందర్భంగా దుయ్యబట్టారు. పశువుల సంరక్షణ పథకంలో బాగంగా మినీ గోకులాలను మంజూరు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత అభివృద్ధిని సాధిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా వెనుకబడిన వర్గాలతో పాటు బీసీ ఎస్సీ దళిత పేద వర్గాలు గోవుల పెంపకం ద్వారా ఆర్థిక పరిపుష్టిని సాధించగలమని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రౌతు నారాయణరావు, బీసీ సెల్ అద్యక్షుడు ముల్లు రమణ, రాంబాబు, మహిళా నాయకురాలు అరతి సాహూ, కోట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గోకులం షెడ్‌లను ప్రారంభించిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి

కురుపాం, జనవరి 11 ప్రభాతవార్త



కురుపాం నియోజకవర్గంలో కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల్లో ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన గోకులం షెడ్లను ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ప్రారంభించారు. శనివారం కురుపాం మేజర్ పంచాయతీ పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2.30 లక్షల రూపాయల నిధులతో కూర్మినాయుడు నిర్మించిన గోకులం షెడ్‌ను అలాగే గుమ్మలక్ష్మీపురం మండలం పరిధిలో ఎల్విన్ పేట పంచాయతీ కలిగట్టు గ్రామంలో, గుమ్మలక్ష్మీపురంలో కొండవీధిలో దుమ్మంగి పంచాయతీ గుణద గ్రామాల్లో ఎన్ఆర్‌జిఇఎస్ నిధులతో నిర్మించిన గోశాలను శనివారం ప్రభుత్వ విప్ కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే జగదీశ్వరి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ పాడి రైతులకు ఎన్నో రకాలుగా ఉపయోగపడే పశు సంపదను సంరక్షించే విధంగా కూటమి ప్రభుత్వం గోశాలలు నిర్మిస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కురుపాం ఎంపిడివో ఉమామహేశ్వరి, ఉపాధి హామీ పథకం ఏపివో బాబాజీరావు, మండల కన్వీనర్ కలిశెట్టి కొండయ్య, వీడియో అధికారి ప్రతినిధి సుఖేష్ చంద్ర పండ, మాజీ ఎంపిపి రమణమూర్తి, జనసేన మండల కన్వీనర్ వంశీ, రమేష్, కర్రి శ్రీను, బలరామకృష్ణ, గోవిందా, సురేష్ తదితర మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొట్టక్కి గ్రామంలో పేద ప్రజలకు భూములు పంపిణీ చేయాలి

రామభద్రపురం, జనవరి 11 ప్రభాతవార్త



మండలంలోని కొట్టక్కి గ్రామంలో ఏపీ ఐసిసి ఇండస్ట్రీ డెవలప్‌మెంటు వారికి 200 ఎకరాలు భూమి ఇచ్చారని 20 సంవత్సరాలు గడచిన ఎటువంటి డెవలప్‌మెంటు లేదని ఆ భూమిని నిరుపేదలకు పంపిణీ చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆనందరావు కోరారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం దర్నా కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేయడంలో గోవిందా గోవింద అని చెప్పుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యకర్తలు సామిరెడ్డి అప్పలనాయుడు, ఎస్.కిరణ్‌కుమార్, బలగ మహేష్, పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విశేష పూజలు నిర్వహించిన భక్తులు



గరుగుబిల్లి, జనవరి 11 ప్రభాతవార్త

ముక్కోటి ఏకాదశి సందర్భంగా తోటపల్లి శ్రీ కోదండరామసా ్వమి వారి ఆలయం ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు శ్రీ స్వామి వారి దర్శనం బాగ్యం కలిగింది. ఆలయ అర్చకులు వి.వి అప్పలచార్యుల వారి ఆధ్వర్యంలో ఉభయ దేవాలయాలు శ్రీ స్వామి వారికి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించడం జరిగింది. స్వామివారిని అత్యధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామి దర్శనం చేసుకున్నారు. గరుగుబిల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ పి.రమేష్ నాయుడు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలు సహకరించిన స్వామి వారి సేవకు వచ్చిన సేవకులకు, మీడియా ప్రముఖులకు ఈ ప్రకటన ద్వారా కృతజ్ఞతలు తెలిపారు.

# సిఎం సహాయ నిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే


బొబ్బిలి,జనవరి11ప్రభాతవార్త:



సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు .మండలంలో కోమటిపల్లి గ్రామనికి చెందిన బోనెల లక్ష్మి ఈనా రోగ్యంకు గురుకావడంతోఎమ్మెల్యే షిఫార్సు మేరకు సిఎంసహాయనిధినుంచి 80వేలరూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు.నేడు ఎమ్మెల్యే కా ్యంపు కార్యాలయం నుంచి చెక్కులును బాదిత కుటుంభాలకు అందజేసారు. సహాయనిధిఅంద జేసినందకు ఎమ్మెల్యేకు కృతజ్ఞులు తెలియజేసారు.

# గంజాయి పట్టి వేత... ఇద్దరు అరెస్టు

గజపతినగరం, జనవరి 11 ప్రభాతవార్త :



స్థానిక రైల్వే సమీపంలో శనివారం గజపతినగరం ఎస్.ఐ కె.లక్ష్మణరావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది గంజాయి విక్రయిస్తునన ఇద్దరిని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 700 రగాముల గంజాయి మూడు సెలఫోన్లు గంజాయి పీల్చే పరికరానిన స్వాదీనం చేసుకున్నారు. బొబ్బిలి డిఎస్పీ శ్రీనివాసరావు శనివారం సాయంత్రం విలేకర్లకు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. పురిటపెంటరైల్వే గేట్ వద్ద గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో ఎస్.ఐ లక్ష్మణరావు తన సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో గంజాయి సరఫరా చేస్తున్న నవీన్‌కుమార్ (24), జునల్ పట్టుబడ్డారు. నవీన్ నుంచి 400 గ్రాముల, మరో మైనర్ నుంచి 300 గ్రాములు గంజాయి స్వాదీనం చేసుకున్నారు. వీరికి ఒడిశా నుంచి గంజాయి సరఫరా అవుతున్నట్లు పోలీసులు విచారణలో తేలింది. వీరి వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేస్తున్న ఇద్దరు మైనర్లను కౌన్సెలింగ్ చేసి విడిచిపెట్టినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకి తరలించారు. ఈ సమావేశంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సిఏవి రమణ, ఎస్.ఐ కె.లక్ష్మణరావు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాలు ప్రారంభించిన మంత్రి సంధ్యారాణి



సాలూరు, జనవరి 11 ప్రభాతవార్త

సాలూరు పట్టణ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో శనివారం ఉదయం ముందుస్తుగా సంక్రాంతి సంబరాలు సంద్యారాణి చేతుల మీదుగా ప్రారంభించారు. అందులో భాగంగా మహిళలు వేసిన రంగవల్లులు తిలకించి తరువాత బోగి మంటలు వెలిగించి అందరికీ ముందుస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణ పేదరిక నిర్మూలన సం స్థ సీఎంఎం పుష్పా ఆధ్వర్యంలో మెప్మా, హోం ట్రయాంగల్ ఆధ్వర్యంలో సర్వీస్ ప్రొవైడర్స్ శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ మీకు ఉన్న నైపుణ్యంతో మీ ఊరిలోనే సేవలు అందించి, చక్కటి ఆదాయాన్ని పొందటానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. అలాగే మీకు అందించే శిక్షణకు మూడు వేలు రుసుము ప్రభుత్వమే భరిస్తుందని మహిళలు వంటింటికి పరిమితం కాకుండా వారికి ఉనన నైపుణ్యంలో శిక్షణ ఇచ్చి ఆదాయం సమకూర్చటమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని స్పష్టం చేశారు. మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ, నిమ్మాది చిట్టి, కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి సర్కార్ ధ్యేయం

గరివిడి, జనవరి 11 ప్రభాతవార్త



రైతు సంక్షేమమే కూటమి సర్కార్ ధ్యేయమని మాజీ ఎంపిపి పైల బలరాం అన్నారు. రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అండగా నిలిచి ఆదుకుంటున్నారన్నారు. రెండు లక్షల రూపాయల ఉపాధి హామీ పథకం నిధులతో ఎం.దుగ్గివలసలో నిర్మించిన గోశాలను మండల టీడీపీ అధ్యక్షుడు సారిపాక సురేష్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ రైతు పక్షపాతి ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బోర బాస్కరరావు, డి.రమేష్, బోర గణపతి, ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సర్వేల పనితీరు పరిశీలన



పార్వతీపురం, జనవరి 11 ప్రభాతవార్త :

గర్భిణీ, శిశు ఆరోగ్య రీత్యా క్షేత్రస్థాయిలో అందుతున్న వైద్య సేవలపై వైద్యరోగ్యశాఖ జిల్లా పొగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్మోహన్‌రావు పరిశీలించారు. ఎస్.ఆర్.పేట గ్రామాన్ని శనివారం సందర్శించారు. ఆరోగ్య సర్వేలు ఏ మేరకు జరుగుతున్నాయని సిబ్బందిని ఆరా తీసి అందుతున్న వైద్య సేవలపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బందితో గర్భిణీ, శిశు గృహ సందర్శనలు చేసి వారి ఆరోగ్య పరిశీలన చేశారు. మాతా,శిశు సంరక్షణ కార్డులో ఆరోగ్య పరీక్షల నివేదికలు పరిశీలించారు. వివరాలు పూర్తి స్థాయిలో నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఐరన్, కాల్షియం మాత్రలు వేస్తున్న తీరు, అంగన్వాడీ సిబ్బంది అందజేస్తున్న పోషకాహారం సద్వినియోగంపై గర్భిణీలకు అడిగి తెలుసుకున్నారు. కిల్కారి ఫోన్ కాల్స్ వింటున్నారా అని గర్భిణీలను అడిగి వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగు సూచనలు చేసి వారి కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించారు. చిన్నారులకు సకాలంలో టీకాలు వేస్తున్నారా అని గడువు తేదీలను పరిశీలించారు. వారానికి రెండుసార్లు పిల్లలకు ఐరన్ డ్రాప్‌లు వేస్తున్నారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ జగన్మోహన్ అక్కడ గ్రామీణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. వైద్య పరికరాల పనితీరు మందులు లభ్యత పరిశీలించారు. దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జయగౌడ్, వైద్య సిబ్బంది రవణమ్మ, ఇంద్రాణి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సహకార రంగం ద్వారానే పేదరిక నిర్మూలన : మంత్రి

గజపతినగరం, జనవరి 11 ప్రభాతవార్త :



సహకార రంగం అభివృద్ధి చెందతేనే వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధి చెంది ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని తదా ్వరా పేదరిక నిర్మూలన జరుగుతుందని సూక్ష్మ, మద్య తరహ పరిశ్రమలు, సెర్ప్,ఎన్.ఆర్.ఐ సంబందాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఉదయం స్థానిక పంచాయతీ పరిధిలోని మార్కెట్లో నాబార్డు సహకారంతో నిర్మించిన గ్రామీణ మార్కెట్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా సహకార భారతి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సహకార భారతి ఉత్తరాంధ్ర సమన్వయకర్తలు, మమ్ముల తిరుపతిరావు, అమరా సర్వదేవుళ్ళు ఆధ్వర్యంలో లోగో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాఉతూ ఉత్తరాదిలో సహకార రంగం అభివృద్ధి చెందడం వల్లనే ఆయా రాష్ట్రాల్లో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు అభివృద్ధి చెంది యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. దక్షిణాధిలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో మరుగున పడిన సహకార రంగాన్ని పటిష్టం చేయడానికి కేంద్ర సహకార శాఖ మంత్రి అమిత్‌షా లక్షలాది కోట్ల రూపాయలు బడ్జెట్లో పెట్టి సహకార రంగాన్ని అభివృద్ధి చేయాలని పని చేస్తున్నారని కొనియాడారు. అనంతరం సహకార భారతి సంఘం నాయకులు మంత్రిని ఘనంగా సత్కరించారు. విజయనగరం, శ్రీకాకుళం జిల్లా కన్వీనర్లు మార్పిన అపపలనాయుడు, రౌతు సాంబమూర్తిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పి.వి.వి గోపాలరాజు, నాబార్డు డిజిఎంలు పివిఎస్ఎన్ మూర్తి, నాగార్జున, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సిఈఓ ఉమామహేశ్వరరావు, డిఆర్‌డిఏ పిడి కల్యాణ చక్రవర్తి, ఎంపిపి బెల్లాన జ్ఞానదీపిక, జడ్పీటీసీ గార తవుడు, సర్పంచ్ మాజీ ఎంపిపిలు మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి, వైకుంఠం ప్రదీప్, గోవింద, ఎంపిడివో బి.కల్యాణి, తహశీల్దార్ బి.రత్నకుమార్, ఈవో జనార్థన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ లేని మైనింగ్ గుంతలో పడి వృద్ధుడి మృతి



చీపురుపల్లి, జనవరి 11 ప్రభాతవార్త

మండలంలోని చినబంటుపల్లి రెవెన్యూ పరిధిలో గల మైనింగ్ గుంతలో పడి గరివిడి మండలం శివరాం గ్రామానికి చెందిన కె.రాములు (65) వృద్ధుడు మృతి చెందాడు. స్థానిక పోలీసులు తెలిపిన కథనం మేరకు మృతుడు ఇంటి నుంచి వారం రోజుల క్రితం బయటకు వెళ్ళారని, ఈ క్రమంలో పేరిపి చేరుకున్న రాములుని అక్కడ కొంతమంది స్థానికులు ఆశ్రయమిచ్చారు. ఇంటి నుంచి వెళ్ళి పోయిన రాములు కోసం కుటుంబీకులు వెతుకులాట ప్రారంభించడంతో శనివారం నాడు పేరిపి చిన్న నడిపల్లి మధ్య గల మైనింగ్ గుంతలో శవమై తేలడాన్ని స్థానికులు కనుగొన్నారు. ఈ మేరకు చీపురుపల్లి పోలీసులు సమాచారం అందజేయడంతో ఎస్.ఐ ఎల్.దామోదరరావు నేతృత్వంలో మృతదేహనిన బయటకు తీసి శవపంచనామా జరిపి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుని అనవాలను గుర్తించిన కుటుంబీకులు శివరాంకు చెందిన వ్యక్తిగా నిర్థారణ చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ దామోదరరావు తెలిపారు.

# బొడ్డవర సచివాలయాన్ని ఎంపితోనే ప్రారంభిస్తారట?

శృంగవరపుకోట, జనవరి 11 ప్రభాతవార్త




ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న మండలంలోని మూల బొడ్డవర పంచాయతీ బొడ్డవర గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన సచివాలయాన్ని విశాఖ ఎంపి భరత్‌తోనే త్వరలో ప్రారంభిస్తారని సమా చారం. అలాగే అమ్మపాలెంలో ఏర్పాటు చేసిన నూతన రైతు భరోసా కేంద్రాన్ని కూడా ఆయన ప్రారంభిస్తారని బోగట్టా. సచివాలయం రైతు భరోసా కేంద్రాలు నిర్మాణాలు జరిగి చాలా కాలం అయినప్పటికీ కొన్ని అనివార్య కారణాలు అలాగే ఎస్.కోట కూటమిలో తాజాగా కొన్ని రాజకీయ అనిశ్చిత పరిస్థితులు ఏర్పడ్డాయనే కారణంగా ప్రారంభోత్స వాల్లో జాప్యం జరిగిందని బహిరంగంగా టాక్ వినిపిస్తోంది. ఇక ఆఖరికి ఎంపి భరత్‌తోనే ప్రారంభోత్స వాలు చేయిస్తే ఎవరికి ఇబ్బందులు ఉండవని సంక్రాంతి పండుగ తరువాత ప్రారంభోత్స వాలు జరుగనున్నాయని సమాచారం.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

# అవంతీస్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

గరివిడి, జనవరి 11 ప్రభాతవార్త



స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం జరిగిన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. సంక్రాంతి ముందుస్తు వేడుకలు వేడుకగా జరిగాయి. ఆవుపాలు కుండలో పొంగించి కొత్త బియ్యంతో పొంగలి చేసి వేడుకలను సంబరంగా ప్రారంభించారు. రంగవల్లులు, గొబ్బెమ్మలతో కళాశాల ప్రాంగణంలో కొత్త పుంతలు తొక్కాయి. హరిదాసుల వేషధారణలతో కొత్త కాంతులీనాయి. ఎడ్ల బండ్ల అలంకరణ, ఆట పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు బోగిమంటలతో కార్యక్రమం ఆద్యంతం ఆకట్టుకుంది. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించారు. ప్రజలు సుఖశాం తులతో వర్థిల్లాలని ఆయన కోరారు. ఈ సంరద్భంగా వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల వైస ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ పరిపాలన అధికారి జి.అనిల్‌కుమార్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

# వేణుగోపాలస్వామిని దర్శించుకున్న జడ్పీచైర్మన్ కుటుంబీకులు



విజయనగరం, జనవరి 10 ప్రభాతవార్త

ముక్కోటి ఏకాదశి సందర్భంగా జామి మండలంలోని అన్నంరాజుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేణు గోపాలస్వామిని ఉమ్మడి విజయనగరం జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను ) కుటుంబీకులు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మజ్జి శ్రీనివాసరావు, ఆయన భార్య పుష్పాంజలి, కుమార్తె సిరిసహస్ర శుక్రవారం శ్రీ వేణుగోపాలస్వామిని వైకుంఠ ద్వారం ద్వారా దర్శించుకున్నారు. ముందుగా ఆలయ నిర్వాహకులు వేద పండితులు వారికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. వేణుగోపాలస్వామికి ప్రత్యేక పూజలు చేసి వేద పండితుల ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో జామి వైఎస్సార్‌సిపి మండల పార్టీ కన్వీనర్ గొర్లె రవి, జడ్పీటీసీ సరయు, జామి మండల వైస్ ఎంపిపి విజయలక్ష్మి, సర్పంచ్ చెల్లూరు సూర్యనారాయణ, శేషు, ఫణిబాబు, పాండ్రంకి సంజీవి, సింగారపు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్ని తాకిన సంక్రాంతి సంబరాలు

విజయనగరం, జనవరి 11 ప్రభాతవార్త



స్థానిక ఫోర్ట్‌సిటీ పాఠశాలలో అంబరాన్న తాకిన సంక్రాంతి సంబరాలు జరిగాయి. సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను, పండుగ జరుపుకునే విధానాన్ని విద్యార్థులు నృత్య రూపకంలోను, నాటికల రూపంలోను ప్రదర్శించారు. విద్యార్థులు హరిదాసు, సోదెమ్మ వేషాలు ధరించి అందరినీ ఆకట్టుకున్నారు. ఇంతమంది ఉపాధ్యాయులు కూడా ఈ నృత్యంలో పాల్గొని సంక్రాంతి పండుగ విశిష్టతపై తెలియజేశారు. ఈ సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న పాఠశాల చైర్మన్ కె.ఎ.పి రాజు మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రతీ పండుగ ప్రాముఖ్యతను పండుగలు జరుపుకునే విధానం తెలుసుకోవాలన్నారు. బోగి, సంక్రాంతి, కనుమ పండుగలు ఎలా జరుపుకుంటారు ఎందుకు జరపుకుంటారో అనే విషయాలను చక్కగా విరించారు.రైతన్నలు మెచ్చే ఈ సంక్రాంతి పండుగనాడు అందరూ సాంప్రదాయ దుస్తులు ధరించాలన్నారు. ఈ సంబరాల్లో పాఠశాల వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపల్ డాక్టర్ రోయినాఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# డ్రోన్‌ల తయారీ కేంద్రం ఉత్తరాంధ్రకు మణికిరీటం : కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

నెల్లిమర్ల, జనవరి 11 ప్రభాతవార్త



సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో డ్రోన్ ల తయారీ యూనిట్ ఏర్పాటు ఉత్తరాంధ్రకు ఓ మణికిరీటం వంటిదని కేంద్ర పౌరవిమాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. శనివారం ఆయన సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో సూపర్‌బి ఏరోనాటిక్స్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డ్రోన్‌ల తయారీ యూనిట్‌ను ప్రారంభించారు. ఈ సంబర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ డ్రోన్ ల తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం వల్ల విద్యార్దులకు వాటిపై అవగాహన కల్పించడంతో పాటు పరిశ్రమలకు, మార్కెట్ అవసరాలను తీర్చేందుకు దోహదపడుతుందని అన్నారు. వ్యవసాయ రంగంలో పురుగు మందు వాడకాన్ని తగ్గించాలన్నా, వ్యవసాయ సాగు ఖర్చులు తగ్గాలన్నా డ్రోన్‌ల వినియోగం పెరగాలని అన్నారు. అందువల్లనే ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ డ్రోన్‌ల వాడకాన్ని పెంపొందించేందుకు పిఎల్ఐ పథకాన్ని ప్రవేశ పెట్టారని అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలోడ్రోన్‌ల హబ్ ఏర్పాటు చేసేందుకు డ్రోన్ పాలసీని తీసుకువచ్చారని అన్నారు. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో డ్రోన్‌ల తయారీ కేంద్రాలను ఏర్పాటుచేసి వాటి వాడకాన్ని పెంపొందించాలన్న ఆలోచనలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉన్నారని అన్నారు. భవిష్యత్తులో డ్రోన్లకు సంబంధించి ఉత్తరాంధ్రకు సెంచూరి యన్ ప్రధాన కేంద్రంగా మారబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి తో పాటు రాష్ట్ర ఎంఎస్ఎంఇ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తదితరులు సెంచూరియన్ విశ్వవిద్యా లయంలో ఏర్పాటుచేసిన జైరోప్లేన్ (తక్కువ ఎత్తులో ఎగిరే విమానం) ఇ-రిక్షాల తయారీ, కుట్టు యంత్రాల యూనిట్, ఆర్గానిక్ పార్మింగ్, ఎఆర్‌వి,ఆర్‌వి ల్యాబ్, 3డి ప్రింటింగ్, ఇతర పరికరాలు, విద్యార్దులు తయారు చేసిన ప్రోజెక్టులు తిలకించారు. ఈ సందర్బంగా విశ్వవిద్యాలయంలో సాదించిన అభివృద్ధి గురించి విశ్వవిద్యాలయ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డిఎన్ రావు వారికి వివరించారు.

## హెల్త్ కేర్ ఆన్‌వీల్స్‌ప్రారంభం

ఈ సందర్బంగా సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసిన హెల్త్ కేర్ ఆన్ వీల్స్ వాహనాన్ని కే ంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు రాష్ట్రమంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రారంబించారు. ఈ సందర్బంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ కేవలం బయట ఆసుపత్రుల్లో వివిధ వైద్య పరీక్షలకు 2 వేలు రూపాయిలు వసూలు చేసే పరిస్థితి ఉండగా ఈ వాహనం ద్వారా కేవలం 200 రూపాయిలకే పలు రకాలు వైద్యపరీక్షలు చేసుకునే వీలు ఉందని అన్నారు. వైద్యసేవల కోసం ఈ వాహనం అన్ని పంచాయితీల్లో పర్యటించను ందని వివరించారు,

## అవగాహన ఒప్పందం

ముంబయికి చెందిన స్మార్ట్ విలేజ్ మూమెంట్ సిఇఓ వివేక్ షా సెంచూరియన్ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్ కుమార మొహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పి.పల్లవి, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్‌ఆర్ ఎస్ వర్మ,బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌కు చెందిన ప్రొఫెసర్ రాధాకాంత్ పాడి, వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డిఎన్‌రావు, పద్మ దంపతులు, గ్రామ్ తరంగ్ అండ్ సూపర్‌బి ఏరోనాటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకట్ శివానంద్,యాజమాన్య ప్రతినిధి ఎస్.రవీంద్ర,పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు

# వెయిట్‌లిఫ్టింగ్ విజేత చంద్రికకు నెల్లిమర్లలో ఘన స్వాగతం .. భారీగా బైక్ ర్యాలీ

నెల్లిమర్ల, జనవరి 11 ప్రభాతవార్త



ఒడిషాలో జరుగుతున్న ఖేలో ఇండియా వెయిట్ లిఫ్టింగ్ పతక విజేత, రెండు బంగారు పతకాలు సాధించిన నెల్లిమర్లకు చెందిన బయిరెడ్డి చంద్రికకు స్వగ్రామం నెల్లిమర్లలో స్థానికుల నుంచి శనివారం ఘన స్వాగతం లభించింది. జాతీయ స్థాయి పోటీల్లో విజేతగా నిలిచి తిరిగి స్వగ్రామానికి వచ్చిన చంద్రికకు నెల్లిమర్ల ముఖద్వారం ఊటగెడ్డ ప్రాంతంలో శనివారం ఉదయం ఘనంగా స్వాగతం పలికి అనంతరంఓపెన్ టాప్ కారులో నెల్లిమర్ల మెయిన్ రోడ్డులో ఊరేగింపు చేశారు.యువకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. నెల్లిమర్ల గ్రామ పెద్దలు, టిడిపి నాయకులు,స్థానికులు ఆమెకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆమె తల్లిదండ్రులు బయిరెడ్డి రమణ, సరోజినిలతో పాటు టిడిపి నాయకులు లెంక అప్పలనాయుడు, బయిరెడ్డి నాగేశ్వరరావు, నడిపేన నారాయణరావు, బయిరెడ్డి కళ్యాణ్,కలిశెట్టి కన్నంనాయుడు,చందక శంకరరావు ,స్థానికులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే తొలిసారిగా 286 కిలోమీటర్ల దూరంలో రోబోటిక్ కార్డియక్ సర్జరీ

టెక్కలి, జనవరి 11 ప్రభాతవార్త

మన దేశంలో తొలిసారిగా స్వదేశీ సర్జికల్ రోబోటిక్ టెక్నాలజీ డెవలపర్ ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ కేవలం రెండు రోజుల్లో రెండు ప్రపంచ మొదటి రోబోటిక్ కార్డియాక్ టెలి సర్జరీలను విజయవంతంగా నిర్వహించింది. గురుగ్రామ్‌లోనిసంస్థ ప్రధాన కార్యాలయాన్ని రాజస్థాన్‌లోని జైపూర్‌లోని మణిపాల్ ఆసుపత్రిలో 286 కిలోమీటర్ల దూరం అనుసంధానం చేసి ఈ విజయాన్ని సాధించింది. రిమోట్ ద్వారా నిర్వహించిన టెలిరోబోటిక్ అసిస్టెడ్ ఇంటర్నల్ మమ్మరీ ఆర్టెరీ హార్వెస్టింగ్ ప్రక్రియ 58 నిమిషాల్లో విజయవంతంగా పూర్తయ్యింది.

## వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అందవరం వెంకట్‌సురేష్

హిరమండలం, జనవరి 11 ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శిగా హిరమండలంనకు చెందిన అందవరం వెంకట్ సురేష్ నియమితులయ్యారని ఆయన విలేకర్లకు శనివారం తెలిపారు. నూతన కమిటీలు నియమించిన సందర్భంలో జిల్లా ప్రధానకార్యదర్శిగా అంధవరం వెంకట్‌సురేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పార్టీ నాపై ఉంచిన నమ్మకంను వమ్ము చేయనని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని కొనియాడారు. నాపై ఇంత నమ్మకం పెట్టుకున్న పాతపట్నం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రెడ్డి శాంతికి కృతజ్ఞతలు తెలిపారు. హిరమండలం మేజర్ పంచాయతీ సర్పంచ్ దేవుదల సుందరమ్మ పోలయ్యతో పాటు ఉపసర్పంచ్ వి.బాలరాజు, వార్డు సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, జిల్లాలోని ముఖ్యనాయకులు అందవరం వెంకట్ సురేష్‌కు అభినందనలు తెలియజేశారు.

## వైకాపా జిల్లా అధికార ప్రతినిధిగా 'కోట'

ఆముదాలవలస, జనవరి 11 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా వైసీపీ అధికార ప్రతినిధిగా తమ్మయ్యపేట గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు కోట గోవిందరావు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆ పార్టీ కార్యాలయ వర్గం శనివారం తెలిపింది. వైసీపీలో సీనియర్ కార్యకర్తగా ఉన్నందుకు పార్టీ గుర్తించిందని ఈ సందర్భంగా కోట గోవిందరావు తెలిపారు. నాకు ఈ అవకాశం కల్పించినందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి మాజీ శాసనసభాపతి తమ్మినేని సీతారాంకు, జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్‌కు కోట గోవిందరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ పార్టీ విజయానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. జిల్లాలో వైకాపా పార్టీని పూర్వ వైభవానికి తేవడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## ధాన్యం సేకరణ వేగవంతం చేయాలి : మంత్రి

కోటబొమ్మాళి, జనవరి 11 ప్రభాతవార్త



జిల్లాలోని ప్రతి రైతు దగ్గర నుంచి ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ, మత్స్యకార, పశుసంవర్ధకశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. స్థానిక ఎన్టీఆర్ కార్యాలయంలో శనివారం రాష్ట్ర ఉన్నతాధికారులతో చరవాణిలో మాట్లాడుతూ సాంకేతిక సమస్యలు ఉంటే త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అవసరమైన ట్రాక్ షీట్లు అందించాలని ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని చెప్పారు. రైతు ఇంట పండగ వాతావరణం కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అన్నారు. రైతు ధాన్యం అమ్మిన నాలుగు గంటల్లోనే వారి ఖాతాలో జమ చేస్తున్నామని అన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన రీతిలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ప్రధానంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని వినతులు వచ్చాయి. నూతన గృహాలు మంజూరు చేయాలని ప్రజల నుంచి పెద్దఎత్తున వినతులు అందాయని, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కింజరాపు హరివరప్రసాద్, ఎల్.ఎల్. నాయుడు, బగాది శేషు, నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కేరళ స్కూల్‌లో అంగరంగ వైభవంగా సంక్రాంతి వేడుకలు

ఆముదాలవలస, జనవరి 11 ప్రభాతవార్త



సరుబుజ్జిలి మండలం రొట్టవలస గ్రామంలో గల కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శనివారం సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ బెవర హరినారాయణ మాట్లాడుతూ సంక్రాంతి అనగా నూతన క్రాంతి అని సూర్యడు మకర రాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రమణం అంటారు. అయితే ఈ సక్రమణాన్నే సంక్రాంతి అంటారు. సూర్యుడి చుట్టూ భూమి పరిభ్రమించే మార్పు క్రమంలో తన చుట్టూ తాను కూడా తిరుగుతుంది. అందువలన సూర్యుడు ఆరు నెలలు ఉత్తరం వైపు, ఆరు నెలలు దక్షిణం వైపు కనిపిస్తాడు.ఇలా ఉత్తరం వైపు కనిపించే క్రమమే ఉత్తరాయణమని, దక్షిణం వైపు కనిపించే క్రమం దక్షిణాయణమని అంటారని తెలిపారు. మనకు ఒక సంవత్సరం కాలం అయితే దేవుళ్లకు ఒక రోజు. అయితే ఒక రోజులో పగలు అనేది ఉత్తరాయణం. రాత్రి అనేది దక్షిణాయణం. ఈ ఉత్తరాయణమనేది అందుకే మనకు అంత ముఖ్యం. ఈ రోజు కోసమే భీష్ముడు ఎదరు చూసి ఉత్తరాయణ పుణ్య ఘడియలలోనే పరమపదించారని సీజీఎంజీఆర్ వసంత అన్నారు. ఈ పండుగను పెద్ద పండుగగా ఆంధ్రులు జరుపుకుంటారు. సంక్రాంతిని మూడు రోజుల పాటు ఎంతో ఆనందంగా చేసుకుంటారు. మొదటి రోజు భోగి, రెండవ రోజు మకర సంక్రాంతి, మూడవ రోజు కనుమ, కొన్ని ప్రాంతాల్లో నాల్గవ రోజు ముక్కనుమగా జరుపుకుంటారు. ఈ మూడు రోజుల్లో మొదటి రోజు భోగి మంటలతో, రెండవ రోజు పొంగలి, పిండివంటలతో, పితృదేవతల, దేవుళ్ల పూజలతో మూడవ రోజు గోపూజలతో మూడు రోజుల పండుగ ఎంతో ఆనందంగా కొనసాగుతుందని అన్నారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా భోగి మంటలు వేసి, రంగురంగుల ముగ్గులతో విద్యార్థులు సందడి చేశారు. స్కూల్ ఆవరణ అంతా సంక్రాంతికి ముందే సందడితో నిండిపోయింది. ప్రిన్సిపాల్ బెవర కృష్ణవేణి, ఉపాధ్యాయులు నారాయణరావు, చరణ్, రాజు, శరత్, వెంకటకృష్ణ, తిరుపతిరావు, మల్లేశ్వరరావు, జయకృష్ణ, స్వర్ణ, వరలక్ష్మీ, లావణ్య, అఖిల, రాజేశ్వరి, కె.రాజేశ్వరి, తులసి, కుమారి, సంజన, హేమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

## విండ్‌ఫ్రీ ఎయిర్ కండిషనర్లును విడుదల చేసిన శామ్‌సంగ్

గార, జనవరి 11 ప్రభాతవార్త

నిద్ర దశల ప్రకారం ఉష్ణోగ్రతను సర్దుబాటు చేయడం ద్వారా రాత్రంతా ఆహ్లాదకరమైన నిద్రను ప్రోత్సహించడానికి శామ్‌సంగ్ 'గుడ్‌స్లీప్' మోడన్ ప్రవేశపెట్టింది. వినియోగదారులు తమ ఎయిర్ కండిషనర్‌లను వారి గెలాక్సీ వాచ్ సిరీస్‌తో కనెక్ట్ చేయడానికి మరియు వారు నిద్రలోకి జారుకున్నప్పుడు 'గుడ్ స్లీప్' స్వయంచాలకంగా పని చేయడానికి వీలు కల్పిస్తోంది. 'గుడ్ స్లీప్' మోడ్ ఒక వ్యక్తి నిద్ర పోతున్నప్పుడు ఇండోర్ ఉష్ణోగ్రతను హెచ్చుతగ్గులకు గురి చేస్తుంది. నిద్రలో 5 దశలు ఉంటాయి. గెలాక్సీ వాచ్ సిరీస్‌తో కనెక్ట్ చేయడం వల్ల వినియోగదారులు రిమోట్‌ల ద్వారా మాన్యువల్ సర్దుబాట్లు లేకుండా 'గుడ్‌స్లీప్' మోడ్ యొక్క ప్రయోజనాలను సజావుగా ఆస్వాదించవచ్చు.

## ఊళ్లకు వెళ్లే ప్రజలు జాగ్రత్తలు వహించండి

సంతకవిటి, జనవరి 11 ప్రభాతవార్త



సంతకవిటి మండల ఎస్సై ఆర్.గోపాలరావు మండలంలో ఉండే గ్రామస్తులు ఎవరైనా చుట్టాలు ఇంటికి గాని, ఊరికి గాని, క్యాంపులకు గాని వెళ్లేటప్పుడు మీ అభరణాలు జాగ్రత్తపర్చుకుని లేక మీతోనైనా పట్టుకుని వెళ్లవల్సిందిగా సూచించడం జరిగింది. ఆభరణాలను సురక్షితమైన ప్రాంతాల్లో పెట్టుకోవాలి. ఎందుకంటే పండగల్లో పేకాటలు, మందుబాబులు ఎక్కువగా ఉంటారు. కాబట్టి మీ వస్తువులను జాగ్రత్త పర్చుకోవల్సిందిగా ఎస్సై ఆర్.గోపాలరావు సూచించారు. అలాగే పండగల్లో కోడిపందాలు, పేకాటలు ఆడిన వారికి చట్టరీత్య తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. అలాగే పండగ తర్వాత గ్రామదేవతల పండగల్లో బోకు బొమ్మాట్లుగాని, అట్ట అట్ల గాని ఆడిన అలాగే పండగల్లో గాని ఎవరైనా స్టేజీలు వేసి డ్యాన్సు చేసిన స్టేజ్ పర్మిషన్ తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో పెట్టుకోవల్సిందిగా సూచించారు. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించి ఎటువంటి పనులు చేసినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై సూచించారు.

## 1.5 కేజీల గంజాయితో వ్యక్తి అరెస్ట్



సంతకవిటి, జనవరి 11 ప్రభాతవార్త

సంతకవిటి పోలీస్‌స్టేషన్ పరిధిలో పొనుగుటివలస గ్రామం జిఎంఆర్ కళాశాల వెనుక వైపు ఉన్న మామిడికాయ తోపులో పాలకొండకు చెందిన దుర్గాప్రసాద్ అనే వ్యక్తి నుంచి 1.5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని అతన్ని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ రైడ్‌లో సంతకవిటి ఎస్సై ఆర్.గోపాలరావు, రాజాం రూరల్ సీఐ హెచ్.ఉపేంద్ర పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తా



కోటబొమ్మాళి, జనవరి 11ప్రభాతవార్త

పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యచరణ కార్యదర్శి పొన్నాన మోహనరావు అన్నారు. ఆయన శనివారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాసు,మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్‌లు తనపై నమ్మకంపై అప్పగించిన బాధ్యతను బాధ్యతహితంగా నిర్వహిస్తానని ఆయన అన్నారు. అలాగే రానున్న ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపునకు కృషి జరుపుతానని ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపారు.

## 108 గంగాలాలతో కూడారై ప్రసాదం పంపిణీ

రేగిడి, జనవరి 11 ప్రభాతవార్త



ధనుర్మాసంలో కూడారై విశిష్టమైనదని వైష్ణవాచార్య పీఠాధిపతి తిరుమల రంగనాదాచార్యులు అన్నారు. శనివారం పనసలవలస గ్రామంలో ఉన్న శ్రీరాజవేణు గోపాలస్వామి ఆలయంలో 108 గంగాలాలతో కూడారై ప్రసాదం స్వామి వారికి నివేదిన చేసి భక్తులకు పంపిణీ చేసారు. పాలు, బియ్యం, బెల్లం, నెయ్యి కలిపిన ప్రసాదం తినడం వల్ల ధనుర్మాస ఫలం లభిస్తుందని ప్రతీతి అని ఆయన పేర్కొన్నారు. అందరూ కలిసి ప్రసాదం తయారు చేసుకుని తినడం వల్ల గోదాదేవి అనుగ్రహం లభిస్తుందని రంగనాదాచార్యులు అన్నారు. కార్యక్రమంలో తిరుమల కౌసల్యదేవి, ప్రధాన అర్చకులు పీసపాటి రవి ఆచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యంపై కేసు నమోదు

సీతంపేట, జనవరి 11 ప్రభాతవార్త

సీతంపేట పాత ఎస్టీవీధికి చెందిన ఒక మహిళ అదృశ్యంపై వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని సీతంపేట ఎస్సై అమ్మన్నరావు శనివారం తెలిపారు. ఎస్సీ వీధికి చెందిన బిడ్డక సూరమ్మ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందని ఆ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని అన్నారు.

## ఇచ్ఛాపురం వైసీపీ అధికార ప్రతినిధిగా నేతాజీ

కవిటి, జనవరి 11 ప్రభాతవార్త



ఇచ్ఛాపురం నియోజకవర్గ వైసీపీ అధికార ప్రతినిధిగా కవిటి మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పూడి నేతాజీని నియమించారు. ఈ మేరకు శనివారం అధికార ప్రకటన వెలువడింది. ఈ సందర్భంగా పూడి నేతాజీ 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ తనను అధికార ప్రతినిధిగా నియమించడం పట్ల కృషి చేసిన జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, జిల్లా పరిషత్ చైర్మన్ పిరియా విజయ, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావులకు తమ కృతజ్ఞతలను తెలిపారు. చిత్తశుద్ధితో శ్రమించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## ట్రూ హ్యాండ్స్ ఫౌండేషన్ ఉదారత

కవిటి, జనవరి 11 ప్రభాతవార్త



ట్రూ హ్యాండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ కృష్ణంరాజు ఆరోగ్య సేవలు పట్ల సామాజిక కార్యక్రమాల పట్ల తమ ఉదారత చాటుకుంటున్నారు. శనివారం మండలం మాణిక్యపురం పంచాయతీలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన మౌలిక వసతులైన పది మంచాలు, పది పరుపులు, 10 స్టాండ్లు, ఇతరత్రా సామాగ్రిని అందజేసి తమ ఉదారతను చాటారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్, లలితశ్రీ, కానిస్టేబుల్ రామారావు, సర్పంచ్ లలిత దేవరాజ్ సాహు, ఎంపీటీసీ సత్యవతి సంతోష్, గ్రామపెద్దలు బృందావన్ దొలై, మాజీ ఎంపీపీ పీఎం తిలక్, రత్నాకర్, లక్ష్మణ్‌సాహులతో పాటు గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా జగన్

కవిటి, జనవరి 11 ప్రభాతవార్త



కవిటి మండలం ఎర్రగోవిందపుట్టుగ గ్రామంలో ఓ నిరుపేద కుటుంబంలో పెద్దను కోల్పోయి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న వారికి నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు, కంచిలి మండలం ఎక్కల గ్రామానికి చెందిన నెయ్యిల బెహరా జగన్నాథ్ అండగా నిలిచారు. ఎర్రగోవిందపుట్టుగలో బడంకాయల శ్రీనివాసరావు అనే అంగవైకల్యుడు ఇటీవల తీవ్ర అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. ఎవరు సహాయం లేక తీవ్ర ఇక్కట్లు పడుతున్న విషయం తెలుసుకుని జగన్ శుక్రవారం ఆ కుటుంబానికి రెండు నెలలకు సరిపడా రెండు బియ్యం ప్యాకెట్లు, కిరాణా సరుకులు అందజేశారు. ఎటువంటి కష్టం కలిగినా ఆదుకుంటామని మృతుడు భార్య భూలక్ష్మికి భరోసా ఇచ్చారు. జగన్ సహాయం పట్ల ఆ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్రి కేశవరావు, బల్ల జానకిరావు, మద్ది ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అశోక్‌కు సన్మానం

సోంపేట, జనవరి 11 ప్రభాతవార్త



ఇచ్ఛాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్‌బాబుకు సోంపేట మండలం రామయ్యపట్నం మత్స్యకార గ్రామంలో మహిళలు శనివారం ఘనంగా సన్మానించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించేందుకు ఆ గ్రామానికి వెళ్లిన ఆయనకు గ్రామానికి చెందిన మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్ఛాపురం నియోజకవర్గంలో తన హ్యాట్రిక్ విజయానికి మత్స్యకారులే ప్రధానం అన్నారు. మీ సహకారం అండదండలు తనకు సంపూర్ణంగా ఉన్నాయని మత్స్యకారులు అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని, ఎవరికి ఎప్పుడు ఏకష్టం వచ్చినా తన వద్దకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ్ కార్పోరేషన్ చైర్మన్ దాసరి రాజు, టీడీపీ సీనియర్ నాయకులు జీకే నాయుడు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి సూరాడ చంద్రమోహన్, మద్దు రాజారావు, నిట్ట గోపాల్, మాజీ ఎంపీపీ చిత్రాడ శ్రీనివాసరావు, మండల టీడీపీ అధ్యక్షులు నాగేశ్వరరావు, జనసైనికులు బైపల్లి ఈశ్వరరావుతో పాటు పలువురు టీడీపీ అభిమానులు, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అలరించిన గాత్రకచేరి



ఇచ్ఛాపురం, జనవరి 11 ప్రభాతవార్త

బెల్లుపడ శివానంద గిరిపై నిర్వహించిన అనపాన మణికుమారి బృందం గాత్రకచేరి అలరించింది. తేలుకుంచికి చెందిన ధనుర్ధర బాడిత్య, దమయంతి బాడిత్య 50వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా భజన కార్యక్రమం నిర్వహించారు. చైర్మన్ చిన్నా గురుస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళాకారులు హైమా, గుణశ్రీ, దేవేంద్ర, హేమంత్, నితిన్‌లు గాత్ర వాయిద్య సహకారం అందించారు.

## స్వామి వివేకానంద జయంతి వారోత్సవాలు

జలుమూరు/నరసన్నపేట, జనవరి 11 ప్రభాతవార్త



స్వామి వివేకానంద 162వ జయంతి వారోత్సవాలు సామాజిక సమరసత వేదిక సభ్యులు, నరసన్నపేట మండలం, ఉర్లాం గ్రామం రాజవీధిలో గీతిక ట్రావెల్ లైన్స్ ఆవరణలో జరిగాయి. ఈ కార్యక్రమం సామాజిక సమరసత సభ్యులు పెంట హాటకేశం మాస్టారు, బార్ల వేణుగోపాల రావు, పల్లి తవిటిరాజు, బంకుపల్లి వెంకటసూర్యప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో జరిగాయి. గ్రామ సర్పంచ్ మరియు పురజనులు,యువకులు పాల్గొని ప్రసంగించారు. స్వామి వివేకానంద బోధనలు వివరించారు.

## వాహన తనిఖీల్లో పట్టుబడిన మద్యం సీసాలు

కొత్తూరు, జనవరి 11 ప్రభాతవార్త

కొత్తూరు మండలం కలిగాం కూడలి వద్ద శనివారం జరిగిన వాహన తనిఖీల్లో కొత్తూరు ఎస్సై మహమ్మద్ అమీర్ అలీ మద్యం సీసాలు పట్టుకున్నట్లు తెలిపారు. ఈ వాహన తనిఖీల్లో మండలానికి చెందిన కలిగాం గ్రామానికి చెందిన మొదలవలస పాపారావు 13 క్వార్టర్ బాటిళ్లు, ఐదు బీరు బాటిళ్లు తరలిస్తుండగా పట్టుబడ్డాడు. పట్టుబడిన మద్యాన్ని ఆయన వద్ద నుంచి స్వాధీన పర్చుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

శ్రీకాకుళం వార్త



## పోలీస్ జాగిలంతో విస్తృత తనిఖీలు

ఇచ్ఛాపురం, జనవరి 11 ప్రభాతవార్త



పోలీస్ జాగిలం కెనైన్‌తో విస్తృత తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీఐ ఎం.చిన్నంనాయుడు ఆధ్వర్యంలో పోలీస్ బృందం రైల్వేస్టేషన్, షాపింగ్‌మాల్స్ ముఖ్య కూడళ్లలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. గంజాయి వంటి డ్రగ్స్ అక్రమ రవాణాను అరికట్టేందుకు ఈ సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో రూరల్ ఎస్సై శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే సంక్రాంతి పండుగ రద్దీ సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇంటికి తాళాలు వేసి వెళ్లేవారు లాక్డ్ హౌస్ మోనటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్‌ఎంఎస్)లో నమోదు చేసుకోవాలని, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



## మేము సైతం...

కోటబొమ్మాళి, జనవరి 11 ప్రభాతవార్త

చిన్ననాటి నుండే సామాజిక స్పృహ కలిగి వుండాలనే యోచనతో మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 5వ తరగతి విద్యార్థులు కవిత, కుమారి, జ్యోత్స్నలు శనివారం పూర్వీకులు దురాలవాట్లు వద్దు అంటూ గీతాన్ని ఆలపించి తెలియజేశారు. వీరు మాదక ద్రవ్యాలు, ఈగల్ బృందం, 1972లపై అవగాహన కల్పిస్తూ తమ బాధ్యతను చాటుకున్నారు. చెప్పవే చెల్లమ్మ అంటూ సాగే ఈ పాట అదే పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు షన్ముఖరావు రచించి, స్వరకల్పన చేయడం గమనార్హం. చిన్ననాటి నుంచే ఇటువంటి బాధ్యతాయుత కార్యక్రమాలు చేపట్టడంతో పలువురు హర్షించారు.

## పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ

ఆముదాలవలస, జనవరి 11 ప్రభాతార్త



కూటమి ప్రభుత్వం పేదలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆముదాలవలస మండలం చిన్నజొన్నవలస గ్రామానికి చెందిన 15 కుటుంబాలకు శనివారం టీడీపీ కార్యాలయంలో ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైకోర్టు ఉత్తర్వుల మేరకు చెరువు గర్భంలో ఉన్న ఇళ్లను ఇటీవల రెవెన్యూ అధికారులు తొలగించారని, నిరాశ్రయులు అయిన కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఇళ్ల పట్టాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఒక్కో కుటుంబానికి అదే గ్రామంలో 3 సెంట్లు ఇళ్ల స్థలం మంజూరు చేసినట్లు తెలిపారు. ఇళ్ల పట్టాలు మంజూరు చేసిన కుటుంబాలకు గృహాలు నిర్మించుకునేందుకు ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం ద్వారా హౌసింగ్ పథకాన్ని మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇళ్ల పట్టాలు మంజూరు చేసిన వారందరూ త్వరితగతిన ఇళ్లను నిర్మించుకోవాలని సూచించారు. దీంతో పలు కుటుంబాలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆపద సమయంలో ఆదుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాంబాబు, ఆర్ఐ పప్పల గోవిందరావు, మండల సర్వేయర్ బొడ్డేపల్లి గోపి, వీఆర్వో సంతోష్ ఉన్నారు.

## మెళియాపుట్టి కేంద్రంగా ఐటీడీఏ ఏర్పాటు చేయాలి

### ఏఐకెఎంఎస్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, ధర్నా -మద్దతు తెలిపిన ఏఎస్‌పి రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ యోగి


మెళియాపుట్టి, జనవరి 11 ప్రభాతవార్త



మెళియాపుట్టి కేంద్రం ఐటీడీఏ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు వంకల మాధవరావు డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు కూలీ సంఘం సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో శనివారం మెళియాపుట్టిలో భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి వంకల మాధవరావు మాట్లాడుతూ శ్రీకాకుళ సాయుధ గిరిజన రైతాంగ పోరాటం తర్వాత దేశవ్యాప్తంగా ఆదివాసీలకు ఐటీడీఏలు వచ్చాయి. అయితే శ్రీకాకుళం జిల్లాకు ఐటీడీఏ లేకపోవడం బాధకరమైందని ఆయన ఆవేదన చెందారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం జిల్లాల విభజన సమయంలో ప్రజల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోలేదని ఇప్పుడున్న శ్రీకాకుళం జిల్లా ఎనిమిది నియోజకవర్గాలతో ఏర్పడింది. 16 మండలాల్లో ఆదివాసీలు ఉన్నారు. ఐదు సబ్‌ప్లాన్ మండలాలు ఉన్నాయి. ఒక్కటంటే ఒక్క గ్రామం 5వ షెడ్యూల్‌లో లేకపోవడం విచారకరమన్నారు. తక్షణమే మెళియాపుట్టి కేంద్రంగా ఐటీడీఏ ఏర్పాటు చేసి ఆదివాసీ గ్రామాలను ఐదవ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు కూలీ సంఘం చేస్తున్న ఆందోళనకు ఆదివాసీ సంక్షేమ పరిషత్ నుంచి సంపూర్ణమద్ధతుని సంఘీభావాన్ని వాబ యోగి ప్రకటించారు. ఈ ధర్నాను ఉద్దేశించి వాబ యోగి మాట్లాడుతూ ఆదివాసీలకు రూల్ ఆఫ్ రోస్టర్ ఆరు శాతం ఉంటే అందులో కూడా దొంగ సర్టిఫికేట్లుతో నాలుగు శాతం గిరిజనేతరులు ఉద్యోగాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఆదివాసి సమస్యలపై ప్రశ్నించడానికి ఆదివాసిలకు ఈ జిల్లాలో ఒక ఎస్టీ నియోజకవర్గం కూడా లేకపోవడం అన్యాయమన్నారు. అన్ని విధాలుగా ఇప్పుడున్న జిల్లాకు మెళియాపుట్టి కేంద్రంగా ఐటీడీఏ ఏర్పాటుకు భౌగోళికంగా అన్ని విధాలుగా బాగుంటుందని అన్నారు. గిరిజనేతర కులాలు షెడ్యూలు తెగల జాబితాలో చేర్చాలని రాజకీయ నాయకులు ఓట్ల కోసం అనేక తప్పుడు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇలాంటి ప్రయత్నాలను అందరం ఐక్యంగా ఎదుర్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిపక్ష హోదాలో ఎన్నికల ప్రచారంలో శ్రీకాకుళం జిల్లాకు ఐటీడీఏ ఇస్తామని మాట నిలబెట్టుకోవాలని వాబ యోగి ప్రభుత్వానికి గుర్తు చేశారు. ఆయనతో పాటుగా సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఏఐఎంఎస్ జిల్లా అధ్యక్షులు మామిడి భీమారావు, ఐఎస్టీయు జిల్లా కన్వీనర్ జుత్తు వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణ వేగవంతం చేయాలి : మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, జనవరి 11 ప్రభాతవార్త



జిల్లాలోని ప్రతి రైతుల దగ్గర నుంచి ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ,మత్స్యకార, పశుసంవర్ధకశాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. స్థానిక ఎన్టీఆర్ కార్యాలయంలో శనివారం రాష్ట్ర ఉన్నతాధికారులతో చరవాణిలో మాట్లాడుతూ సాంకేతిక సమస్యలు ఉంటే త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అవసరమైన ట్రాక్ షీట్లు అందించాలని ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని చెప్పారు. రైతు ఇంట పండగ వాతావరణం కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అన్నారు. రైతు ధాన్యం అమ్మిన నాలుగు గంటల్లోనే వారి ఖాతాలో జమ చేస్తున్నామని అన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన రీతిలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ప్రధానంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని వినతులు వచ్చాయి. నూతన గృహాలు మంజూరు చేయాలని ప్రజల నుంచి పెద్దఎత్తున వినతులు అందాయని ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కింజరాపు హరివరప్రసాద్, ఎల్ఎల్.నాయుడు, బగాది శేషు, నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధి కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ నేతలు

రాజాం, జనవరి 11 ప్రభాతవార్త



రాజాం పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త గ్రంధి మల్లికార్జునరావు సోదరుడు గ్రంధి చిన్నబాబు సతీమణి సరస్వతమ్మ అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాన్ని ఎమ్మెల్సీ విక్రాంత్, వైసీపీ ఇన్‌చార్జ్ తలే రాజేష్ పరామర్శించారు. అలాగే ప్రముఖ వ్యాపారవేత్త కొత్త వెంకటరాజు తల్లి సూర్యకాంతం ఇటీవల కాలంలో మరణించడంతో వారి కుటుంబాన్ని కూడా పరామర్శించారు.



# సంగీత ప్రపంచంలో ఓ ప్రభంజనం..

జస్లీన్ రాయల్... సంగీత ప్రపంచంలో ఇప్పుడు ఓ ప్రభంజనం. సామాజిక మాధ్యమాల్లో ఓ సంచలనం. గాయనిగా, మ్యూజీషియన్గా, కంపోజర్గా... ఒకటేమిటి ఎన్నెన్నో పనులు చేస్తూ అందరినీ ఆకట్టుకుంటోన్న యువతరంగం. 'హేరియే.. హీరియే' పాట మ్యూజిక్ ఆల్బమ్స్ చార్ట్ బస్టర్గా నిలిచిన విషయం తెలిసిందే. తాజాగా విజయ్ దేవరకొండతో చేసిన మ్యూజిక్ వీడియో 'సాహిబా'తో మరోసారి వార్తల్లో నిలిచింది. చిన్నప్పుడు రేడియోలో పాటలు వింటూ సంగీతంపై ప్రేమ పెంచుకుందట జస్లీన్. ఫస్ట్ క్లాస్లో ఉండగానే పియానో వాయించి అందరినీ అబ్బురపరిచింది. ఆ ఇష్టం తనతో పాటు పెరిగి పెద్దదవుతూ వచ్చింది. ఎటువంటి శిక్షణ లేకుండానే... పియానో, గిటార్, మోత్ ఆర్గన్ వంటి వాద్య పరికరాలను నేర్చుకుని స్వతంత్రంగా సంగీత సామ్రాజ్యాన్ని నిర్మించుకుంది. జస్లీన్ పంజాబ్లోని లుధియానా. ఆమె కుటుంబంలో ఎవరికీ సంగీత నేపథ్యం లేదు. కానీ, ఆమె తల్లిదండ్రులు కూతురు వినసొంపుగా పాడుతుంటే చూసి ప్రోత్సహించారు. స్వతహాగా వచ్చిన ఆ కళతో కళకళలాడుతోంది. పద్నాలుగేళ్ల వయసులోనే పిల్లలకు సంగీత పాఠాలు చెబుతుంది. ఆ డబ్బుతో తనకు కావాల్సిన సంగీత పరికరాలు కొనుక్కునేది. ఢిల్లీ వచ్చాక...లుధియానాలో హైస్కూల్ పూర్తిచేసి పై చదువుల కోసం ఢిల్లీ చేరుకుంది జస్లీన్. హిందూ కాలేజ్లో బికామ్ పూర్తి చేసింది. కాలేజీ రోజుల్లో అందరూ ప్లాన్ బి గురించి ఆలోచిస్తే... తను మాత్రం మ్యూజిక్ మాత్రమే తన కెరియర్ అని స్థిరంగా నిర్ణయించుకుంది. మరోపక్క రియాల్టీషోల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకోవడం మొదలు పెట్టింది. ఇండియాస్ గాట్ టాలెంట్ ఫస్ట్ సీజన్లో సెమీ ఫైనలిస్టులలో ఒకరిగా నిలిచిపోయిన అందరి దృష్టిని ఆకర్షించింది. తన ప్రతిభతో 'వన్ ఉమన్ బ్యాండ్'గా గుర్తింపు తెచ్చుకుంది.



బాలీవుడ్లో అడుగుపెట్టాలన్నది నా కల. అయితే, అది అంత తేలిగ్గా నెరవేరలేదు. నేను మ్యూజిక్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టేటప్పుడు ఎలాంటి రిపరెన్సులూ లేవు సరే... కేవలం నా మీద నాకు ఉన్న నమ్మకంతోనే ఇక్కడకు వచ్చా. కానీ, కెరియర్ ఆరంభంలో అందరిలానే నేనూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా. సమావేశాలకు వెళ్లడానికి చాలా కష్టపడేదాన్ని. ఇంటి అద్దె కట్టడానికి కూడా ఇబ్బంది పడ్డా. నా కష్టమే నన్ను నిలబెట్టిందని నమ్ముతున్నా. కొన్నిసార్లు వెనక్కి వెళ్లిపోదామా అని కూడా అనుకున్నా అని గతం గుర్తు చేసుకుంటుంది జస్లీన్. అయితే, ఎక్కడా శిక్షణ తీసుకోకపోవడం అవకాశాలు రాకపోవడానికి కారణమే అయినా.. తన సహజ ప్రతిభను మాత్రం ఎవరూ అడ్డుకోలేకపోయారు. ఎంటివిలో ప్రసారమైన 'పంచీ హో జావా' ఆల్బమ్ మంచి పేరు తెచ్చింది. దీన్ని జసినే స్వయంగా సామాజిక రాసుకుని కంపోజ్ చేసింది. ఈ పాట ఆత్మవిశ్వాసానికీ, స్వేచ్ఛకు ప్రతీకగా చెబుతూ.... మాధ్యమాల్లో పెద్ద ఎత్తున ట్రెండ్ అయ్యింది. అదే తనకి ఖూబ్సూరత్లో పాడే అవకాశం తెచ్చిపెట్టింది. ఇది విజయవంతం కావడంతో సినిమా అవకాశాలూ వరుస కట్టాయి. 'బార్ బార్ దేఖో'తో బాలీవుడ్లో కంపోజర్గా బ్రేక్ వచ్చింది. ఆపై 'అస్సి సజ్నా', రంజా, 'లవ్ జిందగీ', 'నచ్ దేనే సారే', 'దిన్ షగనా దా'... అన్నీ హిట్లే, ఫోక్, పాప్, ఆధునిక సంగీతాల్ని మేళవించి జస్టిన్ చేసే ప్రయోగాలు ఈ తరం గుండెల్లో చెరగని ముద్రవేశాయి. ప్రైవేట్ వీడియో సాంగ్స్, ఆల్బమ్స్ విడుదల చేస్తూ యువతను హుషారెత్తిస్తోంది. అలా 'హే బాబా', 'హేరియే హీరియే' విశేషంగా ఆకట్టుకోగా... తాజాగా విజయ దేవరకొండ 'సాహిబా' పాట వైరల్ అవుతోంది. విడుదలైన రెండువారాల్లోనే దాదాపు రెండుకోట్ల వ్యూస్ సంపాదించుకుంది. పంజాబీ, హిందీ, బెంగాలీ, గుజరాతీలతో పాటు ఇంగ్లీషులోనూ పాటలు పాడింది జస్లీన్. మహిళా మ్యూజిక్ డైరెక్టర్గా ఫిల్మ్ ఫేర్ అవార్డునీ అందుకుంది.. 'కష్టానికి భయపడి వెనకడుగు వేస్తే... మనమేంటో మనమే తెలుసుకోలేం. అవకాశాలు ఎవరూ ఇవ్వరు మనమే అందుకోవాలి' అని చెబుతోంది జస్లీన్! *

## తిరుప్పావై

### 29వ పాశురము




శిత్తుం శిఱుకాలే వందున్నైచ్చేవిత్తు,
ఉన్
పొత్తామరై యడియే పోత్తుం
పారుళ్ కేళాయ్
పెత్తం మేయుత్తుణ్ణుం
కులత్తిల్ పిఱందు, నీ
కుత్తేవల్ ఎంగళై క్కొళ్ళామల్
పోగాదు,
ఇత్తెపఱై కొళ్వా నన్నుగాణ్ గోవిందా,
ఎత్తైక్కు మేళఱు పిఱవిక్కుం,
ఉందన్నోడు
ఉత్తోమేయావోం ఉనక్కేనాం
ఆట్చెయ్వోం
మత్తైనం కామంవగళ్ మత్తేలో
రెంబావాయ్.

బాగా తెలవారకముందే వచ్చి మిమ్ములను సేవించాలి. తామరపూలవంటి సుందరము లైనట్టి పాదములకు వందనములు, మేము వచ్చిన కారణము తెలుపు వారు. పశువులను మేపుతూ జీవనం సాగించు గోపకుల వంశములో పుట్టిన మీరు అంతరంగ కైంకర్యములు మాచే స్వీకరించుట తగదు. నేడు 'పరఖి తీసుకొని వెళ్ళుటకు రాలేదు. ఓగోవిందా ఏడేడు జన్మలు మీతో విడిపోని బంధము మాకు కావలెను. దాస్యముచేయ దలచాము. మా ఇతర కోరికలను పోగొట్టుము.

ఫలం: "సంపూర్ణ శరణాగతి"


## రంగ వల్లి





ఎం. హారతి
మంగళంపాడు
నెల్లూరు జిల్లా


14 చుక్కలు 2 వరుసలు 2 వరకు పరి చుక్కలు





- కవిత పుల్లమరాజు
పీతారాంబాగ్

17 చుక్కలు 5 వరుసలు ఇటు అటు వదిలి 6 వరకు





జి. పద్మావతి
విశాఖపట్నం

14 చుక్కలు 6 వరకు సందు చుక్కలు


# పండగ తీపి రుచులు

ఏ ప్రత్యేక సందర్భం వచ్చినా ఏవేవో వంటలు చేస్తుంటాం. మళ్లీ పండుగ వరకు గుర్తిండిపోవాలి. ఆత్మీయులతో కబుర్లు చెబుతూ పసందైన మిఠాయిలు తింటుంటే.. అంతకంటే మజా ఏముంటుంది? అందుకే మీ కోసం ఈ స్పెషల్ రెసిపీలు.

## యాపిల్ డిలైట్

**కావలసినవి:** మైదా అర కప్పు, మిల్క్ మెయిడ్ 200 గ్రాములు, చిక్కటి పాలు ముప్పావు కప్పు, యాపిల్స్ 3, బాదం, జీడిపప్పు పలుకులు కప్పు, బటర్ 50 గ్రా, దాల్చినచెక్క పొడి అర చెంచా, బేకింగ్ పౌడర్ చెంచా టాపింగ్ కోసం: మైదా, బటర్, పంచదార పొడి 2 టేబుల్స్పూన్ల చొప్పున

**తయారీ:** యాపిల్ పండ్ల చెక్కు, విత్తనాలు తీసి ముక్కలుగా కోసుకోవాలి. మిక్సింగ్ బౌల్లో మైదా, మిల్క్ మెయిడ్, పాలు, బటర్, బేకింగ్ పౌడర్, దాల్చినచెక్క పొడి, యాపిల్ ముక్కలు, బాదం, జీడిపప్పు పలుకులు వేసి కలపాలి. బేకింగ్ డిష్లో వెన్న రాసి.. యాపిల్ మిశ్రమాన్ని సమంగా సర్దాలి. ఒక ప్లేటులో పంచదార పొడి, బటర్, మైదాలను కలిపి.. యాపిల్ మిశ్రమం పైన చల్లాలి. అవెన్లో 180 డిగ్రీ వద్ద ప్రీహీట్ చేసి.. అరగంట బేక్ చేయాలి. అంతే.. బంగారు రంగులో నోరూరించే యాపిల్ డిలైట్ సిద్ధం.



## సోహాల్ హాల్వా

**కావలసినవి** గోధుమపిండి, పురా, మిల్క్ పౌగర్ 4 టేబుల్స్పూన్ల చొప్పున, పంచదార కప్పున్నర. నెయ్యి కప్పు, పిస్తా బాదం, జీడిపప్పు పలుకులు కప్పు

**తయారీ** ఒక పాత్రలో గోధను పిండి, మైనా, మిను కలపాలి. ఫ్యాన్లో నెయ్యి, పంచదార . గోధుమపిండి, మైదా, మిల్క్ పౌడర్ల మిశ్రమం చేసి కలియ తిప్పుతూ రెండు నిమిషాల తర్వాత దించాలి. చిన్న బౌల్స్ నెయ్యి రాసి, డ్రైఫ్రూట్స్ పలుకులు వేయాలి. వాటి మీద హల్వా వేసి సమంగా సర్దాలి. అంతే.. రుచికరమైన మిఠాయిని ఆస్వాదించండి.



## ధార్వాడ్ పేడా

**కావలసినవి:** తరిగిన పనీర్ 2 కప్పులు, ఖోయా కప్పు, పంచదార ఒక కప్పు 2 టేబు ల్స్పూన్లు, నెయ్యి 2 చెంచాలు, పాలు 6 టేబుల్ స్పూన్లు, యాలకుల పొడి పావుచెంచా


**తయారీ:** కడాయిలో స్పూన్ నెయ్యి వేడిచేసి పన్నీరు లేత గోధుమ రంగులోకి మారే వరకూ వేయించాలి. అందులో పంచదార, 2 టేబుల్ స్పూన్ల పాలు జతచేసి కలుపుతుండాలి. పనీర్ క్రిస్పీ అయ్యాక దించాలి. చల్లారాక 2 టేబుల్స్పూన్ల పాలు జతచేసి గ్రైండ్ చేయాలి. ప్యాన్లో నెయ్యి, ఖోవ వేయాలి. అది దొరగా వేగాక.. పనీర్ పేస్ట్ జోడించి కలియ బెడుతుండాలి. అంత మిగిలిన పాలు, యాలకుల పొడి కూడా వేసి కలపాలి. మిశ్రమంలో తడి ఇంకిపోయి కడాయి అంచులకు అంటుకోకుండా విడిపోతున్నప్పుడుసెగ తీయాలి. మిశ్రమం కాస్త చల్లారాక.. పేడా చేసుకుని పంచదారలో ముంచి తీస్తే.. తియ్యటి ఖిధార్వాడ్ పేడఖి రెడీ. కర్నాటక వారి ఈ స్వీటు 175 ఏళ్ల చరిత్ర ఉంది.



## రాజ్ భోగ్

**కావలసినవి:** పాలు లీటర్, పంచదార కప్పున్నర, యాలకుల పొడి అర చెంచా, కుంకుమపువ్వు కొద్దిగా, నిమ్మరసం చెంచా, రోజ్ వాటర్ కొన్ని చుక్కలు, గుల్కంద్ చెంచా, బాదం, పిస్తా పలుకులు చారెడు

**తయారీ:** మరుగుతున్న పాలలో నిమ్మరసం వేయాలి. విరిగిన పాలను వడకట్టాలి. అందులో చల్లటి నీళ్ల పోసి మరోసారి వడకడితే పులుపు వాసన పోతుంది. ఈ పన్నీరు పావుగంట పక్కనుంచాలి. ఈలోగా పంచదారలో యాలకుల పొడి, కుంకుమపువ్వు, 4 కప్పుల నీళ్ల పోసి మరిగించాలి. ఇప్పుడు పన్నీర్ ను నాలుగైదు నిమిషాలు చపాతీపిండిలా కలపాలి. బాదం, పిస్తా పలుకుల్లో గుల్కంద్, రోజ్వాటర్, కొంచెం పంచదార సిరప్ కలిపి.. చిన్న బాల్స్ చేసుకోవాలి. పనీర్ను చిన్న అప్పల్లా చేయాలి. మధ్యలో డ్రైఫ్రూట్స్ బాల్ ఉంచి గుండ్రంగా కప్పేయాలి. అన్నీ అయ్యాక పంచదార సిరప్ లో వేసి సన్న సెగ మీద పది నిమిషాలు ఉడికించి సెగ తీయాలి. చల్లారాక ఏడెనిమిది గంటలు ఫ్రిజ్లో ఉంచాలి. బయటకు తీసి మిగిలిన బాదం, పిస్తా పలుకులతో గార్నిష్ చేస్తే వహ్వా అనిపించే "రాజ్భాగ్ రెడీ.



## నెయ్యప్పమ్


**కావలసినవి:** బియ్యప్పిండి కప్పు, మైదా, మొక్క జొన్న పిండి అర కప్పు చొప్పున, బెల్లం పావు కిలో, కొబ్బరి ముక్కలు 2 టేబుల్ స్పూన్లు, నల్ల నువ్వులు, నెయ్యి టేబుల్ స్పూన్ చొప్పున, యాలకుల పొడి అరచెంచా, ఉప్పు, బేకింగ్ సోడా చిటికెడు, నూనె వేయించేందుకు సరిపడా

**తయారీ:** బెల్లంలో కొన్ని నీళ్ల పోసి మరిగించి ఆ నీటిని వడకట్టాలి. అందులో బియ్యప్పిండి, మైదా, మొక్క జొన్న పిండి, యాలకుల పొడి, ఉప్పు, బేకింగ్ సోడా వేసి మళ్లీ మళ్లీ కలపాలి. కొబ్బరి ముక్కలు, నువ్వులను నేతిలో వేయించి.. వాటిని కూడా పిండిలో కలపాలి. ఈ పిండిని కాగుతున్న నూనెలో గరిటెడు చొప్పున వేసి.. రెండు వైపులా వేయించుకోవాలి. అంతే తియ్యటి 'నెయ్యప్పమ్' తిని ఆనందించడమే తరువాయి.



## చిలగడ గులాబ్జామ్

**కావలసినవి.** చిలగడదుంపలు రెండు, మైదాపిండి రెండు టేబుల్ స్పూన్లు, పంచదార కప్పు, బేకింగ్ సోడా, యాలకుల పొడి చిటికెడు చొప్పున, నెయ్యి అరటీస్పూన్, నూనె వేయించడానికి సరిపడా . **తయారీ:** పిల్లలతోపాటు పెద్దలూ ఎంతో ఇష్టంగా గులాబీలను తింటారు. ఎప్పుడూ చేసే పద్ధతిలో కాకుండా ఇలాచేస్తే రుచితోపాటు ఆరోగ్యానికీ మంచిది. ఒకటి తిన్న తర్వాత మరోటి కావాలంటారు. ఇంతకీ వీటినెలా చేయాలంటే.. చిలగడదుంపలను మరీ మెత్తగా కాకుండా ఆవిరి మీద ఉడికించుకోవాలి. (చాలామంది వీటిని నీళ్లతోనే ఊడికి. అలాచేస్తే దీంట్లో ఉంటే పోషకాలన్నీ నీళ్లతోపాటు బయటకు వెళ్లిపోతాయి), ఊడిన తర్వాత తొక్క తీసి.. మెత్తగా మెదుపుకుని మైదాపిండి వేసి ముద్దలా కలపాలి. పిండి పల్చగా ఉంటే మరికాస్త వేయొచ్చు. తర్వాత నెయ్యి వేసి కలపాలి. పిండిలో నుంచి చిన్న ముద్దను తీసుకుని గుండ్రంగా లేదా గుడ్డు ఆకారంలో గులాబీలు చేయాలి. కడాయిలో నూనె పోసి వేడిచేసి సిద్ధంగా ఉన్న ఉండలు వేసి తక్కువ మంట మీద వేయించాలి. ఒకేసారి ఐదారు ఉండలకు మించి వేయకుండా..గోధుమరంగులోకి వచ్చేంత వరకూ వేయించాలి. ఇతే ఇలా అన్నీ అయిన తర్వాత తీసి పక్కన పెట్టుకోవాలి. గిన్నెలో పంచదార, కప్పు నీళ్ల పోసుకుని మరిగించాలి. దీంట్లో యాలకుల పొడి వేసి., లేత పాకం వచ్చేంత వరకూ మరగనివ్వాలి. ఇప్పుడు స్టాఫ్ చేసి.. సిద్ధంగా ఉన్న గులాబ్జామ్లను ఈ పాకంలో వేసి గంట నుంచి రెండు గంటలపాటు బాగా నాననివ్వాలి. అంతే నోట్లో వేస్తేనే కరిగిపోయేలా ఉంటే గులాబీలు సిద్ధిస్తాయి. అందరూ ఎంతో ఇష్టంగా తినే వీటిని మైదాపిండితో కాకుండా ఇలా చిలకడదుంపతో చేయడం వల్ల ఆరోగ్యానికీ ఎంతో మంచిది. *



# మట్టి సారాన్ని పెంచాలి !

బాల్కనీలోనో, టెర్రస్ మీదో మొక్కలను పెంచాలని ఉత్సాహపడేవారు చాలామందే. తీరా నాటక పూలూ, కూరగాయలు, పళ్లు... స్థిరంగా రాకపోయేసరికి అక్కడితో వదిలేస్తారు. అయితే, ఇందుకు కారణం ఆ మట్టిలో సారం లేకపోవడం కావొచ్చు. వంటింటి వస్తువులతో ఎలా బలం పెంచొచ్చోతెలుసుకుందామా?

**అరటి తొక్కలు:** గులాబీ, చామంతి, కనకాంబరాలు... వంటి పూలు నిండుగా విరబూయాలంటే పొటాషియం మోతాదు మట్టిలో అవసరం.ఇది అరటితొక్కల్లో పుష్కలంగా దొరుకుతుంది. అందుకే, దీన్ని పేస్ట్ చేసి మొక్క చుట్టూ మట్టిలో కలిపితే సరి.

**కాఫీ గింజలు:** వాడేసిన కాఫీ గింజల్లో నత్రజని, మెగ్నీషియం, ఫాస్ఫరస్, పొటాషి యం, కాపర్ వంటి వస్తువులు లభిస్తున్నాయి. ఇవి నీటిని నిల్వ చేయడం, గాలి సరఫరా చేయడం వంటి ప్రయోజనాలను అందిస్తాయి.

**గుడ్డు పెంకులు:** వీటిల్లో కాల్షియం ఎక్కువ. టొమాటోలు, మిరప వంటి మొక్కలకు ఇది చాలా అవసరం. ఉడికించిన గుడ్డు నీళ్లనూ మొక్కలకు అందిస్తే సరి.చెక్కబూడిద చెక్క బూడిదలో కాల్షియం, పొటాషియం ఎక్కువగా ఉండి, ఆల్కలైనిటీని పెంచుతుంది.

**గంజికడుగు:** ఇందులోని పిండి పదార్థాలు, మేలు చేసే ఇతర పోషకాల మొక్క ఆరోగ్యంగా ఎదిగేలా చేస్తుంది.

**పెన్సిల్ పొట్టు:** సాధారణంగా పెన్సిల్ని సిడార్ ఉడ్తో తయారు చేస్తారు. ఈ పొట్టుని మొక్క చుట్టూ మట్టిలో వేస్తే... కీటకాలను తరిమేస్తాయి.

**కొబ్బరి పొట్టు:** వాతావరణంలో హెచ్చుతగ్గుల వల్ల ఒక్కోసారి మట్టి త్వరగా పొడిబారుతుంది. ఈ ఇబ్బంది లేకుండా ఉండేందుకు, అది సార వంతంగా మారేందుకు కొబ్బరి పొట్టుని మట్టి చుట్టూ మల్చింగ్ చేయాలి. దీనివల్ల కలుపు సమస్య కూడా రాదు. *



## తెలుసుకుందాం..

మన కేదైనా కష్టం వస్తే సాయం కోసమో, పరిష్కారం కోసమో స్నేహితులను ఆశ్రయిస్తాం. విపత్తులు సంభవించినప్పుడు బాధితులకు సాయం చేస్తాం. పిల్లలు ప్రమాదంలో ఉన్నప్పు రక్షించుకోవడానికి ముందుంటాం. అందుకు అవసరమైతే ఇతరుల మద్దతు కూడగట్టుకోకుండా ఈ ప్రవర్త ననే ఖిటెండ్ అండ్ బీఫ్రెండ్ఖి రెస్పాన్స్ అంటారట. ఇది ఆడవాళ్లలో ఉండే సహజ లక్షణం. దీనికి కారణం మనలోని హార్మోన్లే నట. *



# 'డాకు మహారాజ్' ప్రీ రిలీజ్ ఈవెంట్



అఖండ, వీరసింహా రెడ్డి, భగవంత్ కేసరి వంటి వరుస ఘన విజయాల తరువాత గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ మరో వైవిధ్యభరితమైన చిత్రం డాకు మహారాజ్‌తో అలరించబోతున్నారు. బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న డాకు మహారాజ్ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ఈ సందర్భంగా డాకు మహారాజ్ రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ప్రీ రిలీజ్ వేడుకలో గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ, తిరుమల తొక్కిసలాట ఘటన నన్ను ఎంతో కలిచివేసింది. ఆ ఘటనలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను. బాధాకర ఘటన చోటు చేసుకోవడంతో అనంతపురంలో తలపెట్టిన వేడుకను రద్దు చేయడం జరిగింది. నా అభిమానులు క్రమశిక్షణ కలిగిన సైనికులు. అందుకే వారు మా నిర్ణయాన్ని స్వాగతించారు. ఇన్ని లక్షల, కోట్ల మంది అభిమానులను పొందడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. ముందుగా నాకు జన్మనిచ్చి, నన్ను ఆయన ప్రతిరూపంగా మీ హృదయాల్లో నిలిపిన దైవాంశ సంభూతులు, నా తండ్రి, నా గురువు, నా దైవం నందమూరి తారక రామారావుకి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. నాన్న వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని, ఆయన మాదిరిగానే ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించుకుంటూ వస్తున్నాను. అఖండ, వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి సినిమాల్లో నేను పోషించిన పాత్రలు ప్రేక్షకులను అలరించాయి. అలాగే అప్పట్లో ఆదిత్య 369లో నేను పోషించిన కృష్ణదేవరాయ పాత్ర చిరస్థాయిగా నిలిచిపోయింది. అలాంటి పాత్ర చేస్తే బాగుంటుందనే ఆలోచన నుంచి ఈ డాకు మహారాజ్ కథ పుట్టింది. విడుదల చేసిన రిలీజ్ ట్రైలర్‌కి అద్భుతమైన స్పందన లభిస్తోంది. బాలకృష్ణ నుంచి అభిమానులు, ప్రేక్షకులు ఏం కోరుకుంటారో అందుకు తగ్గట్టుగా ఈ ట్రైలర్ ఉంది. దర్శకుడుబాబీ ఆలోచనకు తగ్గట్టుగా, కెమెరామెన్ విజయ్‌కన్నన్ తన అద్భుత పనితీరుతో సన్నివేశాలకు ప్రాణంపోశారు. తమన్ సంగీతం గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అద్భుతమైన సంగీతం అందించాడు.

# క్లీన్ ఫెస్టివల్ ఫిల్మ్ 'సంక్రాంతికి వస్తున్నాం'



విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కొలాబరేషన్ లో వస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ మూవీ సంక్రాంతికి వస్తున్నాం. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తున్నారు. జనవరి 14న సంక్రాంతికి వస్తున్నాం ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా హీరో విక్టరీ వెంకటేష్ విలేకరుల సమావేశంలో సంక్రాంతికి వస్తున్నాం విశేషాల్ని పంచుకున్నారు.

**సంక్రాంతికి వస్తున్నాం కోసం ఎంత ఎక్సయిటెడ్ గా వున్నారు?**
నా కెరీర్ ఇది మరో సంక్రాంతి. ఒక క్లీన్ ఎంటర్ టైనింగ్ ఫిల్మ్‌తో రావడం చాలా ఆనందంగా వుంది. లిటిల్ క్రైమ్ ఎలిమెంట్ న్యూ జానర్ కూడా వుంది. సినిమా జర్నీని చాలా ఎంజాయ్ చేశాను.

**ఈసారి ప్రమోషన్స్ చాలా ఎనర్జిటిక్‌గా చేయడానికి కారణం?**
ఇది నేచురల్‌గా జరిగింది. మ్యూజిక్ చాలా నచ్చింది. నాకు డ్యాన్స్ చేయడం ఇష్టం. కొన్ని మ్యూజిక్ ట్యూన్స్ వినగానే క్రేజీగా అనిపించింది. అలాగే డైరెక్టర్ అనిల్, ఇద్దరు హీరోయిన్స్.. లైవ్లీ టీం కుదిరింది. ప్రమోషన్స్‌లో ఏదైనా కొత్తగా చేయాలని అనుకున్నాం. ప్రమోషన్స్‌ని ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేయడం హ్యాపీగా వుంది.

**మీతో సాంగ్ పాడించాలనే ఆలోచన ఎవరిది?**
నైట్ రెండు గంటలకి ఆ సాంగ్ విన్నప్పుడు తెలియకుండానే డ్యాన్స్ చేశాను. ఏదో క్రేజీ ఎనర్జీ ఆ సాంగ్‌లో వుంది. సరదాగా నేనే పాడతానని అన్నాను. ఆ రోజు గొంతు బాగానే వుంది. ఇంగ్లీష్ వర్డ్స్ వుండటంతో నాకు ఇంకా ఈజీ అయ్యింది(నవ్వుతూ).

**సంక్రాంతికి వస్తున్నాం కథ విన్నప్పుడు మిమ్మల్ని ఎక్సయిట్ చేసిన ఎలిమెంట్ ఏమిటి ?**
ఎక్స్ కాప్, ఎక్స్ గర్ల్ ఫ్రెండ్, ఎక్సలెంట్ వైఫ్.. ఈ లైనే చాలా ఫ్రెష్‌గా అనిపించింది.

**మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ గురించి?**
ఇద్దరూ చాలా మంచి క్యారెక్టర్స్ చేశారు. చక్కగా పెర్ఫామ్ చేశారు. క్యారెక్టర్స్ వెరీ క్రేజీగా వుంటాయి.

**భీమ్స్ మ్యూజిక్ గురించి?**
భీమ్స్ చాలా హార్డ్ వర్క్ చేసి బెస్ట్ మ్యూజిక్ ఇచ్చాడు. తనకి ఈ సినిమా మంచి బ్రేక్ ఇస్తుందనే నమ్మకంతో చేశాడు. ఫస్ట్ ట్యూన్ వినగానే హిట్ అనుకున్నాం. అది సూపర్ బ్లాక్ బస్టర్

# 'ఒక పథకం ప్రకారం' ట్రైలర్ లాంచ్

143, బంపర్ ఆఫర్ లాంటి చిత్రాలతో ప్రామిసింగ్ హీరో అనిపించుకున్న సాయిరాం శంకర్ మరో విభిన్న చిత్రం ఒక పథకం ప్రకారం. ఈ సినిమా ట్రైలర్‌ని ఈ రోజు విడుదల చేశారు. ఓ మంచివాడి లోపల ఒక చెడ్డవాడు ఉంటాడు, ఓ చెడ్డవాడి లోపల చెడ్డవాడు మాత్రమే ఉంటాడు అనే వాయిస్ ఓవర్ తో మొదలవుతూ క్రైం, మర్డర్ కథనాలను చూపిస్తూ హీరోనే విలనా అనే సందేహంపై ముగించడం ఆసక్తికరంగా ఉంది. దర్శకుడు వినోద్ కుమార్ విజయన్ ఈ చిత్రాన్ని తన వినోద్ విహాన్ ఫిల్మ్స్ బ్యానర్‌తో పాటు గార్లపాటి రమేష్ విహారి సినిమా హౌస్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై సంయుక్తంగా నిర్మించారు. ఈ సందర్భంగా దర్శకనిర్మాత వినోద్‌కుమార్ విజయన్ మాట్లాడుతూ, ఇదొక విభిన్నమైన కథ. అడ్వకేట్ పాత్రలో సాయిరాం శంకర్, పోలీసు పాత్రలో సముద్రఖని నటన పోటాపోటీగా ఉంటుంది. ఊహించని మలుపులతో ఉత్కంఠభరితంగా తీసుకెళ్ళే క్రైం, మిస్టరీ కథనాలతో ఆద్యంతం కట్టిపడేస్తుంది. రాహుల్ రాజ్, గోపి సుందర్ పాటలు స్కోర్ అద్భుతంగా వచ్చాయి. చిత్రానికి సంబంధించిన అన్ని పనులు పూర్తిచేసుకుని ఫిబ్రవరి7న గ్రాండ్ రిలీజ్ చేయడానికి సిద్ధమవుతున్నాం అన్నారు. నటీనటులు: సాయిరాం శంకర్, శ్రుతి సోధి, ఆశిమ నర్వాల్, సముద్రఖని, రవి, పచముత్తు, భాను శ్రీ, గార్లపాటి కల్పలత, పల్లవి గౌడ సాంకేతిక నిపుణులు: డి.ఓ.పి రాజీవ్ రవి సంగీతం: రాహుల్ రాజ్ ఆర్.ఆర్ గోపి సుందర్ ఎడిటర్: కార్తీక్ జోగేశ్ సాహిత్యం: రహ్మాన్ గాయకుడు: సిద్ శ్రీరామ్, ఆర్ట్ డైరెక్టర్: సంతోష్ రామన్ పి.ఆర్. ఓ పులగం చిన్నారాయణ బ్యానర్: వినోద్ విహాన్ ఫిల్మ్స్, విహారి సినిమా హౌస్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్మాతలు: వినోద్ కుమార్ విజయన్, గార్లపాటి రమేష్ కథ, మాటలు, దర్శకత్వం: వినోద్ కుమార్ విజయన్





మృణాల్ ఠాకూర్ నయా లుక్

# కల్పర విఎఫ్‌ఎక్స్ అండ్ ఎఐ సర్వీసెస్ షురూ

సినిమా ఇండస్ట్రీలోకి వీఎఫ్ఎక్స్‌కు అధిక ప్రాధాన్యత ఏర్పడింది. ఫిల్మ్ మేకర్స్ అంతా టెక్నాలజీని ఉపయోగిస్తూ వండర్స్ క్రియేట్ చేస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో కల్పర వీఎఫ్ఎక్స్ అండ్ ఏఐ టెక్నాలజీ తమ నూతన బ్రాంచ్‌ను హైదరాబాద్‌లో లాంచ్ చేశారు డాక్టర్ మల్లీశ్వర్. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు, దర్శకులు శ్రీనువైట్ల, కరుణ కుమార్, ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ డైరెక్టర్ వందన, నటులు విక్రాంత్ రెడ్డి, రఘు కుంచె హాజరయ్యారు. మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ, 'మన తెలుగు బిడ్డ మల్లీశ్వర్ అమెరికాలో స్థిరపడి ఎంటర్‌పెన్యూర్‌గా మంచి పేరు తెచ్చుకున్నారు. ఇక్కడి నిరుద్యోగ యువతకి ఉద్యోగాలు ఇప్పించాలని నేను ఆహ్వానించగానే సిద్ధిపేటలో ఐటీ కంపెనీ పెట్టి ఎంతోమంది గ్రామీణ యువతకు ఉద్యోగాలు ఇచ్చిన డాక్టర్ మల్లీశ్వర్‌ని అభినందించాలి. మన తెలుగు చిత్ర పరిశ్రమ బాలీవుడ్, హాలీవుడ్‌తో పోటీ పడుతుంది. రాబోయే కాలంలో హాలీవుడ్‌తో మరింత పోటీని ఎదుర్కొవాలంటే.. ఇలాంటి వీఎఫ్ఎక్స్, ఎఐ టెక్నాలజీ చాలా అవసరం. సినిమా బడ్జెట్‌ను తగ్గిస్తూ.. విజువల్ ఎఫెక్ట్స్‌ను పెంచుతూ ప్రేక్షకులు అట్రాక్ట్ చేయాలంటే ఈ టెక్నాలజీ అవసరం ఉంది. ప్రస్తుతం ప్రపంచమంతా ఎఐ వెంట పరుగెడుతుంది. అమెరికా నుంచి ఇండియా వచ్చి ఇది స్థాపించిన మల్లీశ్వర్ ఇంకా ఎదగాలని, చిత్ర పరిశ్రమ ఎదుగుదలకు తనవంతు కృషి చేయాలని కోరుతున్నా. ఆర్ఆర్ఆర్ లాంటి చిత్రానికి ఆస్కార్ వచ్చిందంటే తెలుగు చిత్ర పరిశ్రమకు గర్వ కారణం. ఇలాంటి టెక్నాలజీని తెలుగు పరిశ్రమకు రావడం అభినందనీయం' అని అన్నారు. దర్శకులు శ్రీనువైట్ల మాట్లాడుతూ 'మల్లీశ్వర్ మంచి ఆలోచనతో వీఎఫ్ఎక్స్‌తో పాటు ఎఐ బ్రాంచ్‌ను ఇక్కడ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉంది. ఫిల్మ్ ఇండస్ట్రీలో తమ వంతుగా పాలుపంచుకోవడంతో పాటు అనేక మందికి ఎంప్లాయ్‌మెంట్ ఇవ్వడం సంతోషంగా ఉంది. సినిమా ఇండస్ట్రీలో ఆయనకు మంచి పేరు రావాలని కోరుకుంటున్నా' అని అన్నారు. దర్శకులు కరుణ కుమార్ మాట్లాడుతూ 'తెలుగు సినీ ఇండస్ట్రీలో వీఎఫ్ఎక్స్‌కు చాలా ప్రాధాన్యత ఉంది. టెక్నికల్‌గా మంచి వారిని గుర్తించడం సమస్యగా మారిన ఈ తరుణంలో మల్లీశ్వర్ ఈ కంపెనీ పెట్టడం హ్యాపీ. సరైన క్వాలిటీతో అనుకున్న టైమ్‌కి అవుట్‌పుట్ ఇవ్వగలగితే వారికి కాంపిటీషన్ ఉండదు. ఆల్ ద బెస్ట్' అని చెప్పారు. రఘు కుంచె మాట్లాడుతూ 'కల్పర వీఎఫ్ఎక్స్ సంస్థ ద్వారా మల్లీశ్వర్ తెలుగు చిత్ర పరిశ్రమకు ఎనలేని సేవ చేయాలని కోరుకుంటున్నా' అని అన్నారు. హీరో విక్రాంత్ రెడ్డి మాట్లాడుతూ 'గత పదేళ్ల కాలంలో చిత్ర పరిశ్రమకు వీఎఫ్ఎక్స్ అవసరం బాగా పెరిగింది. వీఎఫ్ఎక్స్ లేని మూవీ అంటూ ఉండదు.



# 'ప్రొడక్షన్ నం:1' శరవేగంగా షూటింగ్

స్ప్లాష్ కలర్స్ మీడియా, అలీనియ అవిజు స్టూడియోస్ సెటిల్ కింగ్ ప్రొడక్షన్ నం:1లో వేణుబాబు నిర్మాతగా ఘంటసాల విశ్వనాథ్ దర్శకత్వంలో పవన్‌చరణ్, జీవీ సంగీతాన్ని అందిస్తూ దిలీప్ కుమార్ చిన్నయ్య సినిమా ఆటోగ్రాఫర్‌గా పనిచేస్తూ సినిమా త్వరలో ప్రేక్షకులు ముందుకు రానుంది. ఈ చిత్రంలో ఆదర్శ పుందిర్, అశ్రిత్ రెడ్డి, ప్రియాంక సింగ్, పూజిత పుందిర్, రాజ్ గౌడ్, సునందిని, మధుసూదన్ తదితరులు కీలకపాత్రలు పోషించనున్నారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతూ అండగా త్వరలోనే ఇతర సినిమా అప్డేట్లతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్ర నటి ప్రియాంక సింగ్ మాట్లాడుతూ, నేను ఈ నిర్మాణ సంస్థలో పనిచేయడం మొదటిసారి. జీవి విశ్వనాథ్ దర్శకత్వంలో పనిచేయడం నాకు చాలా ఆనందంగాఉంది. ఈ రోజుల్లో ఇటువంటి సినిమాలు రావడం లేదు. కాబట్టి ఈసినిమా ఎంతో స్పెషల్‌గా ఉండబోతుంది. అందుకుగాను ఈచిత్రాన్ని అందరూ ఆదరిస్తారని అనుకుంటున్నాను. ఈ చిత్రంలో నటిస్తున్న తోటి నటీనటులతో, ఈ చిత్ర బృందంతో పనిచేయడం అనేది నాకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. నటి ఆదర్శ పందిరి మాట్లాడుతూ, మేము కొత్త కామెడీతో ముఖ్యంగా లింగ బేధాలపై మంచి సినిమాతో ప్రేక్షకులు ముందుకు రానున్నాము. ఈ సినిమాలో టెక్నాలజీ అనేది కీలక పాత్ర పోషించబోతుంది. త్వరలోనే థియేటర్లో కలుసుకుందాం అన్నారు. నటుడు అశ్రిత్ రెడ్డి మాట్లాడుతూ, మేమంతా ఎంతో కష్టపడి ఈ సినిమా చేస్తున్నాము. ఈ చిత్ర కథని నమ్మి సినిమా చేస్తున్నాము. మీకు కూడా నచ్చుతుంది అని అనుకుంటున్నాము. త్వరలోనే ఈ సినిమా ద్వారా థియేటర్లలో కలుద్దాము అన్నారు. నటి పూజిత పుందిర్ మాట్లాడుతూ, జెండర్ సమానత్వంపై కామెడీ రూపంలో వస్తున్న ఈ చిత్రం మంచి కామెడీతో ఉండబోతుంది. జీవి దర్శకత్వంలో పనిచేయడం నాకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. చిత్ర దర్శకుడు ఘంటసాల విశ్వనాథ్ మాట్లాడుతూ, స్ప్లాష్ కలర్స్ మీడియా బ్యానర్‌పై మేము తొలి సినిమా చేస్తున్నాము. అశ్రిత్, ఆదర్శ, ప్రియాంక సింగ్ ముఖ్య పాత్రలు పోషిస్తూ వస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 26న మొదలుపెట్టుకుని నిరంతరం పగలు రాత్రి తేడా లేకుండా 15 రోజులపాటు షూటింగ్ చేస్తూ నేటికి సగభాగం షూటింగ్ పూర్తి చేసుకున్నాము. మిగతా సగభాగం షూటింగ్ కోసం యుఎస్ వెళ్తున్నాము.



# 'గేమ్ ఛేంజర్' ఫస్ట్‌డే కలెక్షన్స్ రూ.186 కోట్లు

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, స్టార్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందిన భారీ పాన్ ఇండియా మూవీ 'గేమ్ ఛేంజర్'. భారీ అంచనాలతో సంక్రాంతి సందర్భంగా ఈ చిత్రం జనవరి 10న విడుదలైన సంగతి తెలిసిందే. ఎప్పుడెప్పుడు సిల్వర్ స్క్రీన్‌పై రామ్ చరణ్‌ను చూద్దామా! అని హ్యూజ్ ఎక్స్‌పెక్టేషన్స్‌తో ఎదురు చూసిన అభిమానులకు సినిమా నెక్ట్స్ రేంజ్‌లో ఉండటంతో సినిమా తొలి ఆట నుంచే బ్లాక్ బస్టర్ టాక్ సంపాదించుకుని బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేస్తూ దూసుకెళ్తోంది. తొలి రోజున వరల్డ్ వైడ్‌గా 'గేమ్ ఛేంజర్' చిత్రం రూ.186 కోట్ల వసూళ్లను సాధించటం విశేషం. రామ్ చరణ్ రామ్ నందన్, అప్పన్న పాత్రల్లో ఒదిగిపోయి ఓ వైపు స్టైలిష్‌గా, మరో వైపు పెర్ఫామెన్స్‌తో ఆకట్టుకున్నారు. ఇక డాన్సుల్లో ఆయన గ్రేస్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. చరణ్, ఎస్.జె.సూర్య మధ్య ఉండే ఎగ్జయిటింగ్ సన్నివేశాలు, చరణ్, కియారా మధ్య కెమిస్ట్రీ, చరణ్, అంజలి, శ్రీకాంత్ మధ్య ఉండే ఎమోషనల్ సన్నివేశాలకు ఆడియెన్స్ నుంచి సూపర్బ్ రెస్పాన్స్ వస్తుంది. అసలైన సంక్రాంతి పండుగ ముందడటంతో ఈ కలెక్షన్స్ రేంజ్ మరింత పెరుగుతుందనటంలో సందేహం లేదు. లార్జర్ దేన్ లైఫ్ సినిమాలను తెరకెక్కించటంలో స్పెషలిస్ట్ అయిన శంకర్ తనదైన పంథాలో గేమ్ ఛేంజర్ సినిమాను వావ్ అనిపించే రీతిలో వండర్ మూవీగా ఆవిష్కరించారు. ప్రతీ సీన్‌ను ఎక్స్‌ట్రార్డినరీగా సిల్వర్ స్క్రీన్‌పై తెరకెక్కించారు. అసలు సిసలైన సంక్రాంతి విన్నర్‌గా గేమ్ చేంజర్ బాక్సాఫీస్ దగ్గర జోరు చూపిస్తోంది. గేమ్ ఛేంజర్ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్ తమన్ అందించిన సంగీతం, బ్యాగ్రౌండ్ స్కోర్, తిరు ఎక్స్‌ట్రార్డినరీ విజువలైజేషన్ సినిమాను నెక్ట్స్ రేంజ్‌కి తీసుకెళ్లాయి. ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మించారు.



# 'గరివిడి లక్ష్మి' నుంచి ఐకానిక్ ఫోక్ సాంగ్

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టిజి విశ్వ ప్రసాద్, టిజి కృతి ప్రసాద్ నిర్మించిన ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం గరివిడి లక్ష్మి. ఆమె శక్తివంతమైన నటనకు ప్రసిద్ధి చెందిన హీరోయిన్ ఆనంది మరో చిరస్మరణీయమైన పాత్రను అందించబోతున్నారు. ప్రశంసలు పొందిన నిర్మాతల నేతృత్వంలోని ప్రొడక్షన్ హౌస్, ఉత్తర ఆంధ్ర ప్రాంతం లోని ప్రతిష్టాత్మకమైన సంస్కృతిని ప్రతిచోటా ప్రేక్షకులకు అందించే జానపద కళాఖండం నల జిలకర మొగ్గ విడుదల చేసింది. నల జిలకర మొగ్గ, తరతరాలు ఇష్టపడే క్లాసిక్ జానపద గీతం, కవితా సౌందర్యం, సాంస్కృతిక ప్రాముఖ్యతకు ప్రసిద్ధి చెందింది. స్వచ్ఛత, సరళత మరియు దయకు ప్రతీకగా ఉండే సున్నితమైన నల జిలకర మొగ్గతో యువతి యొక్క గాంభీర్యాన్ని పాట అందంగా పోల్చింది. ఇది ఒక శక్తివంతమైన సందేశాన్ని అందిస్తుంది స్త్రీ యొక్క సహజ ఆకర్షణ భౌతిక సంపద, నగలు లేదా అత్యంత విస్తృతమైన చీరలను కూడా మించిపోయింది. ప్రముఖ బుర్ర కథా కళాకారిణి గరివిడి లక్ష్మి యొక్క అవిశ్రాంత ప్రయత్నాల కారణంగా ఈ పాట విస్తృతమైన ప్రశంసలను పొందింది. ఉత్తర ఆంధ్ర యొక్క జానపద సంప్రదాయాలను, ముఖ్యంగా 1990లలో సంరక్షించడంలో, ప్రాచుర్యంలోకి తీసుకురావడంలో ఆమె చేసిన విశేషమైన సహకారం, ఈ ప్రాంతం యొక్క సాంస్కృతిక చరిత్రలో ఆమెకు శాశ్వతమైన స్థానాన్ని సంపాదించిపెట్టింది. ఉత్తర ఆంధ్రలోని వ్యవసాయ మరియు శ్రామిక వర్గాలకు, నల జిలకర మొగ్గ కేవలం జానపద పాట మాత్రమే కాకుండా వారి మూలాలకు గర్వం, ఆనందం, అనుబంధాన్ని అందించే అమూల్యమైన సాంస్కృతిక కళాఖండం. ఆంధ్రప్రదేశ్‌లోని ఆదోనిలో ఘనంగా జరిగిన గరివిడి లక్ష్మి ప్రారంభోత్సవం, షూటింగ్ ప్రారంభం కాకముందే సినిమా ప్రమోషన్‌లకు కొత్త ప్రమాణాన్ని నెలకొల్పింది. చరణ్ అర్జున్ సంగీతం అందించిన ఈ చిత్రం




# 'డాకు మహారాజ్'లో కొత్త బాలకృష్ణను చూస్తారు

వరుస ఘన విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ ఈ సంక్రాంతికి డాకు మహారాజ్ చిత్రంతో అలరించనున్నారు. బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవరనాగవంశీ, సాయిసౌజన్య భారీ బడ్జెట్‌తో నిర్మించారు. తమన్ సంగీతం అందించిన ఈచిత్రంలో ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్ కథానాయికలు. బాబీ డియోల్, ఊర్వశి రౌతేలా, చాందిని చౌదరి కీలక పాత్రలు పోషించారు. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన దర్శకుడు బాబీ కొల్లి, సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

**డాకు మహారాజ్ ఎలా ఉండబోతుంది?**
బాలకృష్ణ ఇమేజ్‌ని, ప్రేక్షకుల్లో ఆయన సినిమాపై ఉండే అంచనాలను దృష్టిలో ఉంచుకొని డాకు మహారాజ్ సినిమా చేయడం జరిగింది. అయితే బాలకృష్ణ గత చిత్రాలకు భిన్నంగా కొత్తగా చూపించడానికి ప్రయత్నించాము. బాలయ్య సెటిల్డ్‌గా డైలాగ్‌లు చెప్తే చాలా బాగుంటుంది. నరసింహానాయుడు, సమరసింహారెడ్డి తర్వాత సింహా ఎలా అయితే గుర్తుండే సినిమా అయిందో, డాకు మహారాజ్ కూడా అలాంటి పేరు తెచ్చుకుంటుందనే నమ్మకం ఉంది. చాలా నిజాయితీగా కథను చెప్పాము.

**బాలకృష్ణ గురించి?**
బాలకృష్ణ నుంచి ఎవరైనా క్రమశిక్షణ నేర్చుకోవచ్చు. దర్శకుడికి ఎంతో గౌరవం ఇస్తారు. సెట్స్‌లో అందరితో సరదాగా ఉంటారు. మనం ఎంత నిజాయితీగా ఉంటే బాలకృష్ణ గౌరవిస్తారు. అభిమానులు తనను చూడటానికి వస్తారు కదా అని, డూప్ లేకుండా నటించడానికి ఇష్టపడతారు. మొండి గుర్రాన్ని సైతం కంట్రోల్ చేస్తూ, స్వయంగా స్వారీ చేసి మమ్మల్ని ఆశ్చర్యపరిచారు.

**ట్రైలర్‌లో విజువల్స్‌కి మంచి పేరు వచ్చింది కదా. ఎలాంటి కేర్ తీసుకున్నారు?**
నిర్మాత నాగవంశీ బాలకృష్ణని ఎంతో అభిమానిస్తారు. ఆ అభిమానంతోనే తమ బ్యానర్‌లో వచ్చే సినిమా వైవిధ్యంగా ఉండాలి అనుకున్నారు. అలాగే ఒకదర్శకుడిగా నాకెంతో ఫ్రీడమ్ ఇచ్చారు. ఇద్దరం కలిసి ఈ సినిమాలో విజువల్స్ గురించి ప్రత్యేకంగా మాట్లాడేలా చేయాలి అనుకున్నాము. డీఓపీ విజయ్ కన్నన్‌తో నాకు ముందే పరిచయముంది. అప్పుడుఆయన జైలర్ సినిమాకి పని చేస్తున్నారు. నాగవంశీ కూడా విజయ్ పేరు చెబితే వెంటనే ఒకే అని, ఆయనతో మాట్లాడారు. అలా విజయ్ ఈ సినిమాలో భాగమయ్యారు. ఆయన ఎంతో అంకిత భావంతో పని చేస్తారు.



దర్శకుడు బాబీ కొల్లి

# సెమీస్‌లోకి దూసుకెళ్లిన సాత్విక్, చిరాగ్ జోడీ



**ఢిల్లీ:** కొత్త ఏడాదిని టైటిల్‌తో ప్రారంభించాలనే లక్ష్యం దిశగా భారత బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్ జోడీ సాత్విక్‌సాయిరాజ్-చిరాగ్ శెట్టి ఒక అడుగు ముందుకు వేసింది. మలేసియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-1000 టోర్నీలో సాత్విక్-చిరాగ్ ద్వయం సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. కౌలాలంపూర్ జరిగిన క్వార్టర్ ఫైనల్లో సాత్విక్-చిరాగ్ జంట 26-24, 21-15తో మలేషియాకు చెందిన యెసిన్ ఒంగ్-ఈ యి టియో జోడీపై గెలిచింది. 49 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాత్విక్, మహారా ష్ట్ర ప్లేయర్ చిరాగ్ తొలి గేమ్‌లో నాలుగు గేమ్ పాయింట్లు కాపాడు కోవడం విశేషం. రెండో గేమ్‌నూ భారత్ జోడీకి గట్టి పోటీ లభించింది. ఒకదశలో సాత్విక్-చిరాగ్ 8-11తో వెనుకబడ్డారు. కానీ భారత జంట ఇదే స్కోరు వద్ద వరుసగా నాలుగు పాయింట్లు గెలిచి 12-11తో ఆధిక్యంలోకి వచ్చింది. ఆ తర్వాత స్కోరు 12-12తో సమమైంది. ఈ దశలో సాత్విక్-చిరాగ్ వరుసగా మూడు పాయింట్లు నెగ్గి 15-12తో ముందంజ వేశారు. అదే జోరులో గేమ్‌ను సొంతం చేసుకున్న సాత్విక్-చిరాగ్ వరుసగా రెండో ఏడాది ఈ టోర్నీలో సెమీఫైనల్‌కు చేరుకున్నారు.




# ప్రపంచ ఉత్తమ జావెలిన్‌గా నీరజ్

ఢిల్లీ: భారత స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా 2024 సంవత్సరానికి గానూ ప్రపంచ ఉత్తమ జావెలిన్ త్రోయర్‌గా ఎంపికయ్యాడు. అమెరికాకు చెందిన ప్రముఖ మేగజైన్ ట్రాక్ అండ్ ఫీల్డ్ న్యూస్ ప్రకటించిన ర్యాంకింగ్స్ జాబితాలో నీరజ్‌కు అగ్రస్థానం దక్కించుకున్నాడు. పారిస్ ఒలింపిక్స్‌లో రజత పతకం సాధించిన 27 ఏళ్ల నీరజ్ ఈ అత్యుతన్నత పురస్కారానికి ఎంపిక కావడం విశేషం. 78 ఏళ్ల చరిత్ర కలిగిన ట్రాక్ అండ్ ఫీల్డ్ న్యూస్ మేగజైన్ ప్రపంచ ఉత్తమ ప్లేయర్లకు పురష్కారానికి ఎంపిక చేస్తుంది. ఇక 2024లో డైమండ్ లీగ్‌లో ఒక్క విజయం కూడా సాధించని నీరజ్, దోహా, లుసానే, బ్రస్సెల్స్ ఈవెంట్లలో రెండోస్థానంలో నిలిచాడు. ఫిన్లాండ్‌లో జరిగిన పావో నుర్మీ గేమ్స్‌లో నీరజ్ టైటిల్ సాధించాడు. రెండు సార్లు గ్రెనెడాకు చెందిన ప్రపంచ చాంపియన్ అండర్సన్ పీటర్స్‌తో పోటీపడి నీరజ్ ఈ జాబితాలో అగ్రస్థానం దక్కించుకున్నాడు. పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం నెగ్గిన పీటర్స్, గత ఏడాది డైమండ్ లీగ్ మూడు ఈవెంట్లలో విజేతగా నిలిచాడు. 2023లోనూ నీరజ్ ఈ జాబితాలో టాప్ ప్లేస్‌లో నిలిచాడు. అగ్రస్థానం కోసం నీరజ్ చోప్రా, పీటర్స్ మధ్య గట్టి పోటీ సాగింది. గత ఏడాది నీరజ్ డైమండ్ లీగ్ టైటిల్ నెగ్గకపోయినా 3-2తో పీటర్స్పైఆధిక్యంలో నిలిచాడు. ఒలింపిక్ చాంపియన్, పాకిస్తాన్ త్రోయర్ అర్షద్ నదీమ్ ఐదోస్థానం దక్కిం చుకున్నాడు.



## మూడో వన్డేలో న్యూజిలాండ్ చిత్తు
### వైట్ వాష్ నుండి బయటపడిన శ్రీలంక

**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో జరిగిన మూడో వన్డేలో 140 పరుగుల తేడాతో శ్రీలంక ఘన విజయం సాధించింది. అక్లాండ్ వేదికగా 2-0తో సిరీస్‌ను కైవసం చేస్తున్న న్యూజిలాండ్‌పై శనివారం జరిగిన నామమాత్రపు మ్యాచ్‌లో శ్రీలంక పగ తీర్చుకుంది. దీంతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ వైట్ వాష్ నుంచి లంక తప్పించుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 290 పరుగుల భారీ స్కోర్ సాధించింది. శ్రీలంక బ్యాటర్లలో నిస్సాంక (66) టాప్ స్కోరర్‌గా నిలవగా, కుశాల్ మెండిస్ (54), లియాంగే (53), కమిందు మెండిస్ (46) రాణించారు. న్యూజిలాండ్ బౌలర్లలో మాట్ హెన్రీ 4 వికెట్లు పడగొట్టగా, కెప్టెన్ శాంట్నర్ రెండు, నాథన్ స్మిత్, బ్రెస్వెల్ తలా వికెట్ సాధించారు. అనంతరం 291 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్‌ను లంక బౌలర్లు ఆదిలోనే దెబ్బకొట్టారు. అసితా ఫెర్నాండో, తీక్షణ, మలింగ దాటికి న్యూజిలాండ్ కేవలం 22 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ సమయంలో మార్క్ చాప్మన్ న్యూజిలాండ్‌ను అదుకునే ప్రయత్నం చేశాడు. ఓ వైపు క్రమం తప్పకుండా వికెట్లు పడుతున్నప్పటికీ, చాప్మన్ మాత్రం బౌండరీలు బాదుతూ న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌ను కొనసాగించాడు. లంకేయులపై కౌంటర్ ఎటాక్ దిగిన చాప్మన్ ఆఖరి వికెట్‌గా వెనుదిరిగాడు. దీంతో లక్ష్య చేధనలో బ్లాక్ క్యాప్స్ 150 పరుగులకే కుప్పకూలింది. న్యూజిలాండ్ బ్యాటర్లలో చాప్మన్ (81 బంతుల్లో 81 పరుగులు, 10 ఫోర్లు, ఒక సిక్స్) మినహా మిగితా బ్యాటర్లంతా దారుణంగా విఫమయ్యారు. లంక బౌర్లలో అసితా ఫెర్నాండో, తీక్షణ, మలింగ తలా 3 వికెట్లు సాధించారు. కాగా తొలి రెండు వన్డేల్లో విజయం సాధించిన న్యూజిలాండ్ సిరీస్‌ను 2-1 తేడాతో సొంతం చేసుకుంది.



# స్టార్‌లకు టెస్ట్

### రోహిత్, కోహ్లీకి లాస్ట్ ఛాన్స్.. షమీపై కొనసాగుతున్న సస్పెన్స్
### రిషబ్, రాహుల్ మధ్య రసవత్తర పోరు
### ఛాంపియన్స్ ట్రోఫీపై టీమిండియా సెలెక్టర్ల దృష్టి

**ఢిల్లీ:** అనూహ్య పరిణామాల నడుమ తీవ్ర వేదనను మిగిల్చిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ పరాభవం నుంచి ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న భారత క్రికెట్ జట్టు ఎదుట మరో కఠిన పరీక్ష ఎదురవుతోంది. త్వరలో పాకిస్థాన్, దుబాయ్ వేదికలుగా జరగాల్సి ఉన్న ప్రతిష్టాత్మక ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 కోసం జట్టును ప్రకటించాల్సి ఉంది. అంతకంటే ముందే స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరుగబోయే మూడు వన్డేల సిరీస్‌తో పాటు, చాంపియన్స్ ట్రోఫీకి నేడో రేపో సెలెక్టర్లు జట్టును ప్రకటించే అవకాశముంది. ఈ టోర్నీలో ఎవరిని ఆడించాలనేది సెలక్టర్లు ఇప్పుడు ప్లేయర్లకు కఠిన పరీక్ష పెడుతున్నారు. పేలవ ఫామ్‌తో తీవ్ర విమర్శల పాలవుతున్న సారథి రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లిని కొనసాగించడం, వన్డే వరల్డ్ కప్ తర్వాత జట్టుకు దూరమైన షమీ ఫిట్‌నెస్, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్‌లో వికెట్ కీపర్‌గా ఎవరు, సీనియర్ స్పిన్నర్ రవీంద్ర జడేజా తుది జట్టులో ఉంటాడా వంటి ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

రెండేండ్ల క్రితం భారత్‌లో ముగిసిన వన్డే ప్రపంచకప్‌లో అదిరిపోయే ఫామ్‌తో ఆకట్టుకుని, గతేడాది టీ20 ప్రపంచకప్‌లోనూ రాణించిన భారత స్టార్ బ్యాటర్లు రోహిత్, కోహ్లీ ఆ తర్వాత దారుణంగా విఫలమవుతున్నారు. ఇటీవల ముగిసిన ఆసీస్ సిరీస్ వారి వైఫల్యానికి పరాకాష్ట. పేలవ ఫామ్‌తో తీవ్ర విమర్శల పాలవుతూ సిడ్నీ టెస్టులో తనంత తానుగా తుది జట్టు నుంచి తప్పుకోవాల్సిన పరిస్థితి రోహిత్‌కు వచ్చింది. ఇందుకు కోహ్లీ కూడా మినహాయింపు కాదు. ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత ఈ ఇద్దరూ రిటైర్మెంట్ ప్రకటించాలని డిమాండ్లు వెల్లువెత్తినా, బీసీసీఐ మాత్రం ఈ ఇద్దరికీ ఆఖరి అవకాశం ఇచ్చేందుకు మొగ్గుచూపినట్లు సమాచారం. వన్డే ఫార్మాట్‌లో ఈ ద్వయానికి ఉన్న రికార్డులు, అనుభవం దృష్ట్యా వారిపై చర్యలేమీ ఉండబోవని, ఈ ఇద్దరూ చాంపియన్స్ ట్రోఫీలో కొనసాగనున్నట్టు బోర్డు వర్గాలు తెలిపాయి.

ఇక సీనియర్ ఆటగాళ్లైన రాహుల్, షమీ, జడేజా, రిషభ్, అక్షర్‌లో ఎవరిని తుది జట్టులో ఆడిస్తారనేది ఆసక్తికరంగా మారింది. వన్డే వరల్డ్ కప్‌లో రాహుల్, షమీ అంచనాలకు మించి రాణించారు. కానీ ఆ తర్వాత భారత్ ఆడిన ఆరు వన్డేలకూ షమీ దూరమయ్యాడు. ఆస్ట్రేలియా సిరీస్ మధ్యలో అయినా ఆడతాడనుకుంటే మోకాలి వాపు తిరగబెట్టడంతో అతడు మళ్లీ ఎన్‌సీఏకు వెళ్లాడు. అయితే ప్రస్తుతం విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్న అతడి ఫిట్‌నెస్‌ను దగ్గర్నుంచి సమీక్షి స్తున్న బీసీసీఐ మెడికల్ టీమ్.. షమీకి క్లీన్‌చిట్ ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. ఇంగ్లండ్‌తో జరుగబోయే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో షమీని ఆడించనున్నట్టు తెలుస్తోంది. ఆస్ట్రేలియా టెస్టు సిరీస్‌లో అంచనాలను అందుకోలేకపోయినా రాహుల్ మరీ చెత్త ప్రదర్శనలైతే నమోదు చేయలేదు. అయితే వికెట్ కీపర్ కోటాలో రాహుల్‌కు పంత్ నుంచి గట్టి పోటీ ఎదురవుతోంది. మరోవైపు పంత్ కూడా గొప్పగా రాణించింది లేదు. బ్యాటర్ కోటాలో అయితే రాహుల్‌కు అవకాశం లేకపోయినప్పటికీ వికెట్ కీపర్ కోటాలో మాత్రం అతడు పోటీలో ఉన్నాడు. ఈ ఇద్దరిలో సెలెక్టర్ల మొగ్గు ఎవరి వైపు అన్నది త్వరలో తేలనుంది. ఇక సీనియర్ స్పిన్ ఆల్‌రౌండర్ జడేజా బ్యాటింగ్ వన్డేలలో అంత గొప్పగా ఏం లేదు. అతడి స్థానంలో అక్షర్ పటేల్‌ను జట్టులోకి తీసుకునే అవకాశమున్నట్టు తెలుస్తోంది. కుల్దీప్ యాదవ్ ఫిట్‌గా లేకుంటే వాషింగ్టన్ సుందర్‌కు తలుపులు తెరుచుకున్నట్టే. ఆసీస్ పర్యటనలో అదరగొట్టిన నితీశ్‌కుమార్ వైపు సెలెక్టర్లు మొగ్గు చూపుతున్నట్టు బోర్డు వర్గాల సమాచారం.



### దక్షిణాఫ్రికా టి20: ఉత్కంఠ పోరులో
## సూపర్ జెయింట్స్ హ్యాట్రిక్స్

**ఢిల్లీ:** సౌతాఫ్రికా టీ20 లీగ్-2025లో దర్బన్ సూపర్ జెయింట్స్ బోణీ కొట్టింది. కింగ్స్ మీడ్ వేదికగా ప్రిటోరియా క్యాపిటల్స్‌లో జరిగిన ఉత్కంఠ పోరులో రెండు పరుగుల తేడాతో దర్బన్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన దర్బన్ సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 209 పరుగుల భారీ స్కోర్ సాధించింది. దర్బన్ బ్యాటర్లలో కేన్ విలియమ్సన్ (40 బంతుల్లో 60 పరుగులు, 3 ఫోర్లు , 2 సిక్సు) టాప్ స్కోరర్గా నిలవగా, ఓపెనర్ బ్రైస్ పార్సన్స్ (28 బంతుల్లో 47), ఫినిషర్ వియాన్ మల్డర్ (19 బంతుల్లో 45 నాటౌట్) అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడారు. విధ్వంసకర ప్లేయర్ హెన్రిచ్ క్లాసెన్ మాత్రం తీవ్ర నిరాశపరిచాడు. క్లాసెన్ ఖాతా తెరవకుండానే పెవిలియన్‌కు చేరాడు. ప్రిటోరియా బౌలర్లలో ముత్తుసామి 3 వికెట్లు పడగొట్టగా, లివింగ్‌స్టోన్ ఒక్క వికెట్ సాధించాడు. అనంతరం 210 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ప్రిటోరియా క్యాపిటల్స్‌కు ఓపెనర్లు రెహ్మానుల్లా గుర్బాజ్, విల్ జాక్స్ అద్భుతమైన ఆరంభాన్ని అందించారు. వీరిద్దరూ ఇన్నింగ్స్ ఆరంభం నుంచే ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు కేవలం 12 ఓవర్లలోనే 154 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పారు. గుర్బాజ్ (43 బంతుల్లో 89 పరుగులు, 4 ఫోర్లు, 7 సిక్సు) తొలి వికెట్గా వెనుదిరిగాడు. ఆ తర్వాత సెటిల్ అయిన విల్ జాక్స్ (35 బంతుల్లో 64 పరుగులు, 3 ఫోర్లు, 5 సిక్సు) కూడా పెవిలియన్ చేరాడు. దీంతో మ్యాచ్ దర్బన్ వైపు మలుపు తిరిగ పరుగులకు పరిమితమైంది. దర్బన్ బౌలర్లలో నూర్ ఆహ్మద్, క్రిస్ వోక్స్ తలా 2 వికెట్లు పడగొట్టగా, మహారాజ్, నవీన్ ఉల్‌హాక్ చెరో వికెట్ సాధించారు. కాగా ఈ మ్యాచ్‌తోనే న్యూజిలాండ్ స్టార్ కేన్ విలియమ్సన్ సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో అరంగేట్రం చేశాడు. కేన్ మామ దర్బన్ సూపర్ జెయింట్స్ తరపున తన అరంగేట్ర మ్యాచ్‌లోనే హాఫ్ సెంచరీతో మెరిశాడు. అయితే ఈ కివీ స్టార్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 మెగా వేలంలో అన్‌సోల్డ్‌గా మిగిలిపోయిన సంగతి తెలిసిందే. రూ. 2 కోట్ల కనీస ధరతో వచ్చిన విలియమ్సన్‌ను ఏ ఫ్రాంఛైజీ కొనుగోలు చేసేందుకు ఆసక్తిచూపకపోవడం విశేషం.

# బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వే ఇదే..

**న్యూఢిల్లీ, జనవరి 11:** కొత్త సంవత్సరం మొదటి నెల అంటే జనవరి నుండి రోజులు వేగంగా గడుస్తున్నాయి. దీంతో పాటు ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్న దేశ బడ్జెట్‌పై కూడా ఉత్కంఠ పెరుగుతోంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈసారి బడ్జెట్లో ఏం ప్రతి పాద నలు ఉంచారో అందరూ తెలుసుకోవాలనుకుంటున్నారు. అయితే ఈసారి ఆదాయపు పన్నులో మినహాయింపు ఉంటుందా, ద్రవ్యో ల్బణం తగ్గింపు దిశగా ఏమైనా చర్యలు తీసుకుంటారా? ఇవి ఎక్కువగా చర్చించబడుతున్న కొన్ని ప్రశ్నలు. ఇలా సంప్ర దాయంగా మారింది ప్రతి సంవత్సరం దేశ బడ్జెట్‌ను ప్రవేశపెట్టే ముందు ప్రభుత్వం ఆర్థిక సర్వేను పార్ల మెంట్‌లో ప్రవేశపెడుతుంది. దేశంలో ఆర్థిక సర్వే మొదటిసారిగా 1950-51లో ప్రవేశపెట్టారు, అప్పటి నుండి ఇప్పటి వరకు ఈ సంప్రదాయం కొనసాకుతూనే ఉంది. ఆర్థిక సర్వే అంటే ఏమిటి, అది ఎందుకు ముఖ్యం అంటే, మీరు ఈ ఆర్థిక సర్వేను ప్రభుత్వ నివేదికగా పరిగణిం చవచ్చు. ఇందులో గత ఆర్థిక సంవత్సరం పనితీరును సమీక్షి ంచడంతో పాటు, భవిష్యత్తులో వృద్ధి అవకాశాలపై అధికారిక రివ్యూ ఇస్తుంది. దీని ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ తాజా స్థితి గురించి ప్రభుత్వం చెబుతుంది. ఆర్థికసర్వేలో ఏరంగం నుంచి ఎంత ఆదాయం వచ్చిందో, సవాళ్లు ఏంటో తెలుపుతుంది. ఆర్థిక పురోగతికి ఆటంకం కలిగించే అంశాలు ఏమిటి ఇంకా వాటిని ఎలా తొలగించవచ్చు, ఆర్థిక వ్యవస్థ పూర్తి వేగంతోనడవడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో కూడా ఈసర్వే హైలైట్ చేస్తుంది. ఆర్థిక సర్వేను బడ్జెట్‌కు ప్రధాన ఆధారం అని కూడా అంటా రు. సామాన్యుల దృష్టినుంచి మాట్లా డితే, ఆర్థికసర్వే అనేది ద్రవ్యోల్బణం ఇంకా నిరుద్యోగం వంటి ముఖ్యమైన గణాంకాల గురించి సమాచారాన్ని అందిస్తుంది. పెట్టుబడి, పొదుపు, ఖర్చుల గురించి కూడా మీకు ఒక ఆలోచన వస్తుంది. పెట్టుబడిదారులకు ఆసక్తి కలిగించే విషయం పెట్టుబడిదారుల దృష్టిలో ఈ సర్వే చాలా ప్రయోజనకరంగా ఉంది. ఏయే ప్రాంతాల్లో మంచి పెట్టుబడి అవకాశాలు ఉన్నాయో అర్థం చేసుకోవడానికి ఇది వారికి సహాయపడుతుంది.




వాణిజ్యం

## 18% పెరుగుతున్న ఆపిల్ సిఇఒ వేతనం

**వాషింగ్టన్, జనవరి 11:** ప్రముఖ టెక్ కంపెనీ ఆపిల్ (టిమ్ కుక్) సీఈఓ టిమ్ కుక్ వార్షిక వేతనాన్ని 18 శాతం పెంచుతూ కంపెనీ నిర్ణయం తీసుకుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగానూ ఆయనకు 74.6 మిలియన్ డాలర్ల వేతనం ప్రకటించింది బ్లూంబర్గ్ తన నివేదికలో ఈఏడాది ఫిబ్రవరి 25న జరగబోయే కంపెనీ వార్షిక సర్వసభ్య సమావేశానికి ముందు యాపిల్ ఈ నిర్ణయాన్ని ప్రకటించింది. ఈ సమావేశంలో కుక్ జీతంతో సహా పలు ప్రతిపాదనలను వాటాదారుల ముందుంచ నుంది. అక్కడ వాటా దారులకు ఓటింగ్ నిర్వహించి పెంపును అమలు చేయనున్నారు. 2024 సంవత్సరానికిగానూ టిమ్‌కుక్ వేతనం స్టాక్ అవార్డ్సతో పాటు 74.6 మిలియన్ డాలర్లు (రూ.643 కోట్లు) అందించిన యాపిల్ నిర్ణయించింది. అంతకుముందు ఏడాదిలో 63.2 మిలియన్ డాలర్లు (రూ.544 కోట్లు)తో ఈ మొత్తం 18 శాతం ఎక్కువ. కుక్ మొత్తం జీతంలో 3 మిలియన్ డాలర్ల బేసిక్ పే, 58.1 మిలియన్ డాలర్ల స్టాక్ అవార్డులు, దాదాపు 13.5 మిలియన్ డాలర్ల అదనపు పరిహారం అందుకోనున్నారు. కుక్ వేతనం 2023 కంటే పెరిగినప్పటికీ 202లో అందుకున్న మొత్తం పరిహారంతో ఈసారి చాలా తక్కువ ఉద్యోగులు, వాటాదారుల వేతనాలకు సంబంధించి సంస్థగత వాటాదారుల నుంచి 2023లో యాపిలక్కు తీవ్ర ఒత్తిడి ఎదురైంది. దీనితో తన వేతనాన్ని తగ్గించాలని టిమ్కుక్ స్వయంగా కోరడంతో ఆ ఏడాదిలో వేతనాన్ని తగ్గించిన విషయం తెలిసిందే.



## యుఎస్ కోర్టుకు ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్

**వాషింగ్టన్, జనవరి 11:** ప్రస్తుతం భారతదేశంలోని ఐటీ కంపెనీల వ్యాపారం తిరిగి గాడిన పడుతోంది. ఈ క్రమంలో టెక్ దిగ్గజాల మధ్య యుద్ధం కూడా జరుగుతోంది. టాప్ టెక్ కంపెనీలుగా ఉన్న ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్ మధ్య ప్రస్తుతం మ్యాటర్ సీరియస్ అయ్యింది. అవును దేశంలోని రెండవ అతిపెద్ద టెక్ కంపెనీగా ఉన్న ఇన్ఫోసిస్ కాగ్నిజెంట్ సీఈవో రవి కుమార్ పై ఆరోపణలు చేస్తూ కౌంటర్ లా సూట్ దాఖలు చేసింది. ఈ క్రమంలో ఇన్ఫోసిస్ తన హెల్త్ కేర్ ఫ్లాట్ ఫారమ్ హెలిక్స్ లాంట్ ఆలస్యం కావటానికి రవికుమార్ కారణంగా పేర్కొంది. టెక్సాల్‌లోని యూఎస్ ఫెడరల్ కోర్టులో ఈమేరకు జనవరి 9న కంపెనీ కేసు ఫైల్ చేసింది. ఇందులో రవి కుమార్ వ్యాపార రహస్యాలను కావాలనే దుర్వినియోగం చేశారని, సీనియర్ ఎగ్జిక్యూటివి స్థాయిలో ఉన్నప్పుడు ఉద్దేశ్యపూర్వకంగా కీలక ప్రాజెక్టులను వాయిదా వేసినట్లు పేర్కొంది. ఇన్ఫోసిస్‌లో మాజీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ రవి కుమార్.. ఇన్ఫోసిస్‌లో తన పదవీకాలంలో కాగ్నిజెంట్‌కు మారడానికి చర్చలు జరుపుతున్నప్పుడు హెల్త్ కేర్ ప్రాజెక్టుకు వనరులను నిలిపివేయడం ద్వారా హెలిక్స్ అభివృద్ధిని అడ్డుకున్నాడంటూ తీవ్ర ఆరోపణలు చేసింది. దీనివల్ల ప్రాజెక్టు దాదాపు 18 నెలలు ఆలస్యం అయిందని పేర్కొంది. ఇన్ఫోసిస్ హెలిక్స్ ప్రారంభాన్ని ఆపడానికి కాగ్నిజెంట్ పోటీ వ్యతిరేక పథకంలో ఇన్ఫోసిస్ హెలిక్స్‌కు బాధ్యత వహించే కీలక సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ల నియమించుకున్నట్లు టెక్ దిగ్గజం తన దావాలో పేర్కొంది. వాస్తవానికి తాజా కౌటర్ ఆగస్టు 2022లో కాగ్నిజెంట్ తన ట్రైజెట్టో హెల్త్‌కేర్ సాఫ్ట్‌వేర్‌తో ముడిపడి ఉన్న వాణిజ్య రహస్యాలను దొంగిలించిందని ఆరోపిస్తూ ఇన్ఫోసిస్‌పై దావా వేసిన తర్వాత వచ్చింది. అయితే ఈ ఆరోపణలను అప్పట్లో ఇన్ఫోసిస్ కంపెనీ ఖండించిన సంగతి తెలిసిందే. అలాగే కాగ్నిజెంట్ ప్రవర్తన హెల్త్‌కేర్ ఐటీ సేవల కొనుగోలుదారులకు ఎంపికలను పరిమితం చేయడం ద్వారా పోటీని అణచివేసిందని భారతీయ టెక్ దిగ్గజం వాదిస్తోంది. వాస్తవానికి కాగ్నిజెంట్ భారతీయ టెక్ కంపెనీల్లోని ఉన్నత స్థాయి ఎగ్జిక్యూటివ్ లను నియమించుకోవటం చాలా ఆరోపణలకు దారితీసిన సంగతి తెలిసిందే.




## బడ్జెట్‌లో మహిళలకు మరింత ప్రాధాన్యం !

**న్యూఢిల్లీ, జనవరి 11:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని ఎన్ డీఏ మూడోసారి కేంద్రంలో అధి కారం చేపట్టింది. ఇటీవల జరిగిన ఎన్నికలో ఆ కూటమి విజయం సాధించడానికి మహిళా ఓట్లు ఎంతో కీలకంగా మారాయి. మునుపటి బడ్జెట్లలో మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖకు అత్యధికంగా నిధులు కేటాయించారు. మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇచ్చారు. దీంతో మహి ళల ఓట్లు గణనీయంగా పెరిగి, 2024లో ఎన్‌డీఏ విజయానికి పునాదిగా నిలిచాయి. ఈ నేపథ్యంలో కొత్త బడ్జెట్‌లో కూడా మహిళలకు ప్రాధాన్యం ఇస్తారని భావిస్తున్నారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో మహిళా ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. 2019లో పోల్చితే 18 మిలి యన్ల మంది మహిళలు ఓటింగ్ లో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన ఆదాయ బదిలీ పథకాలు, అక్షరాస్యత కార్యక్రమాలు, ముద్ర యోజన రుణాలు, పారిశుధ్య కార్యక్రమాలు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) కింద ఇంటి యాజమాన్యం వంటి మహిళా ప్రాధాన్య కార్యక్రమాల వల్ల ఎన్ డీఏ ప్రభుత్వంపై మహిళలకు నమ్మకం ఏర్పడింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.